

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

1-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 152 పేజీలు: 12 వెల: 6.50



## ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పండుగలు ప్రారంభం

### రూ.7,000ల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీతో తొలి పండుగ నేడు

**ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి మూడవ సంతకం**
**చారిత్రాత్మక నిర్ణయం.. ఇకపై రూ.4000 పింఛను**

" నేడు మీరు అందుకుంటున్న రూ.4000లో మన ప్రభుత్వ హయాంలో పెంచిందే రూ.2875 అని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను

" గత ప్రభుత్వం విడతల వారీ పెంపు అంటూ చేసిన మోసంతో ఒక్కొక్కరికి రూ.32000 నష్టం





జూలై నెల పింఛను రూ. 4000 + ఏప్రిల్, మే, జూన్ నెల పింఛను పెంపు రూ. 3000 = మొత్తం రూ. 7000

**పేదలకు అండగా "ఎన్టీఆర్ భరోసా"**

- 28 వర్గాలకు చెందిన 65,18,496 మంది లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ
- దేశ చరిత్రలో తొలిసారిగా ఒకే రోజు పింఛన్ల కోసం రూ.4408 కోట్ల పంపిణీ
- పెరిగిన పింఛన్లతో ప్రభుత్వంపై ప్రతి నెల అదనపు భారం రూ.819 కోట్లు.
- గడచిన మూడు నెలలకు పెంచిన పింఛను కోసం చేస్తున్న ఖర్చు రూ.1650 కోట్లు
- వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు, కళాకారులకు రూ.3000 నుంచి రూ.4000లకు పెంపు
- దివ్యాంగులకు ఎన్నడూ లేని విధంగా పింఛను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంపు
- తీవ్రమైన అనారోగ్యంతో వీల్ చైర్ లేదా మంచానికి పరిమితమైన వారికి పింఛను రూ.5 వేల నుంచి ఏకంగా రూ.15000లకు పెంపు
- కిడ్నీ, కాలేయం, తలసీమియా బాధితులకు రూ. 5 వేల నుండి రూ.10,000లకు పెంపు
- కుష్టువ్యాధి కారణంగా వైకల్యం పొందిన వారికి నెలకు రూ. 6 వేలు

**ఇకపై నెలనెలా 1వ తేదీన ఇంటి వద్దనే పింఛన్ల పంపిణీ**

**మీ భద్రత – మా బాధ్యత**



వెంకయ్య నాయుడిపై రూపొందించిన 'మహానేత' పుస్తకాన్ని ఆదివారం వర్చువల్‌గా ఆవిష్కరించిన ప్రధాని మోడీ

# అమ్మ పేరుతో ఓ మొక్క నాటండి

>> అమ్మ పేరుతో తాను ఒక మొక్కను నాటానని.. మీరు కూడా తల్లి పేరుతో మొక్కను నాటండి అని సూచించారు.
గత మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరిలో మాట్లాడిన ప్రధాని మోడీ.. అప్పుడు చెప్పినట్లుగా మళ్లీ మీ ముందుకు వచ్చినట్లు తెలిపారు. తమ ప్రభుత్వంపై ప్రజలు పూర్తి విశ్వాసం చూపించారని.. తాము దేశంలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. దేశంలో రుతుపవనాల రాకతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని వెల్లడించారు. ఎన్నికల కారణంగా మన్ కీ బాత్ కార్యక్రమం కొన్ని నెలలపాటు ఆగిపోయిందని తెలిపారు. కానీ మన్ కీ బాత్ లక్ష్యం మాత్రం దేశంలో కొనసాగుతోందని వివరించారు. 2024 లోక్‌సభ ఎన్నికలు ప్రపంచంలోనే చాలా పెద్దవని.. సుమారు 65 కోట్ల మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో తాను కేంద్ర ఎన్నికల సంఘాన్ని అభినందిస్తున్నట్లు చెప్పారు.
జూన్ 30 చాలా ప్రాధాన్యం ఉన్న రోజు అని.. మన గిరిజన సోదర సోదరీమణులు 'హల్ దివస్'గా జరుపుకుంటున్నారని ప్రధాని మోడీ తెలిపారు. వీర్ సిధు, కాన్హూలకు సంబంధించిన రోజు అని.. వారు బ్రిటిష్ వారి వివక్ష చట్టాలు, నిబంధనలను వ్యతిరేకిస్తూ సంతాలి ప్రజల కోసం తీవ్రమైన పోరాటం చేశారని నరేంద్ర మోడీ గుర్తు చేశారు. ఈ క్రమంలోనే ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు. 'చీర్ 4 భారత్' హ్యాష్ ట్యాగ్‌తో ఆటగాళ్లను ప్రజలు ప్రోత్సహించాలని ప్రధాని సూచించారు.

# పెన్షన్ల పంపిణీ

>> అధికారులు డౌన్లోడు చేసుకోవాలని చెప్పారు. ఫించన్ల పంపిణీకి గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బందితో పాటు అవసరమైన ఇతర విభాగాల సిబ్బందిని కూడా వినియోగించుకోవాలన్నారు.

**నేడు పెనుమాకలో పెన్షన్లను పంపిణీ చేయనున్న సీఎం చంద్రబాబు**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై1వ తేదిన ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో పెనుమాకలో ఉదయం 6గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొంటారు. అనంతరం జరిగే ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులు,ప్రజలతో ముచ్చటిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 65,18,496 మంది లబ్దిదారులకు రూ.4,408 కోట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్దమైంది. ఇందులో భాగంగా స్వయంగా సిఎం కూడా ఫించన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు అంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారు.

# సమస్యలకు తక్షణ పరిష్కారం!

>> మలను ప్రోత్సహిస్తామన్నారు. అటవీ సంపదను కాపాడి,పచ్చదనాన్ని పెంచుతామని చెప్పారు.ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.తీర ప్రాంతాల్లో మడ అడవుల సంరక్షణకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. చలనచిత్ర రంగానికి రాష్ట్రంలో స్నేహపూరిత వాతావరణం నెలకొల్పుతామని వివరించారు.సిని పరిశ్రమకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంతో పాటు, ఆ రంగంలో యువత ఉపాధి అవకాశాలు దక్కేలా చూస్తానని పవన్ కల్యాణ్ హామీని ఇచ్చారు.విశాఖ ఏజెన్సీలో మంచి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. గ్రామీణ రహదారి వ్యవస్థకు మహర్దశను కల్పిస్తామన్నారు. జూలై1 నుంచి తన సొంత నియోజకవర్గం పిఠాపుర వెళ్తున్నారు.జూలై1 నుంచి మూడవ తారీఖు వరకు ఆయన అక్కడే ఉంటారు.ఆదివారం ఉదయం హైదారాబాద్ నుంచిరాజమండ్రికి చేరుకుంటారు. రోడ్డు మార్గంలో గొల్లప్రోలులో ఫించను పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం చేబ్రోలు నివాసానికి చేరుకుంటారు. పిఠాపురం నాయకులతో,వీర మహిళలతో, స్థానిక ముఖ్యనాయకులతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. 2వ తేదిన కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించనున్నారు.ఉదయం 10గంటల నుండి 11.30గంట వరకు పంచాయతీ శాఖ అధికారులతో, 11.30గంటల నుంచి 12.30 గంటల వరకు జలవనరులశాఖ అధికారులతో, 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అటవీ శాఖ అధికారులతో,1.30గంటల నుండి 2గంటలకు వరకు రహదారుల పరిస్థితిపై పవన్ కల్యాణ్ సమీక్షలు నిర్వహించనున్నారు.అనంతరం చేబ్రోలు నివాసానికి చేరుకుని జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశం అవుతారు. మూడవ రోజు ఉదయం 10గంటలకు ఉప్పాడ సముద్రతీర ప్రాంతంలో కోతకు గురవుతున్న ప్రాంతాన్ని పవన్ కల్యాణ్ పరిశీలిస్తారు.మధ్యాహ్నం పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు పిఠాపురంలో సాయంత్రం 4గంటలకు వారాహి బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొంటారు.బహిరంగ సభ అనంతరం అక్కడి నుంచి విజయవాడ బయలుదేరి వెళ్తారు.



ఆదివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీ 'మన్ కి బాత్' కార్యక్రమాన్ని వింటున్న కేంద్రమంత్రి జెపి నడ్డా, బిజెపి ఎంపి బన్సూరి స్వరాజ్ తదితరులు

# శంషాబాద్ విమానాశ్రయ కస్టమ్స్ అధికారులపై సిబిఐ కేసు

## విదేశీ కరెన్సీ అక్రమ మార్పిడి గోల్‌మాల్

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** ప్రపంచంలోని అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా పేరుగాంచిన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అక్రమాలను నిరోధించేందుకు వున్న కస్టమ్స్ అధికారుల గోల్‌మాల్ వ్యవహారాలపై సిబిఐ కేసు నమోదు చేసింది. గత మార్చి నెల 16వ తేదీన అక్రమంగా విదేశీ కరెన్సీని ఇక్కడి కస్టమ్స్ అధికారులు కొందరు నేరగాళ్ల నుంచి జప్తు చేయగా వీటిలో కొంతమేర అధికారులు కాజేసినట్లు సిబిఐ విచారణలో తేలింది.
విమానాశ్రయంలోని సిటీ సైడ్ అరై వల్ ఏరియాలో నలుగురు వ్యక్తులు విదేశీ కరెన్సీ, స్వదేశీ కరెన్సీని అక్రమంగా కలిగివు న్నందుకు అరెస్టు చేయడం తెలిసిందే. మొదట కస్టమ్స్ విభాగంలో ఆఫీస్ బాయ్ గా పనిచేస్తున్న ఓం ప్రకాష్ దత్తా, సంజయ్ పాల్ అనే ఇద్దరు పలు దేశాలకు చెందిన కరెన్సీని మార్పిడి చేస్తుండగా సిఐఎస్ఎఫ్ సిబ్బంది రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం విదితమే. పట్టుబడ్డ విదేశీ కరెన్సీలో యూఎస్‌డి, సౌదీ రియాల్స్, దిర్హామ్, ఒమన్ రియాల్స్, సింగపూర్ డాలర్, కువైత్ దినార్‌లు వున్నాయి.
ఇదే సమయంలో పాతబస్తీలోని బహదూర్ పురాకు చెందిన గులాం అలీ, అతని కుమారుడు సాజిద్‌లు నాలుగు లక్షల నాలుగు వేల రూపాయల భారత కరెన్సీని తీసుకువెళుతుండగా పట్టుబడ్డారు. కాగా సిఐఎస్ఎఫ్ సిబ్బంది విదేశీ, స్వదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకుని కస్టమ్స్ అధికారులకు అప్పగించారు.

# ఉపేంద్ర ద్వివేది

>>విధులునిర్వహించారు. పాఠశాలస్థాయిలో ఉత్తమ క్రీడాకారుడిగా ఇండియన్ మిలిటరీ అకాడమీ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో రాణించారు. ఫిజికల్ ట్రైనింగ్ కోర్సులో బంగారుపతకం అందుకున్నారు. కాశ్మీర్‌లోయలో, రాజస్థాన్ ఎడారుల్లో ఉగ్రవాద వ్యతిరేకకార్యకలాపాలలో బెటాలియన్‌కు నాయకత్వం వహించారు. ఈశాన్య ప్రాంతంలో కమాండ్ నియామకాలు చేపట్టారు. జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు తగ్గించే వ్యూహాలు అమలుచేసారు. భారత సైన్యం అత్యాధునిక ఆయుధాలతో ఆధునీకరించేందుకు కృషిచేసారు. సైన్స్ గ్రాడ్యుయేట్ అయిన సునీతా ద్వివేదిని ఆయన వివాహంచేసుకున్నారు. సునీతా ద్వివేది భోపాల్‌లోని దివ్యాంగ చిన్నారులకోసం ఆరుషి అనే సంస్థను స్థాపించారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. కాగా పదవీవిరమణచేసిన ఆర్మీచీఫ్ జనరల్ మనోజ్‌పాండే కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ నుంచి ఆర్మీచీఫ్ అయిన మొదటి అధికారి. ఆయన నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. జనరల్‌పాండే 1982 డిసెంబరులో కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్‌లో నియమితుడయ్యాడు.
జమ్ముకాశ్మీర్‌లోని లైన్ ఆఫ్ కంట్రోల్ వెంట పల్లన్‌వాలా సెక్టార్‌లో ఆపరేషన్‌పరాక్రమ్ సమయంలో ఆయన ఇంజనీర్ రెజిమెంట్‌కు నేతృత్వం వహించారు.

# కాఫీ..భేష్

**>> టీ20 టీమ్‌కు అభినందనలు**

భారత్ టీ20 టీమ్ 17 ఏళ్ల తరువాత ప్రపంచ కప్‌ను గెలుచుకోవడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.2007లో టీ20 కప్‌ను ఎటువంటి అంచనాలు లేకుండా పోటీలో దిగి,అజేయంగా ఫైనల్స్ దక్షిణాఫ్రికాపై విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. రోహిత్ శర్మ కెప్టెన్‌గా టీమ్‌ను విజయం దిశగా నడిపించారన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు టీ-20 టీమ్‌ను అభినందించారు.ఇది దేశంమంతటికి గర్వకారణమన్నారు.క్రికెట్‌తో సహా అన్ని క్రీడలు,ఆటగాళ్ళకు అండగా నిలుస్తామన్నారు.

# నోటిఫికేషన్?

>>నోటిఫికేషన్ 6100 ఉపాధ్యాయ టీచరు పోస్టులు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది.తాజాగా కూటమి ప్రభుత్వం 16,347 పోస్టులతో మెగా డిఎస్సీని ప్రకటించింది. ఫిబ్రవరి,మార్చి నెలల్లో నిర్వహించిన టెట్‌లో అర్హత సాధించని వారు.ఈ టెట్ ప్రకటన తరువాత బిఇడి, డిఇడి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నందున మెగా డిఎస్సీతో పాటు టెట్ కుడా ప్రభుత్వం నిర్ణయించింది.టెట్, మెగా డిఎస్సీకి ఒకే సారి కొంచెం తేదీల మార్పుతో దరఖాస్తులు స్వీకరించనున్నారు.మొదట టెట్ నిర్వహిస్తారు.తరువాత డిఎస్సీకి సన్నద్ధమయ్యేందుకు 30 రోజులు సమయం ఇవ్వాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. అనంతరం డిఎస్సీ పరీక్ష ఉంటుంది. జూలై1 మెగా డిఎస్సీ,టెట్‌కు ప్రకటనలు ఇచ్చేందుకు అధికారులు రంగం సిద్ధం చేసారు.గత డిఎస్సీకి దరఖాస్తు చేసుకున్న వారు రుసుములు చెల్లించాల్సిన అవసరం లేనప్పటికి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.ఇక సోమవారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.

# నేడు విడుదల

>> చేసిన హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించవచ్చుని వివరించారు.రాష్ట్రంలో ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6వరకు గత ప్రభుత్వం టెట్ నిర్వహించగా 2.35లక్షల మంది హాజరైతే, వారిలో 1,37,903 మంది అర్హత సాధించారు. ప్రభుత్వం గత ప్రభుత్వం జారీచేసిన డీఎస్సీని రద్దు చేసింది.కొత్తగా 16,347 టీచర్ పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో తాజా బిఇడి,డీఎడ్ పాసైన అభ్యర్థులతో పాటు ఇటీవల టెట్‌లో ఫెయిలైన వారికి అవకాశం కల్పిస్తూ కొత్తగా టెట్ నిర్వహించాలని నిర్ణయించారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:30/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 965422
2nd Prize Rs.7000/- 26120
3rd Prize Rs.3500/-
01630 08044 26013 44528 45501
51034 51460 63937 88763 94836
4th Prize Rs.200/-
0320 1404 1490 3299 4847 5229 6526
7763 7952 9961
5th Prize Rs.100/-
0563 0727 2998 3986 4311 4878 7295
7829 7830 8506
6th Prize Rs.50/-
0020 1246 3080 4864 5735 7519 9065
0105 1325 3120 4901 5747 7549 9102
0148 1533 3489 4936 5803 7705 9139
0209 1581 3551 5010 5858 7727 9219
0313 1594 3554 5019 5932 7816 9247
0346 1752 3675 5031 6127 7974 9545
0447 1784 3743 5139 6244 8079 9568
0499 1970 3882 5445 6506 8133 9612
0525 2074 3947 5465 7009 8402 9706
0560 2112 4262 5488 7098 8432 9837
0944 2139 4263 5503 7158 8434
1108 2310 4302 5541 7234 8666
1146 2336 4352 5558 7366 8738
1154 2464 4830 5563 7400 8986
1187 2610 4831 5575 7420 9031

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 215314
2nd Prize Rs.7000/- 68668
3rd Prize Rs.3500/-
16239 21028 22784 27801 28131
59033 73346 73579 78708 99991
4th Prize Rs.200/-
0091 0863 2661 3313 3979 4051 4808
5960 6872 8832
5th Prize Rs.100/-
0674 1747 3706 5240 5381 8500 8949
9492 9624 9760
6th Prize Rs.50/-
0279 2347 3870 4920 6085 7585 9287
0320 2465 3927 5007 6113 7871 9289
0621 2507 4128 5110 6270 7910 9297
0700 2605 4201 5337 6302 8079 9362
0740 2675 4309 5366 6387 8143 9363
0783 2683 4355 5371 6533 8303 9453
0940 2706 4452 5442 6550 8658 9579
1203 2766 4471 5519 6558 8786 9630
1614 3056 4489 5712 6635 8811 9769
1907 3058 4497 5807 6846 8921 9858
1968 3198 4624 5832 6900 9038
1975 3375 4664 5839 6946 9081
1994 3402 4669 5846 7197 9169
2058 3763 4722 5974 7425 9201
2188 3865 4738 6007 7428 9277

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:30/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 481599
2nd Prize Rs.7000/- 25455
3rd Prize Rs.3500/-
01131 06149 20957 58962 60697
74493 76711 79025 83057 92321
4th Prize Rs.200/-
0201 0438 2326 2445 2723 3588 3732
4023 5790 8942
5th Prize Rs.100/-
1043 2142 2800 2929 3268 3915 6028
6678 6932 9233
6th Prize Rs.50/-
0053 1238 2518 3807 5687 7581 8878
0055 1242 2588 3853 5731 7660 8906
0061 1275 2812 3993 5763 7953 8937
0273 1287 2825 4092 6118 7977 9069
0304 1311 2882 4116 6328 7994 9226
0306 1428 2930 4131 6437 8127 9231
0500 1538 3014 4167 6640 8187 9320
0564 1575 3200 4256 6702 8242 9402
0580 1775 3287 4289 6800 8286 9508
0609 1882 3303 4312 6851 8331 9908
0777 2044 3477 4708 6900 8411
0839 2094 3564 4888 7061 8695
0873 2139 3605 5032 7396 8725
0893 2340 3651 5447 7469 8766
1166 2371 3704 5496 7564 8796

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 761650
2nd Prize Rs.7000/- 05452
3rd Prize Rs.3500/-
09486 18806 31157 40980 49494
72155 86504 88417 91081 93336
4th Prize Rs.200/-
0776 1380 1938 2844 5934 6060 6349
6373 7596 8306
5th Prize Rs.100/-
1376 1618 2561 3291 5548 8113 8180
8434 8467 9225
6th Prize Rs.50/-
0046 1742 3307 4419 6259 7637 8861
0080 1748 3380 4581 6299 7768 8954
0182 1815 3648 4739 6379 7777 8962
0464 1823 3684 4843 6387 7828 9036
0600 1922 3743 4897 6576 7920 9040
0768 1963 3808 5062 6632 8002 9205
0824 1969 3862 5445 6822 8222 9228
1108 2001 3871 5462 6884 8227 9518
1170 2021 3890 5464 6933 8405 9553
1191 2048 4062 5519 6938 8408 9733
1198 2297 4177 5576 7033 8450
1253 2457 4213 5705 7094 8461
1540 2684 4288 5744 7341 8615
1562 2910 4331 5849 7448 8680
1666 3058 4385 6088 7612 8696

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:30/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 131147
2nd Prize Rs.7000/- 03101
3rd Prize Rs.3500/-
31056 33048 47560 47679 67497
71428 73170 76415 93251 94152
4th Prize Rs.200/-
0281 3355 3506 4368 5498 5802 6091
6576 8634 8655
5th Prize Rs.100/-
1152 1162 2769 5763 5936 6652 8846
8888 9235 9306
6th Prize Rs.50/-
0016 1385 2842 4340 5693 7399 8897
0053 1429 2854 4412 5808 7507 8941
0107 1441 2878 4534 6193 7569 8994
0120 1486 3238 4566 6210 7596 9356
0381 1616 3380 4752 6222 7707 9377
0501 1806 3425 4812 6477 7741 9600
0541 1846 3569 4933 6587 7983 9617
0581 2072 3657 5053 6605 8076 9743
0713 2145 3794 5149 6619 8135 9752
0770 2293 3864 5153 6713 8406 9975
0816 2370 3867 5352 6865 8589
0835 2507 3955 5408 7017 8728
0902 2528 4018 5410 7147 8765
1189 2649 4116 5524 7225 8766
1269 2714 4337 5562 7275 8814

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 647742
2nd Prize Rs.7000/- 20742
3rd Prize Rs.3500/-
06664 12467 15545 40778 65315
66539 72830 82129 92927 97791
4th Prize Rs.200/-
0307 1817 2083 5214 5409 6514 6963
7445 7929 9681
5th Prize Rs.100/-
0857 2791 2866 4308 5455 5459 6577
8323 8953 9252
6th Prize Rs.50/-
0359 1935 3453 5172 6544 7795 9357
0614 1965 3547 5203 6886 7796 9438
0674 2175 3566 5338 6903 8173 9476
0846 2359 3650 5444 6969 8250 9590
1031 2488 3758 5561 6997 8383 9654
1119 2599 3811 5569 7075 8417 9706
1139 2616 4055 5630 7129 8580 9784
1338 2699 4072 5719 7201 8595 9889
1448 2722 4083 6034 7277 8728 9976
1473 2731 4217 6065 7338 9158 9989
1554 2924 4496 6069 7522 9170
1625 2938 4509 6241 7544 9186
1754 3091 4625 6269 7663 9268
1861 3329 4749 6475 7759 9270
1889 3363 4855 6509 7794 9297

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:30/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 529755
2nd Prize Rs.7000/- 11399
3rd Prize Rs.3500/-
06687 09546 20141 21283 21689
39563 49843 75288 80546 97002
4th Prize Rs.200/-
0121 0244 1524 1945 5304 5641 7064
8708 9245 9405
5th Prize Rs.100/-
1943 2196 5055 5136 5661 6630 6885
6917 7071 8892
6th Prize Rs.50/-
0083 0876 2837 5070 6324 7968 9229
0129 0916 2844 5208 6525 8016 9247
0140 0924 2974 5237 6619 8081 9469
0172 0995 3471 5261 6708 8330 9483
0275 1057 3537 5263 6857 8594 9486
0336 1081 3566 5394 6882 8789 9570
0353 1105 3610 5478 6908 8801 9571
0408 1234 3839 5548 7003 8851 9590
0554 1381 4003 5554 7334 8877 9744
0581 1447 4351 5739 7370 8978 9781
0687 1604 4448 5952 7373 9020
0748 1835 4702 5974 7386 9102
0750 2209 4908 5984 7415 9116
0761 2453 5038 6121 7733 9203
0830 2470 5046 6266 7915 9228

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 893248
2nd Prize Rs.7000/- 75081
3rd Prize Rs.3500/-
01992 18100 33288 44757 63999
75307 85944 87682 90630 96180
4th Prize Rs.200/-
1480 2875 4978 5174 5699 6049 6495
6754 8360 9883
5th Prize Rs.100/-
1263 2692 2788 4431 4884 4900 5303
5327 6099 7959
6th Prize Rs.50/-
0009 1462 3106 4396 5763 7914 9588
0155 1504 3153 4408 5912 8018 9621
0204 1610 3366 4465 6164 8201 9678
0290 1620 3630 4485 6250 8328 9687
0355 1974 3700 4658 6268 8420 9741
0484 2305 3711 4855 6371 8722 9752
0566 2407 3910 4958 6406 8770 9777
0647 2569 3914 4970 6480 8835 9782
0727 2596 3966 5152 6537 9036 9823
0998 2614 4033 5315 6540 9275 9845
1020 2838 4129 5422 6749 9364
1059 2867 4141 5531 7082 9375
1089 2914 4214 5551 7596 9444
1124 2988 4300 5707 7624 9481
1132 3041 4356 5756 7686 9547

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:30/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 624897
2nd Prize Rs.7000/- 54815
3rd Prize Rs.3500/-
21223 39780 41261 49018 49238
61483 69353 72339 93807 98609
4th Prize Rs.200/-
3715 5217 5943 6298 6637 7043 8262
8381 8386 8416
5th Prize Rs.100/-
0139 0155 0393 1510 2359 3306 5467
5979 9728 9913
6th Prize Rs.50/-
0006 1845 3201 4279 6296 7620 9239
0116 1965 3433 4490 6300 7693 9309
0211 2121 3475 4557 6622 7708 9349
0212 2178 3505 4623 6691 7907 9418
0333 2180 3514 4754 6827 8086 9616
0517 2203 3594 4862 6906 8323 9631
0687 2226 3730 5427 7010 8373 9670
0782 2255 3854 5524 7018 8478 9678
1137 2277 3990 5623 7079 8570 9743
1166 2348 4035 5625 7285 8608 9945
1282 2387 4086 5641 7299 8653
1473 2428 4103 5696 7308 8691
1509 2660 4139 5751 7450 8922
1723 3116 4208 6019 7480 9156
1735 3187 4211 6268 7598 9191

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 948423
2nd Prize Rs.7000/- 65362
3rd Prize Rs.3500/-
10845 15375 21370 29181 34930
46599 48915 50446 71531 84605
4th Prize Rs.200/-
1571 1987 2472 2862 3153 3495 3726
5940 6417 9687
5th Prize Rs.100/-
0770 0801 4092 4178 4728 5525 5634
6852 7447 7558
6th Prize Rs.50/-
0066 1648 3472 4091 6354 7688 8955
0117 1665 3504 4210 6572 7743 9007
0242 1692 3525 4347 6729 7861 9038
0294 1986 3616 4552 6735 7948 9047
0431 2128 3682 4972 6766 8022 9536
0684 2254 3720 5223 6868 8077 9597
0776 2326 3758 5254 6899 8260 9696
0945 2438 3820 5366 6961 8443 9798
1029 2724 3821 5419 7055 8476 9850
1038 2732 3896 5432 7188 8534 9909
1164 3201 3955 5460 7418 8538
1262 3216 3961 5558 7530 8611
1278 3297 4008 5885 7532 8640
1445 3329 4027 5929 7589 8686
1514 3393 4087 6300 7596 8841

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:30/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 672805
2nd Prize Rs.7000/- 94220
3rd Prize Rs.3500/-
15697 26114 26631 37178 37748
48672 59263 61263 72272 83341
4th Prize Rs.200/-
0637 0893 1357 1953 2533 3248 4760
6172 7719 8288
5th Prize Rs.100/-
0276 0612 1792 3007 5965 6283 6960
6977 8754 9785
6th Prize Rs.50/-
0022 1701 2666 4597 5416 7271 8918
0220 1828 2769 4787 5586 7395 8986
0407 1878 2829 4796 5696 7739 9064
0544 1902 3066 4825 5940 7801 9077
0680 1979 3099 4828 6041 7834 9153
0785 2125 3408 4849 6242 7971 9166
0827 2135 3538 4937 6280 7991 9292
0892 2165 3652 5005 6332 8048 9752
0974 2242 3697 5053 6406 8183 9825
1222 2269 3767 5130 6850 8231 9951
1226 2368 3794 5282 6873 8313
1498 2369 3828 5349 6981 8400
1563 2421 4030 5376 6997 8638
1627 2534 4470 5385 7108 8787
1675 2549 4535 5404 7198 8838

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 371338
2nd Prize Rs.7000/- 82437
3rd Prize Rs.3500/-
14640 25258 36265 36795 47680
58564 69535 71371 82599 93790
4th Prize Rs.200/-
0879 1562 2156 2362 3322 3595 4374
4445 4698 5074
5th Prize Rs.100/-
0517 0713 0759 3383 4038 6814 7012
7045 7198 9331
6th Prize Rs.50/-
0047 1782 3293 4686 5867 7095 9014
0155 1995 3386 4754 5913 7103 9114
0243 2040 3698 4945 5920 7507 9379
0309 2088 3708 5064 5947 7599 9462
0619 2169 3827 5078 6161 7713 9506
0789 2274 3857 5093 6320 7935 9528
0793 2317 3959 5195 6359 8006 9534
0802 2406 3998 5321 6601 8134 9751
1007 2412 4076 5394 6620 8165 9791
1014 2444 4105 5513 6702 8211 9905
1039 2563 4177 5594 6746 8425
1239 2616 4229 5605 6748 8592
1439 2739 4263 5655 6774 8623
1558 2775 4323 5747 6912 8842
1700 3173 4639 5807 6928 8864

# రాజధాని పనుల్లో వేగం

>> లంటూ ప్రకటన చేయటంతో అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థలు, పలు బ్యాంకింగ్ సంస్థలతో పాటు అనేక సంస్థలు వాటి నిర్మాణా ప్రారంభాలను వాయిదా వేసుకున్నాయి. దీంతో ఏఒక్క కేంద్ర, రాష్ట్ర సంస్థతో పాటు ఇతర ఏ సంస్థలు కూడా వాటి నిర్మాణాలను 2019 నుండి 2024 మధ్య కాలంలో రాజధాని అమరావతిలో ప్రారంభించలేదని అధికారులు తెలిపారు. మరల 2024లో ఎన్నికలు రావటం సిఎంగా చంద్రబాబు రావటంతో రాజధాని నిర్మాణ పనులలో వేగం పుంజుకుంది. దీనికి ప్రధాన కారణం రాజధాని అమరావతిలో నెల కొల్పే సంస్థలకు ప్రత్యేక సదుపాయాలతో పాటు మౌలిక వసతులు కల్పించటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్దం ఉందని అనేక సంస్థలకు లేఖలు రాయడం జరిగింది. దీంతో రాజధానిలో సంస్థలు నెలకొల్పటానికి అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థలు ముందుకు వస్తున్నాయని అధికారులు తెలుపుతున్నారు. అందులో భాగంగా కేంద్ర నిధులతో రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్మాణ పనుల్లో వేగం పుంచుకుంది. ఆర్‌బిఐ, సిబిఐ, ఎఫ్‌సిఐ, టుల్‌డిజైన్ లాంటి అనేక సంస్థలు వాటి నిర్మాణాలను ప్రారంభించటానికి ముందుకు వస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. 2019లో ఎన్నికల రావడం ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావటం మూడు రాజధానులంటూ ఏ ఒక్క రాజధానిని నిర్మించలేదు, అభివృద్ధి చేయలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అలాగే రాజధాని అమరావతికి కూడ కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని, దీంతో రాజధాని ప్రాంతంలోని ప్రజలు, రాజధానికి పనుల కోసం వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు, సమస్యలు ఏదుర్కొన్నారని, దీనికి ప్రధాన కారణం గత ప్రభుత్వ పాలకులేనని ప్రజలు విమర్శిస్తున్నారు. అయితే ఇప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. రానున్న ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని, రాజధాని అమరావతిని కూడా అభివృద్ధి చెస్తారని రాజధాని కోసం భూముల్చిన రైతులతో పాటు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నేటినుంచి అమలు

>> పరిధితో సంబంధం లేకుండా ఏపోలీస్‌స్టేషన్‌లో అయినా ఫిర్యాదుచేయవచ్చు. బాధితులతోపాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ కాపీలను ఉచితంగా పొందే వీలుంది. వీటితో పాటు పోలీస్ రిపోర్టు ఛార్జిషీట్, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14రోజుల్లోగా పొందవచ్చన్నారు. అరెస్టుసందర్భాల్లో బాధితుడు తమ సన్నిహితులు బంధువులకు ఆ పరిస్థితిని తెలియజేసే హక్కు ఉంటుంది. తద్వారా తక్షణ సాయం పొందేందుకు వీలుకలుగుతుంది. అరెస్టుకు సంబంధించినవివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు జిల్లా హెడ్‌క్వార్టర్లలో బహిరంగ ప్రదర్శనచేస్తారు. తద్వారా అరెస్టుసమాచారం బాధితుల కుటుంబీకులు స్నేహితులు తేలికగా తెలుసుకునే వీలుంటుంది. కేసు దర్యాప్తును పటిష్టంగా నిర్వహించేందుకు గాను తీవ్రమైన నేరాల్లో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా ఘటనా స్థలాన్ని పరిశీలించాల్సి ఉంటుంది. దీనితోపాటు సాక్ష్యాలను తారుమారుచేయడాన్ని నిరోధించేందుకు నేరంజరిగినప్రాంతంలో ఆధారాలను సేకరించే క్రమాన్ని తప్పనిసరిగా విడియో చిత్రించాలి. చిన్నారులు మహిళలపై జరిగే నేరాల్లో సాధ్యమైనంత త్వరగా దర్యాప్తుచేయాలని కొత్తచట్టాలు పేర్కొంటున్నాయి. పిల్లలు,మహిళలపై నేరాల్లో బాధితులకు చికిత్స లేదా పూర్తి వైద్యం ఉచితంగా అందించాల్సి ఉంటుంది. ఆపద సమయంలో వారి ఆరోగ్యసంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు త్వరగా కోలుకోవాలనేది చట్టం ఉద్దేశ్యం. ఆన్‌లైన్‌లోనే సమన్లు జారీచేయడం, తద్వారా పేపర్‌వర్క్‌ను తగ్గించి అన్ని భాగస్వామ్య పక్షాలమధ్య సమాచారం అందించేలా ఈచట్టాన్ని రూపొందించారు. మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి బాధితురాలి స్టేట్‌మెంట్‌ను మహిళా మేజిస్ట్రేట్‌ముందు నమోదుచేయాల్సి ఉంటుంది. వారులేనిపక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్‌ముందు హాజరుపరిచాలి. కేసు విచారణలో అనవసర జాప్యం నివారించడానికి కోర్టులు గరిష్టంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరుచేస్తాయి. సాక్షుల భద్రతను వారి సహకారం దృష్టిలో ఉంచుకుని సాక్షుల పరిరక్షణ పథకం అన్ని రాష్ట్రాలు విధిగా అమలుచేయాలి. అత్యాచారంనేరాల్లో కేసులబాధితురాలి వాంగూనమలాన్ని ఆడియో,విడియో ద్వారా పోలీసులు వాంగ్మూలం నమోదుచేయాలి. మహిళలు దివ్యాంగులు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులతో పాటు 15 ఏళ్లలోపు పిల్లలు 60 ఏళ్లకంటే ఎక్కువ వయసున్నవారు పోలీస్‌స్టేషన్‌కువెళ్లడంనుంచి మినహాయింపు ఉంటుంది. వారు నివాసం ఉన్నచోటే పోలీసుల సాయం పొందవచ్చు. స్వల్పనేరాలకు సంబంధించి నేరస్తులకు సమాజసేవచేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి. తమ తప్పిదాలు తెలుసుకోవడంతో పాటు సామాజికబాధ్యతను పెంపొందించేవిధంగా వీటిని రూపొందించారు. న్యాయవ్యవస్థపై విశ్వాసం పెంచడంతోపాటు వేగంగా కేసుల పరిష్కారం అందించే లక్ష్యంతో ఆనాటి ఐపిసి, సిఆర్‌పిసి, ఐఇఎ చట్టాలస్థానంలో భారతీయ న్యాయసంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష్య అధినియమ్ 2023 పేరుతో మూడు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రూపొందించింది.

## వారం - వర్జ్యం

తేది : 01-07-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
దశమి ఉ.10.26,
అశ్వని ఉ.6.25, భరణి తె.5.27
వర్జ్యం మ.3.38-5.10
దు.మ.12.45-1.38, 2) మ.3.23-4.16
శుభసమయం : ఉ.9.00-9.40,
2) 5.30-6.20
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

**వృషభం :** కొత్త వ్యక్తులు పరి చయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయం అందిస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. మిత్రుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.

**సింహం :** సంతానం నాకు నూతన ఉద్యోగ లాభం పొందుతారు. యత్న కార్యసిద్ధి.

**కన్య :** బంధువులలో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. శ్రమ పెరుగుతుంది.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు.

**వృశ్చికం:** పనుల్లో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**ధనుస్సు:** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**మకరం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలుగుతాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**కుంభం :** పాత బాకీలు వసూలవుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**మీనం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ముఖ్యమైన నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



పూరీ జగన్నాథుని రథయాత్రకు 315 రైళ్లు 5లో

అధికార లాంఛనాలతో డిఎస్ అంత్యక్రియలు 7లో



రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 152 పేజీలు: 12 వెల: 6.50


# ఇంటింటికి పెన్షన్ల పంపిణీ

## ● రాష్ట్ర వ్యాప్తంగా నేడు ఆరంభం ● 65,18,496 మందికి రూ. 4,408 కోట్లు పంపిణీ ● పెనుమాకలో లబ్ధిదారులకు స్వయంగా పింఛను అందజేయనున్న సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జూలై1వ తేదిన ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ల పంపిణీని ఎలాంటి పొరపాట్లుకు ఆస్కారం లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఆదివారం సీఎంవో కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో జూలై1వ తేదిన 65లక్షల18వేల496 మంది వివిధ ఫించన్‌దారులకు గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింట ఫించన్ల పంపిణీకి సంబంధించి రూ.4వేల 399.89 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.ఫించన్ల పంపిణీ ఇతర విభాగాల సిబ్బంది సేవలను కుడా వినియోగించుకునేలా జిల్లా ఎంపిడివో,మున్సిపల్ కమీషనర్లుకు తగు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు.ఈ ప్రభుత్వం మొదటి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం కాబట్టి ఫించన్ల పంపిణీలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లుకు లేదా నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా సక్రమంగా పంపిణీ చేయాలన్నారు.

జూలై1వ తేదిన అన్ని గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో ఉదయం 6గంటలకు మొదటి ఫించన్ పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు.ఫించన్ సొమ్ముతో పాటు తాను ప్రజలకు రాసిన లేఖను లబ్ధిదారులకు అందించాలన్నారు.జూలై1వ తేదిన నూరుశాతం ఫించన్ల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసుకుని 95శాతానికిపైగా ఫించన్ల పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు.ఫించన్ల పంపిణి ప్రక్రియను జిల్లా కలెక్టర్లు గంట,గంటకు పర్యవేక్షించాలని ఆదేశించారు.గత ఏప్రిల్,మే,జూన్ మాసాలకు ఆయా కేటగిరిల్లో ఫించన్‌దారులకు పెంచిన ఫించన్ మొత్తం బకాయిలను కూడా కలిపి జూలై నెలకు సంబంధించిన రూ.4వేలు అందిస్తామన్నారు.ఈ విధంగా పెన్షన్‌దారులకు జూలై1వ తేదిన రూ.7వేలు అందుతాయన్నారు. ఆగస్టు1 నుంచి నెలకు రూ.4వేలు అందుతాయన్నారు.ఫింఛను పంపిణీకి సంబంధించి ఎన్టీఆర్ భరోసా ఫించన్ పథకం నూతన యాప్‌ను పంపడం జరిగింద న్నారు. దానిని అందరు ఫించన్ పంపిణీ >>2

## అమ్మ పేరుతో ఓ మొక్క నాటండి



### 'మన్ కి బాత్'లో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

### తల్లిని గుర్తుచేసుకొని ప్రధాని భావోద్వేగం

**న్యూఢిల్లీ, జూన్ 30:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా ఆదివారం 111వ ఎపిసోడ్‌లో పలు అంశాలపై మాట్లాడారు. అయితే చివరి 110 ఎపిసోడ్ ఫిబ్రవరిలో ప్రసారం కాగా.. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గత కొన్ని నెలలుగా ఈ కార్యక్రమం నిలిచిపోయింది. తర్వాత ఇన్ని రోజులకు తాజాగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ఈ మన్ కీ బాత్ కార్యక్రమంలో మోడీ పాల్గొన్నారు. ఈ క్రమంలోనే గతంలో మరణించిన తన తల్లి హీరాబెన్‌ను గుర్తుచేసుకున్న ప్రధాని ఎమోషనల్ అయ్యారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన ఈ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ కొత్త ప్రచారాన్ని చేపట్టారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'ప్లాంట్ ఫర్ మదర్' పేరుతో కొత్త ప్రచారం చేపడుతున్నట్లు చెప్పారు. >>2

# సమస్యలకు తక్షణ పరిష్కారం!

### ప్రజావాణిలో స్వయంగా అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ సిఎం పవన్

### నేటి నుండి మూడు రోజులు పిఠాపురం ప్రాంతంలో పర్యటన



ప్రజలనుంచి అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కార దిశలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నిమగ్నమై పనిచేస్తున్నారు. ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత పవన్ కల్యాణ్ విజయవాడలోని తమ క్యాంపు కార్యాలయంలోను,మంగళగిరి కేంద్ర కార్యాలయంలో ప్రజావాణి పేరట ప్రజలనుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నారు.వాటిలో అత్యవసర అంశాలపై ఆయన వెంటనే స్వయంగా రంగంలోకి దిగి అప్పటికి పరిష్కారం చేస్తున్నారు.ప్రజా సమస్యల పరిష్కార దిశలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమస్యలతో ప్రజలు పోటెత్తడంతో స్వయంగా రంగంలోకి దిగారు. జనసేన పార్టీ కార్యాలయానికి వినతులు తీసుకొని వచ్చిన బాధితులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి వారి నుంచి వినతులు స్వీకరించారు. పరిష్కారానికి తగు హామీలను ఇచ్చారు. ఒక వైపు తనకు సంబంధించిన శాఖలపై సమీక్షలతో బిజీబిజీగా ఉంటూనే..మరోవైపు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఒక వైపు తనకు సంబంధించిన శాఖలపై సమీక్షలతో బిజీబిజీగా ఉంటూనే.. మరోవైపు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాధాన్యత ఇస్తున్నారు.విజయవాడ,మంగళగిరిలోని ఆయన కార్యాలయాల్లో వినతులను అధికారులు,తన వ్యక్తిగత సిబ్బంది ద్వారా స్వీకరణ కొనసాగించారు.ప్రభుత్వం విడుదల చేసిన మోగా డీఎస్సీ నుంచి 1143 ఉపాధ్యాయ పోస్టులను మినహాయించాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది. కోరారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఔట్ సోర్సింగ్ విధానంలో తాము బోధనలో ఉన్నామని తెలిపారు. 2022 పీఆర్సీ ప్రకారం వేతనాలు వచ్చేలా చూడాలని ఔట్ నర్సింగ్ ఉపాధ్యాయ వ్యవస్థకు కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ అని పేరు మార్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీలోనే డ్రాయింగ్ క్రాఫ్ట్, మ్యూజిక్ ఉపాధ్యాయుల నియామకం కూడా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ నిరుద్యోగ ఉపాధ్యాయుల సంఘం కోరింది.


గ్రామీణాభివృద్ధికి మనం ప్రాధాన్యతను ఇస్తున్నామంటే, ఎక్కడెక్కడ ఏ అవసరత ఉందో ముందుగానే మనకు కచ్చితమైన సమాచారం ఉండాలన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి లేదనేమాట రాకూడదన్నారు.ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ఉపాధిహామీ పథకంతో అనుసంధానం చేయాలన్నారు. పనిదినాల హెచ్చింపు, గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా సవాల్‌గా స్వీకరించి పరిష్కరించాలన్నారు.ఉపాధి హామీ నిధుల సద్వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పవన్ వెల్లడించారు.జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు మంచినీరు అందించేందుకు కృషిచేస్తానన్నారు. గ్రీన్‌ఎనర్జీని ఉపయోగించుకునేలా పరిశ్ర >>2



## కొత్త ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

**న్యూఢిల్లీ,జూన్ 30:** భారత ఆర్మీస్టాఫ్ చీఫ్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 2022 మేలో జనరల్ మనోజ్ పాండే ఆర్మీచీఫ్‌గా బాధ్యతలుచేపట్టగా ఆయన ఇటీవలే రిటైర్ అయ్యారు. ద్వివేది ఇదివరకూ ఆర్మీ స్టాఫ్‌చీఫ్‌గా పనిచేసారు. పరమవిశిష్ట, అతివిశిష్ట సేవా పతకాలు మూడు జనరల్ ఆఫీసర్‌కమాండింగ్ ఇన్‌ఛార్జ్ కమెండేషన్ కార్డులు ఆయనను వరించాయి. ద్వివేది మధ్య ప్రదేశ్ నివాసి. ఆయన రేవా సైనిక్‌స్కూలులో చదువుకున్నారు. 1981 జనవరిలో నేషనల్ డిఫెన్స్ అకాడమీలోచేరారు. 1984 డిసెంబరులో జమ్ముకాశ్మీర్ రైఫిల్స్ 18వ బెటాలియన్‌లో నియమితులయ్యారు. తర్వాత కాశ్మీర్‌లోయలో కమాండర్‌గా >>2

## కొత్త నేరచట్టాలు నేటినుంచి అమలు




### జీరో ఎఫ్ఐఆర్ అమలుకు ప్రాధాన్యం

### ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదులు, ఎలక్ట్రానిక్ వ్యవస్థలోనే సమన్లు

### నేరం జరిగిన ప్రాంతం విడియో చిత్రీకరణ

### ఆధునిక టెక్నాలజీ ఆధారిత మార్పులతో కొత్త చట్టాలు

**న్యూఢిల్లీ,జూన్ 30:** సామ్రాజ్యవాదుల కాలంనాటి బూజుపట్టిన చట్టాలస్థానంలో కొత్తచట్టాలను తెస్తామని చెపుతున్న నరేంద్రమోడీప్రభుత్వం వాడుకలో ఉన్న పలు చట్టాలకు సవరణలు, మార్పులుచేర్పులు చేసిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగానే సాక్ష్యం చట్టం, సిఆర్‌పిసి, ఐపిసి చట్టాలకు పదునుపెట్టి అనేక సవరణలు తెచ్చింది. ఉభయసభల్లో వాటినిఆమోదింపచేసుకున్న ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రపతి కూడా ఆమోద ముద్రవేయడంతో చట్టరూపంలోకి వచ్చాయి. బ్రిటిష్ వలసపాలననాటి చట్టాల స్థానంలో ఇటీవల కొత్తగా తీసుకొచ్చిన ఈ నేర న్యాయచట్టాలు జులై ఒకటినుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తున్నాయి. జీరో ఎఫ్ఐఆర్, ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదు ఎలక్ట్రానిక్ రూపంలోనే సమన్లు, దారుణమైన నేరాలకు సంబంధించి నేరం జరిగినప్రదేశాన్ని తప్పనిసరిగా విడియో చిత్రీకరించడం వంటివి కీలక అంశాలు ఇందులో ఉండనున్నాయి.

ఈ కొత్త చట్టాలప్రకారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లనవసరంలేకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదుచేసే వీలు కలుగుతుంది. దీనివల్ల తేలికగా వేగంగా సమస్యను తెలియజేయడంతోపాటు పోలీసుల స్పందనను సులభతరంచేస్తుంది. ఏదైనా ఘటనకు సంబంధించిన సమాచారం ఏ పోలీస్‌స్టేషన్‌కైనా ఆన్‌లైన్‌లో చేరవేయవచ్చు. జీరో ఎఫ్ఐఆర్ ప్రకారం ఏ వ్యక్తి అయినా పోలీస్ స్టేషన్ >>2



2016లో ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ అరకు కాఫీ సేవిస్తున్న దృశ్యం(ఫైల్)

# అరకు కాఫీ..భేష్

### ప్రధానికి నచ్చిన ఈ కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి తెస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** అరకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి లభించే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రధాని నరేంద్రమోడీని ఈ కాఫీ ఆకట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు.ప్రధాని నరేంద్రమోడీ మరో సారి అరకు కాఫీ ఆస్వాదించేందుకు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు.గిరిజనులు పండించే అరకు గొప్పతనం గుర్తు చేసుకుంటూ ప్రధాని నరేంద్రమోడీ సామాజిక మాధ్యమం ఎక్స్(ట్వీటరు) పోస్టు పెట్టారు.2016లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి విశాఖలో అరకు కాఫీ రుచి చూసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు.మోడీ ట్వీట్‌పై స్పందించిన చంద్రబాబు అరకు కాఫీని గిరిజన సోదరీమణులు ప్రేమ,భక్తితో పండిస్తారని పేర్కొన్నారు. ఇది గిరిజన సాధికారత, ఆవిష్కరణలు సమ్మేళాని సూచిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు అపరమితమైన సామర్ధ్యానికి ప్రతిబింబమని స్పష్టం చేసారు.దీన్ని గుర్తించి మేడ్ ఇన్ ఆంధ్ర ఉత్పత్తిని ఆమోదించి నందుకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు.

సిఎం చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో అరకు కాఫీకి అంతర్జాతీయ బ్రాండ్ కల్పించే దిశలో చర్యలు చేపట్టారు.ఇటీవల ఎన్నికల ప్రచార సందర్భంలో అరకు కాఫీకి అత్యంత గుర్తింపు లభించే దిశలో చర్యలు తీసుకుంటా మన్నారు, ఈ దశలో ఎప్పుడో 8 ఏళ్లనాటి అంశాన్ని గుర్తించుకుని మోడీ అరకు కాఫీపై ట్వీట్ చేయడం పట్ల చంద్రబాబు ఎంతో ఉత్సాహన్ని,ఆనందాన్ని వ్యక్తం చేసారు. >>2

# రాజధాని పనుల్లో వేగం



### భూములిచ్చిన రైతుల్లో ఆనందం

### సంస్థలు నెలకొల్పాలంటూ ఆహ్వానాలు

### రాజధానిలో మౌలిక వసతులు, నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

**సచివాలయం. జూన్ 30, ప్రభాతవార్త:** రాజధాని అమరావతి పనుల్లో వేగం పుంజుకోవటంతో రాజధాని కోసం భూముల్చిన రైతుల్లో ఆనందంతో పాటు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారంచేసిన రోజునుండే రాజధాని అమరావతిలో వెలుగులు మొదలైయ్యాయి. 2014 నుండి 2019 వరకు సీఎంగా ఉన్న చంద్రబాబు రాజధాని నిర్మాణంలో భాగంగా అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థల నిర్మాణాల కోసం భూ కేటాయింపులు చేశారు. అయితే వాటిలో కొన్ని సంస్థలు అప్పుడే పనులు ప్రారంభించగా మరి కొన్ని సంస్థలు నిర్మాణాలను ప్రారంభించటానికి ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు. 2014 నుండి 2019 వరకు సిఎంగా ఉన్న చంద్రబాబు రాజధాని నిర్మాణం కోసం రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, జడ్జీల క్వార్టర్ నిర్మాణాలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రులు, ఐఎఎస్, ఐపిఎస్, ఉద్యోగుల క్వార్టర్ నిర్మాణాలతో పాటు అనేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణాలను ప్రారంభించారు.

ఈ నిర్మాణాలు దాదాపు 70 నుండి 80 శాతంకు పైగా 2019 లోపే పూర్తయిన్నట్లు అధికారులు తెలిపారు. వీటితో పాటు అనేక కేంద్ర, రాష్ట్ర సంస్థలు, జాతీయ బ్యాంకులకు, విద్యా సంస్థలకు కూడా భూకేటాయింపులు చేశారు. అలాగే విజయవాడ నుండి రాజధానికి, గుంటూరు నుండి రాజధానికి రావటానికి కావల్సిన పెద్దపెద్ద నాలుగు లైన్ల రహదారుల నిర్మాణాలు కూడా ప్రారంభించారు. అలాగే రాజధానిలో ఒక సంస్థ నుండి మరొక సంస్థకు వెళ్లే అనుబంధ రోడ్ల నిర్మాణాలు కూడా ప్రారంభించారు. అయితే వీటిలో రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు వంటి కొన్ని సంస్థల నిర్మాణాలతో పాటు మరి కొన్ని సంస్థల కార్యాలయాలు పూర్తి కావటంతో వాటి కార్యకలాపాలు 2019కి ముందు నుంచే కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. 2019లో ఎన్నికల రావటం సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకిరావటం, మూడు రాజధాను >>2

# నేడు మెగా డిఎస్సీ నోటిఫికేషన్?

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సీఎం జగన్ ప్రభుత్వం ఇచ్చిన డిఎస్సీ ప్రకటన రద్దయింది.ఆ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అధికారంలోకి రావడంతోనే చంద్రబాబు ప్రభుత్వం మెగా డిఎస్సీతో పాటు ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)ను నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించిన వెంటనే మెగా డిఎస్సీ నిర్ణయంపై చంద్రబాబు తొలి సంతకం చేసారు.ఇందుకు మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది.ఈ క్రమంలో జూలై1న మెగా డిఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తోంది. దీంతో గత ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్ రద్దు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం ఇచ్చిన డిఎస్సీ >>2

## టెట్ నోటిఫికేషన్ నేడు విడుదల

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీటెట్ 2024) విడుదలకు రంగం సిద్ధమైంది. జూలై1న టెట్ నోటిషికేషన్ విడుదల చేసి, 2వతేది నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. నోటిఫికేషన్, ఇన్ఫర్మేషన్ బులెటిన్, షెడ్యూల్, సిలబస్‌తో పాటు ఆన్‌లైన్‌లో జరిగే ఈ పరీక్షపై అభ్యర్థులకు తగిన సూచనలు, విధి, విధానాలను ఎడ్యుకేషన్ ఆఫీషియల్స్ ఖరారు చేసారు.

ఈ సమాచారాన్ని జూలై2 నుంచి సంబంధిత వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు సమాచారం కోసంకమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు >>2

## సిఎం అదనపు కార్యదర్శిగా కార్తికేయ మిశ్రా



**విజయవాడ, జూన్30, ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు అదనపు కార్యదర్శిగా కార్తికేయ మిశ్రాను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. ప్రస్తుతం కార్తికేయ మిశ్రా కేంద్రం ఆర్థిక శాఖలో డైరెక్టర్‌గా ఉన్నారు. దీంతో ఆయన్ను ఎపి సర్వీసుకు పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి లేఖరాసారు. లేఖపై డిపిఓటి స్పందించింది.కార్తికేయ మిశ్రాను ఎపి క్యాడర్‌కు పంపుతూ నిర్ణయం తీసుకుంది.గత ప్రభుత్వంలో సిఎంఒలో పనిచేసిన ఉన్నత అధికార యంత్రాం గాన్ని కూటమి ప్రభుత్వం బదిలీ చేయడం,జీఎడీకి అప్పగించడం చేసింది.ఆయా స్థానాల్లో నూతన అధికారులను నియమిస్తుంది.

వార్త


మనం సాధించాలి అనుకున్న విషయాలు మర్చిపోవడమే మనం చేసే అతిపెద్ద నేరం.

-పాల్

# చైనా నోట 'పంచశీల'!

ఇరుగుపొరుగుననే ఉన్న దేశాల అంతర్గత వ్యవహారాల్లో ఒకొరికొకరు జోక్యం చేసుకోకూడదన్న లక్ష్యంతో ఎప్పుడో 70 ఏళ్లక్రితం జరిగిన పంచశీల ఒప్పందాన్ని చైనా పాలకుడు జిన్‌పింగ్ ఇప్పుడు వల్లె వేస్తున్నారు. ఒకరి ఆంతరంగిక వ్యవహారాల్లో మరొకరు ఎట్టి పరిస్థితుల్లోను జోక్యం చేసుకోకూడదన్న లక్ష్యంతో భారత్ చైనాల మధ్య ఈ ఒప్పందం జరిగింది. 1954లో ఇరుదేశాల అప్పటి ప్రధానమంత్రులు జవహర్‌లాల్‌నెహ్రూ, చౌఎన్‌లైలు ఈ ఒప్పందంపై సంతకాలు చేసారు. 1960లో దేశ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ ప్రారంభించిన అలీనోద్యమంతో ఈ విధానాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ఇప్పటికీ సరిహద్దు వివాదాలతో అంటకాగుతున్న చైనాకు ఇప్పుడు పంచశీల ఒప్పందం గుర్తుకురావడం భారత్‌కు ఆశ్చర్యం కలిగించే అంశమే. అటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, భూటాన్ సరిహద్దుల నుంచి ఉత్తరాఖండ్ వైపు కూడా తనదైన శైలిలో సైన్యంతో ఆక్రమణ, విస్తరణ వాదాలకు తెగబడుతున్న చైనాకు హఠాత్తుగా పంచశీల గుర్తుకురావడం విచిత్రంగాను ఒకవిధంగా అబ్బురపరిచేదిగాను ఉంది. నిజానికి చైనా, భారత్‌ల మధ్య సరిహద్దు వివాదం ఇప్పటికీ తెగలేదు సరికదా పరిష్కారానికి చైనా మోకాలొడ్డుతూనే వస్తోంది. పైగా భారత్‌కు పొరుగుననే ఉన్న చిన్న దేశాలను మచ్చిక చేసుకుని వాటిని సైతం రెచ్చగొడుతోంది. ఈక్రమంలోనే అటు నేపాల్, ఇటు పాకిస్థాన్, మరోపక్క శ్రీలంక, మాల్దీవులను తన వైపు తిప్పుకునేందుకు శతవిధాల ప్రయత్నించిన చైనా పాలకులకు ఇప్పుడు హఠాత్తుగా పంచశీల గుర్తుకురావడంలో ఆంతర్యం ఏమిటి? చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రత్యేకించి పంచశీలను ప్రస్తావించడంలో అర్థం ఏమిటన్న అంశంపైనే ఇప్పుడు భారత్ విదేశాంగ నిపుణుల్లో చర్చ మొదలయింది. నిజానికి పంచశీల ఒప్పందానికి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జిన్‌పింగ్ పాల్గొని ఈ వ్యాఖ్యలు చేసారు. ఇదొక చారిత్రక పరిణామం అని, శాంతి వృద్ధికి ఈ ఐదు సూత్రాలు ఎంతో ఊతం ఇచ్చాయని, చైనా భారత్, చైనా మయన్మార్ ప్రకటనల్లోనూ ఈ సూత్రాలను మా నాయకత్వం చేర్చిందని, దేశాల మధ్య బలమైన సంబంధాలకు వీటిని ప్రాథమిక నిబంధనలుగా చేర్చాలని ఆనాడు ఈ రెండుదేశాలు సంయుక్తంగా పిలుపు నిచ్చిన అంశాన్ని జిన్‌పింగ్ తన సందేశంలో ఉటంకించారు. వాస్తవానికి ఈ ఒప్పందం మొట్టమొదటి సారిగా ఆసియాలోనే పుట్టింది. తర్వాత ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది. 1960లో ప్రారంభం అయిన అలీనోద్యమానికి ఈ ఐదుసూత్రాలే మార్గదర్శకం అయ్యాయి. అంతర్జాతీయ సంబంధాలు, అంతర్జాతీయ చట్టాలకు ఈసూత్రాలు ఒకప్రమాణం నిర్దేశిస్తున్నాయని, ప్రపంచ భద్రతకోసం మేం తీసుకొస్తున్న గ్లోబల్ సెక్యూరిటీ కార్యాచరణలో కూడా ఈ సూత్రాలను అనుసరించాలని భావిస్తున్నట్లు చైనా అధినేత పేర్కొనడం మరో కొత్తవ్యూహంతో ఉన్నారన్న అంశాన్ని స్ఫూరణకు తెస్తోంది. వాస్తవానికి పంచశీల్ అంటే సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతను పరస్పరం గౌరవించుకోవాలి. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదు. దాడులు, ఆక్రమణలకు దిగకూడదు. వివాదాలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలి. అంతర్జాతీయ సంబంధాల్లో పరస్పర గౌరవం, సహకారం కోసం కృషిచేయడం పొరుగుదేశాలతో శాంతియుత సహజీవనం నెలకొనే దిశగా పాలనా యంత్రాంగాన్ని ప్రోత్సహించడం వంటి సూత్రాలే ఈ పంచశీల్ పీఠిక అని చెప్పాలి. నిజానికి ఈ ఐదు సూత్రాల్లో ఏఒక్క అంశాన్ని కూడా చైనా పాటించదనే చెప్పాలి. అటు తైవాన్‌పై సైనిక చర్యలతోకానీ, ఇటు భూటాన్‌ను కానీ, అరుణాచల్‌ప్రదేశ్ పరంగా కానీ చైనా అనుసరిస్తున్న విధానంచూస్తే ఈ పంచశీల్ చైనాకు అక్కరకురాదని, పైగా ఖాతరు చేయడంలేదనే ద్యోతకమవుతుంది. ఒకవేళ ఈ పంచశీల సూత్రాలను గౌరవిస్తున్న దేశమే అయితే 1961లో ఎందుకు యుద్ధానికి దిగింది?ఆ తర్వాత కూడా భారత భౌగోళిక సరిహద్దుపైనే ఎందుకు గురిపెట్టింది? ఇప్పటికీ ఈ సైనికచొరబాట్లు ఎందుకు కొనసాగుతున్నాయి? ఇదంతా చైనా పంచశీల సూత్రాలను గౌరవిస్తున్నామని పైపైకి చెపుతూ లోలోపల తనకుతంత్రాలను కొనసాగించడానికేనా అన్న అనుమానాలు ఏదేశపాలకులకైనా కలగక మానవు. డోక్లాం ట్రైజంక్షన్ నుంచి తూర్పులడక్ ప్రాంతంలో జరిగిన సైనిక పరస్పర దాడులు ఇప్పటికీ అదే ఉద్రిక్తతలతో కొనసాగుతున్నాయి. అయితే భారత బలగాల సామర్థ్యంముందు అన్నీ దిగదుడుపేఅయ్యాయి. ఇప్పటికి 20 పర్యాయాలుగా చర్చలు జరిగినా వాస్తవాధీనరేఖ వెంబడి కొనసాగుతున్న ఉద్రిక్తతలు ఇప్పటికీ సద్దుమణగలేదు. ఈ పరిణామాల క్రమంలో ఇప్పుడు హఠాత్తుగా పంచశీలసూత్రాలను చైనాఅధ్యక్షుడు జిన్‌పింగ్ నెమరువేయడం చూస్తుంటే కొత్తవ్యూహానికి పదును పెడుతున్నారని తెలుస్తోంది. అయితే ఈవ్యూహం దౌత్యపరంగానా లేక రాజకీయపరంగానా అన్నది మాత్రం డ్రాగన్ అధ్యక్షుడికే తెలియాలి. ఓపక్క వరుస వెంబడి ఆక్రమణలను ప్రోత్సహిస్తూ మరోపక్క ఐక్యరాజ్యసమితిలో మనకు మోకాలొడ్డుతున్న చైనా వైఖరి కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత మారిందా లేక మారాల్సిన పరిస్థితి వచ్చిందనే చెప్పొచ్చు. ఈ నేపథ్యంలోనే పంచశీల సూత్రాలు ప్రపంచానికి మార్గదర్శి,దిక్సూచి అంటూ చైనాఅధినేత జిన్‌పింగ్ చేసిన వ్యాఖ్యలు ఆయనలో ఉన్నరాజకీయ చాతుర్యం మరో కోణాన్ని స్పష్టం చేస్తున్నాయని చెప్పుకోవాల్సిందే.

వచ్చినవాడు మిత్రుడైనా, శత్రువైనా చిరుదరహాసంతో స్వాగతం పలకడం ఉత్తమ లక్షణం.



జాన్‌సావంత్

విధుల నిర్వహణ మార్గమే పేరు ప్రతిష్ఠల సంపాదనకు దారితీస్తుంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### మొబైల్ టారిఫ్‌ల మోత

మొబైల్ వినియోగం నేడు తప్పనిసరైంది. ప్రతి ఒక్కరి చేతిలోనూ మొబైల్ ఉండక తప్పడంలేదు.దేశంలో రిలయన్స్‌జియోకు 459.81మిలియన్లు, భారతి ఎయిర్‌టెల్‌కు 381.73మిలియన్లు,వొడాఫోన్ ఐడియాకు 223.05 మిలియన్లు,బిఎస్ఎన్ఎల్‌కు 91.96మిలియన్ల వినియోగదారులు ఉన్నారు. ప్రధాన కంపెనీలన్నీ జులై 3 నుంచి టారిఫ్‌లు పెంచుతున్నట్లు ప్రకటించాయి.రిలయన్స్ జియోటారిఫ్‌లు 12-27శాతం పెంచగాఎయిర్టెల్ 10-21 శాతం పెంచింది. వొడాఫోన్ ఐడియా 11-24 శాతం పెంచాలని నిర్ణయించింది. పెరిగిన ధరలతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. నేడు ప్రతి కుటుంబంలోనూ రెండు మూడుమొబైల్ ఫోన్లను వాడుతున్నారు. పెరిగిన ఛార్జీలు వినియోగదారులకు భారాన్ని మోపాయి. పెరిగిన ఛార్జీలతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### చావు తప్పి కన్నులొట్టబోయి

అయోధ్యలో రాములవారి విగ్రహప్రతిష్ఠ చేశామని లోక్‌సభ ఎన్నికల్లో ఈ అంశం తమకు కలిసొస్తుందని ఉత్తరప్రదేశ్‌లో అన్ని స్థానాలలో గెలుస్తామని బిజెపి నాయకులు ఆశపడ్డారు.అయితేవారిఆశను అడియాశచేసింది సమాజ్‌వాది పార్టీ. ఎవరూఊహించని రీతిలో ఆపార్టీ పుంజుకొని బిజెపిని దెబ్బతీసింది. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే కాదు మరికొన్ని రాష్ట్రాలలో కూడా బిజెపి చాలా చోట్ల ఓటమిపాలయింది. ఈ కారణంతో ఆ పార్టీతమ లక్ష్యాన్ని చేరుకోలేక చతికిలబడిపోయింది. కనీసంబొటాబోటి మెజార్టీనైనాసాధించలేకపోయింది. ప్రభుత్వ ఏర్పాటుకు మిత్రపక్షాలపై ఆధారపడవలసి వచ్చింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### జీతాలు చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్‌లో రెగ్యులర్ టీచర్స్‌కు 010 పద్దు జీతాలు చెల్లించే తుది సాంకేతిక ప్రక్రియకు గౌరవ విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆమోదించాలి. సుమారుగా 11 సంవత్సరాలుగా చేస్తున్న మోడల్ స్కూల్స్ స్టాఫ్ న్యాయమైన విజ్ఞప్తిని పరిశీలించి మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు 010 హెడ్ ఆఫ్ అకౌంట్‌లో జీతాలు చెల్లించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న ప్రాతినిధ్యాలను పరిగణనలోకి తీసుకోవాలి.

-బి.సురేష్, విజయవాడ

### ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించాలి

కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి రూరల్ మండల పరిషత్ కార్యాలయంలోని చింతకుంట గ్రామ పంచాయతీలోని రాజీవ్ గృహకల్పలోని లబ్ధిదారులు జీరోకరెంట్ బిల్లులకోసం దరఖాస్తుదారులు బారులు తీరుతున్నారు. ఎన్నిసార్లు దరఖాస్తులు సమర్పించిన జీరో బిల్లు రావడం లేదని అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సివస్తోందని దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. 200 యూనిట్లలోపు తిరిగిన బిల్లులు రావడం ఏంటని, జీరో బిల్లులు అందరికా కొందరికా? అని మండిపడుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తుల సమయంలో గ్రామసభలు నిర్వహించి పూర్తి సమాచారం తీసుకొని, అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడం వలన జీరో బిల్లులకు అర్హులు కాలేదని ప్రజలు వాపోతున్నారు. ప్రజాపాలన దరఖాస్తు కొరకు కూడా ఉచిత జీరో కరెంటు బిల్లురావడం లేదని మరలదరఖాస్తు చేయాలంటున్నారని ఆందోళన చెందుతున్నారు. గంటల తరబడి క్యూలైన్‌లో వేచిఉండి ఎన్నిసార్లు దరఖాస్తు పెట్టుకున్న అధికారులు స్వీకరిస్తున్నారు గాని నమోదు చేయడం లేదు.

-సింగు లక్ష్మీనారాయణ, కరీంనగర్ జిల్లా

### ప్రాచీన సంపదను వెలికితీయాలి

మనదేశంలో రాజులకాలంలో బ్రిటిష్ వారి కాలంలో నిధులు, నిక్షేపాలు భూగర్భంలో నిక్షిప్తం చేశారు. అదంతా వెలికి తీస్తే మనదేశంలో పేదరికంపోతుంది. అలాగే భూగర్భంలో ఉండే ప్రయోజనం ఏముంది. కావునా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై ఫోకస్‌పెట్టాలి. అలాగే మనదేశంలో బంగారం, వెండి, వజ్రాల గనుల అన్వేషణ ప్రభుత్వాలే చేపట్టాలి. వెలికి తీసిన సంపదను పేదరికం పోగొట్టడానికి ఉపయోగించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### గ్రూప్ 2 డిఎస్సీ పోస్టులు పెంచాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగుల ప్రధాన డిమాండ్ పోస్టులు పెంచాలని చాలా రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు.వారు ఆశించిన విధంగా ఆలోచిస్తూ కాంగ్రెస్ పార్టీ సాధారణ ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చినహామీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాల దిశగా ప్రభుత్వం ముందుకు పోవాలని నిరుద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్‌జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# రాజకీయ విషవలయంలో బ్యూరోక్రసీ!

**సదరు ప్రతిపక్ష పార్టీలే తిరిగి మళ్లీ ఐదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ గగ్గోలే పునరావృతమవుతుంది. రెండు సందర్భాల్లో పాలకులు బాగానే ఉంటారు. బలయ్యేది మాత్రం కార్యనిర్వాహక వ్యవస్థలో అత్యున్నతస్థాయిలో వివిధ విభాగాల అధిపతులుగా కొనసాగుతున్న బ్యూరోక్రట్లు మాత్రమే. ఈ కఠోర సత్యాన్ని పరిగణనలోకి తీసుకుంటూ బ్యూరోక్రట్లు నిబంధనలకు బద్ధులై నిజాయితీతో, నిబద్ధతతో విధి నిర్వహణను కొనసాగిస్తూ నిజమైన ప్రజాసేవలకులుగా ఉండాలి.**



డాక్టర్ నీలం సంపత్

ప్రపంచంలోనే అత్యంత అద్భుతమైన పాలనావ్యవస్థగా కొనసాగుతున్న ప్రజాస్వామ్యవ్యవస్థ మూడు ముఖ్యమైన మూలస్తంభాలపై నిర్మించబడుతోంది. అందులో మొదటిదీ, అత్యంత ప్రాధాన్యత కలిగినదే శాసన వ్యవస్థ. దీని ద్వారా రూపొందించబడిన మంత్రివర్గంతోడుగా ఇది విశాలమైన ప్రజల సంక్షేమం, అభివృద్ధికరమైన అనేక చట్టాలను రూపొందించాల్సిన బాధ్యతను త్రికరణ శుద్ధిగా నిర్వర్తిస్తుంది. అయిదే సదరు చట్టాల రూపకల్పనకూ, క్షేత్రస్థాయిలో వాటిని త్రికరణశుద్ధిగా అమలు పరచాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య వ్యవస్థ రెండో ముఖ్యమైన అంగంగా గుర్తించబడిన కార్యనిర్వాహక వ్యవస్థదేననే సత్యాన్ని రాజ్యాంగం స్పష్టీకరిస్తోంది. వివిధ మంత్రిత్వశాఖలకు అఖిల భారత సర్వీసులకు చెందిన అధికారులు కేబినెట్ కార్యదర్శులుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ విధానాలను రాజ్యాంగ నిబంధనలననుసరించి రూపొందించిన ప్రామాణిక మార్గదర్శకాల కనుగుణంగా త్రికరణశుద్ధిగా అమలు పరచాల్సిందే. ఆయా రాష్ట్రాల సచివాలయాలలో విభాగాల అధిపతులుగా వ్యవహరిస్తూ ప్రభుత్వవిధానాలను అమలు పరుస్తారు.వీరికితోడుగా, అదనంగా అన్నిజిల్లాల కార్యనిర్వాహక న్యాయమూర్తులుగా ఐఎఎస్ అధికారులు జిల్లా కలెక్టర్లుగా అఖిల భారత సర్వీసుల నియమాలననుసరించి అధికార, విపక్షమనే తేడా లేకుండా, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావివ్వకుండా క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రజలను లబ్ధిదారులుగా గుర్తించి ప్రజాసంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వారికి చేరవేయాల్సిందే. పై రెండుశాఖల పనితీరుని కాలానుగుణంగా న్యాయోక్తంగా విశ్లేషిస్తూ రాజ్యాంగ నిబంధనలననుసరించి వాటికి అవసరమైన సలహాలను, సూచనలను ఇచ్చే బాధ్యతను మూడో ముఖ్యమైన మూలస్తంభమైన న్యాయ వ్యవస్థ నిర్వర్తిస్తుంది. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలుగా విడిపోకముందు దశాబ్దాలపాటు ప్రభుత్వ పాలనకు వెన్నెముకగా కొనసాగిన అనేక మంది ఐఎఎస్ అధికారులు ప్రభుత్వ పాలనకు సంబంధించి రాజ్యాంగం నిర్దేశించిన ప్రామాణిక మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా అమలుపరిచే క్రమంలో రోబోట్‌లా వ్యవహరిస్తూ అధికార, విపక్ష పార్టీలతోపాటు పత్రికలూ,ప్రసార సాధనాల గౌరవాన్ని పొందగలిగేవారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ఎనలేని శ్రద్ధ చూపిన క్రమంలో ప్రజలే అంతులేని అభిమానంతో సదరు అధికారులు పనిచేసిన ప్రాంతాలలో రాజకీయ పార్టీల నేతలను కాదని, వారి పేరుతో వీధులనూ, కాలనీలనూ, వీధి కూడళ్లలో వారిశిలా విగ్రహాలను సైతం ఏర్పాటు చేసుకుని నేటికీ గౌరవిస్తున్నారు. వారి మహోన్నత వ్యక్తిత్వాన్ని, పాలనా సామర్థ్యాన్ని, నీతి,నిజాయితీలతో కూడిన ఆదర్శవంతమైన జీవనాన్ని అధికార పార్టీలతోపాటు, విపక్ష పార్టీలు సైతం కొనియాడేవి. ఒక్కమాటలో చెప్పాలంటే రాష్ట్రంలోని విద్యాధికులైన యువతీ,యువకులు సదరు అధికారులని ఓ రోల్‌మోడల్‌గా భావిస్తూ తాము అలాంటి అధికారులుగా కొలువులను సంపాదించుకొని ప్రజల మనస్సుల్లో శాశ్వతస్థానాన్ని సంపాదించుకోవాలని కలలుగనే వారు. సుమారు ఓ పదిహేను ఇరవై సంవత్సరాల క్రితం నుండి అధికారంలో కొనసాగుతున్న రాజకీయ పార్టీల పెద్దలూ వారి కుటుంబ సభ్యులపై అనేక ఆర్థిక అవినీతికి సంబంధించిన ఆరోపణలు వెల్లువెత్తడం ప్రారంభమైంది. ప్రభుత్వ పాలనను పరోక్షంగా అనుచితంగా ప్రభావితం చేయడం ద్వారా వేల కోట్ల రూపాయలు ప్రభుత్వసంపదను పాలకులు,వారి అనుయాయులు, కుటుంబ సభ్యులు కొల్లగొడుతున్నారనీ, అందుకు కారణం అత్యున్నతస్థాయిలో సదరు పాలకులకు ఐఎఎస్ స్థాయి అధికారులు సహకరించడమేననే ఆరోపణలతో పాటు దానికి వారికి కూడా క్విడ్‌ప్రోకో లభ్యమవుతుందేమోననే పుకార్లు శికార్లు



చేస్తున్న నేపథ్యంలో అందులోని నిజానిజాలను వెలికితీయాల్సిందేనని బుద్ధిజీవులనుకుంటున్నారు. ఉదాహరణకు పొరుగు రాష్ట్రంలో బెరైటీస్ గనుల కుంభకోణంతోపాటు ఇతర అనేక కుంభకోణాలలో పీకల్దాకా మునిగిన ఆనాటి ప్రభుత్వాధినేత కుటుంబ సభ్యులు,ముఖ్య అనుచరులతోపాటు ప్రభుత్వంలో ముఖ్య కార్యదర్శిస్థాయి మహిళా ఐఎఎస్ అధికారి సైతం జైలు పాలవడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిభజన జరిగి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఏర్పాటు జరిగిన తర్వాత గత పదిసంవత్సరాలలో రెండు రాష్ట్రాలలో అత్యున్నతస్థాయి ఐఎఎస్ అధికారులు అధికారంలో ఉన్న రాజకీయపార్టీలకు తొత్తులుగా మారి పాలనా నిబంధనలకు మసిబూసి మారేడుకాయ చేస్తూ అధికార పార్టీల నేతలకూ వారి కుటుంబ సభ్యులకూ వందల, వేల కోట్ల రూపాయల లబ్ధిని చూకూరుస్తూ అందులో తమ వాటా తాము వెనకేసుకుంటున్నారంటూ ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. వీరి ఆరోపణలు నిజమేనేమోననే విధంగా ఒక ఐఎఎస్ అధికారి బహిరంగంగా ప్రభుత్వాధినేతకు పాదాభివందనం చేయడంతోపాటు స్వచ్ఛంద పదవీ విరమణ చేసి నేరుగా అధికారంలో ఉన్న రాజకీయపార్టీలో చేరిచట్టసభలో స్థానాన్ని కానుకగా పొందడం గమనార్హం.దానికితోడు పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో కొనసాగిన ప్రభుత్వాధినేతకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు మరికొంత మంది ఐఎయస్‌లు అఖిల భారత సర్వీసుల మార్గదర్శకాలను తోసిరాజంటూ సైతం తోడుగా కొనసాగడం ద్వారా అనేక ఆర్థిక అవకతవకలకు వాహకాలుగా మారినారంటూ ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఆరు మాసాల క్రితం రాష్ట్రంలో అధికార మార్పిడి జరగగానే గత పదేళ్లకాలంలో పాలకులతో సాన్నిహిత్యాన్ని కొనసాగించిన ఐఎయస్‌లను కీలక శాఖల నుండి బదలీ చేయడం తెలిసినదే. మరోవైపు నిన్నటికి నిన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత గతప్రభుత్వం తొత్తులుగా వ్యవహరించినారనే నెపంతో ఓ మహిళా ఐఎయస్ అధికారితోపాటు మరో ఇద్దరు సీనియర్ ఐఎయస్ అధికారులకు రాష్ట్రముఖ్యమంత్రి కనీసం ప్రొటోకాల్ ప్రకారం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకుండా బదలీల్లో భాగంగా వారిని జిఎడికి రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాలనివ్వడాన్ని గమనించినప్పుడు అది వారు చేజేతులా చేసుకున్న స్వయంకృతాపరాధపు ఫలితమేనంటూ ఐఎయస్ ఆఫీసర్లలో ఓవర్గం లోలోపల మదనపడుతోంది. రాజ్యాంగ రీత్యా ఓ విభాగానికి లేదా ఓజిల్లాకు మకుటం లేని మహారాజులా వెలగాల్సిన సదరు అధికారులకు ఈ పరిస్థితి రావడం దురదృష్టకరమే. చట్టసభల కూర్పుమారుతోంది. ఒకప్పుడు స్వాతంత్య్ర సమరయోధులు, విద్యావంతులు, సమాజ సేవకులు కొలువుతీరిన చట్టసభల్లో నేడు కోటీశ్వరులు, నేరచరిత్ర కలిగినవారే చట్టసభల్లో మెజారిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. పార్టీ మార్పిడిలను ప్రోత్సహించడం ద్వారా అధికార పక్షం ప్రతిపక్షాన్ని నిర్వీర్యంగా మారుస్తోంది. చట్టసభల్లో చర్చలకు ఆస్కారమే లేకుండాపోతుంది. చట్టాల రూపకల్పనలోనే సమస్యలెదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో సదరుచట్టాలను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా అమలుపరచాల్సిన బాధ్యతను నిర్వర్తించాలి. బ్యూరోక్రసీ అఖిల భారత సర్వీసుల మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా అమలుపరుస్తూ తమ విధినిర్వహణను కొనసాగించే క్రమంలో అధికారంలోకి వచ్చినవారు శాశ్వతం కాదు. చట్టసభే శాశ్వతమనే సత్యాన్ని గుర్తించివ్యవహరించాలి. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, అభివృద్ధికోసం రూపొందించే అన్నిపథకాలను నిష్పక్షపాతంగా అమలు చేసే క్రమంలో ఎలాంటిరాజకీయ ఒత్తిళ్లకుతావివ్వకుండా రాజ్యాంగనిబంధనలకే జవాబుదారీగా వ్యవహరించాలి.ఈ నేపథ్యంలో ఐఎయస్ హోదాకున్న గుర్తింపును, గౌరవాన్ని కాపాడుతూ రాజ్యాంగ నిబంధనలే తమ పంచ ప్రాణాలుగా తమ దైనందిన వృత్తిపరమైన జీవితాలను కొనసాగించాలి. వేల కోట్ల రూపాయల నిధుల కేటాయింపులో ఆయా ప్రాంతాల, ప్రజల వెనుకబాటు తనమే ప్రాతిపదికగా నిర్ణయాలు తీసుకునే క్రమంలోగాని, సదరు నిధులను లాభానుభోక్తులకు పంపిణీ చేసే క్రమంలో కానీ,ఆ నిధులన్నీ ప్రజలవే, తాము వాటికి కేవలం ధర్మకర్తలమనే నిజాన్ని మరిచిపోరాదు. పాలకపక్షాలే కార్యనిర్వాహక వ్యవస్థలోని అత్యున్నతస్థాయి బ్యూరోక్రట్ల తోడ్పాటుతో వేలకోట్ల రూపాయల కుంభకోణాలకు ఊపిరులూదుతున్నాయంటూ ప్రతిపక్షపార్టీలు గగ్గోలు పెడుతుండడం బహిరంగ రహస్యమే. అయితే సదరు ప్రతిపక్ష పార్టీలే తిరిగి మళ్లీ ఐదేళ్ల తర్వాత అధికారంలోకివచ్చిన తర్వాత ఈ గగ్గోలే పునరావృతమవుతుంది. రెండు సందర్భాల్లో పాలకులు బాగానే ఉంటారు. బలయ్యేది మాత్రం కార్యనిర్వాహక వ్యవస్థలో అత్యున్నతస్థాయిలో వివిధ విభాగాల అధిపతులుగా కొనసాగుతున్న బ్యూరోక్రట్లు మాత్రమే. ఈ కఠోరసత్యాన్ని పరిగణనలోకి తీసుకుంటూ బ్యూరోక్రట్లు నిబంధనలకు బద్ధులై నిజాయితీతో,నిబద్ధతతో విధి నిర్వహణను కొనసాగిస్తూ నిజమైన ప్రజాసేవలకులుగా ఉండాలి. ●

# స్కిల్ డెవలప్‌మెంటే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం

అంబీర్ శ్రీకాంత్

ఉద్యోగ ఉపాధి కల్పన అనేది రాజకీయ నినాదంగా ఉండిపోతున్నది. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు అందని ద్రాక్షగానే దాదాపుగా ఉంటున్నాయి. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లేకపోవడంతో రాజకీయ పార్టీలు కుల ప్రాతిపదికన రిజర్వేషన్ కోటాలకోసం ప్రజల మధ్య పోటీని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి ఉద్యోగాల విషయంలో నిరుద్యోగ యువత తమలో తాము పోట్లాడుకునేలా చేస్తున్నారు. సమస్య మూలాన్ని తొలగించకుండా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం సాధ్యంకాదు. ప్రైవేట్ ఉద్యోగ,ఉపాధి కల్పన విషయం ప్రభుత్వాలు చొరవ చూపిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఎంప్లాయిమెంట్ అయితే జనరేట్ కావడం లేదు. దీనికి ప్రధాన కారణం నైపుణ్యాలోపాలే. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతీ యువకులలో ఇండస్ట్రీకి సరిపోయే స్థాయిలో స్కిల్స్ లేకపోవడం. దీనికి ప్రభుత్వాలు తమవంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంటుంది. ఎపిలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ నైపుణ్య గణన చేపడుతున్నట్లు ప్రకటించింది. అది ఆహ్వానించదగిన విషయం. ఎందుకంటే యువతలో ఏ మేరకు ఏయే విషయాల్లో స్కిల్స్ ఉన్నాయి. అనే విషయాలు తెలుసుకున్నట్లయితే వారికిఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. ఏ మేరకు వారిని ట్రెయిన్ చేయొచ్చు అనేది తెలుతుంది.ఫలితంగా ఉపాధికల్పనకు కొంత మేరకైనా అడుగులు పడతాయి.'విద్యార్థుల ఎగుమతి, నిరుద్యోగుల దిగుమతి చేయగల చదువుల రేవులు యూనివర్సిటీలు అని ఒక కవిఏనాడో చెప్పారు. అది అక్షరసత్యంగా నిరూపితమవుతూనే ఉంది. దేశంలో నిరుద్యోగ సమస్య అత్యంత తీవ్రంగా ఉంది. ప్రతి ఒక్కరూ తమకు మంచి వేతనంతో కూడిన సురక్షితమైన ఉద్యోగాలు కావాలని కోరుకుంటున్నారు. కానీ అందుకు తమవద్ద కావలసిన నైపుణ్యం ఉందా? అనే ప్రశ్నను తమకు తాము వేసుకోలేకపోతున్నారు. పైగా చక్కటి సాలరీతో కూడిన ఉద్యోగాలు లేవని అంటున్నారు. భారతీయ జనాభాలో మూడింట రెండొంతుల మంది పనిచేసే వయస్సులోఉన్నారు.వారికి వేతనంతో కూడిన పని దొరకక వారి శక్తి పూర్తిగా వృథా అవుతోందని ఓ సర్వేలోతేలింది. ఫలితంగా వారు ఆర్థికవ్యవస్థలో భాగం కాలేకపోతున్నారు. యువతకు నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది.యేటా దాదాపు 50లక్షల మంది యువత శ్రామిక శక్తిలో చేరుతున్నారు. కానీ వారిలో చాలామందికి వేతనంతో కూడిన పనిదొరకడం లేదు.తాజా సర్వేప్రకారం దేశంలో 15-29 యేళ్ల మధ్యఉన్న ప్రతి ఆరుగురిలో ఒక నిరుద్యోగులుగా ఉన్నారు.నిరుద్యోగులందరిలో సెకండరీ పాఠశాలపూర్తి చేసిన యువత నిష్పత్తి 2000లో 54 శాతం ఉండగా, అది 2022 నాటికి 66 శాతానికి పెరిగింది. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వం క్లరికల్ ఉద్యోగాల్లో కొన్ని వందల ఖాళీలను భర్తీ చేయాలని యోచిస్తున్నట్లు ప్రకటించగానే వేలాది మంది గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు, పిహెచ్‌డి చేసిన వాళ్లు కూడా అప్లయ్ చేసుకుంటున్నారు. మరోవైపున లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపరేషన్ అవుతూనే వృథాగా ఏళ్లు గడుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే యేటా ఉద్యోగాల సృష్టి కంటే తగ్గుతున్నవే ఎక్కువ. ●

# తెలంగాణలో రంగులు మారుతున్న రాజకీయం



డాక్టర్ తిరునాహరి శేషు

రాజకీయాలు పదవులంటే బాధ్యత సేవా అనే దృక్పథం నుండి అవకాశం అధికారం అనే భావనగా నాయకులు వ్యవహారశైలి మారిపోయింది. రాష్ట్రం, పార్టీ అనే తేడా లేకుండా నాయకులు ఎక్కడ అధికారం, అవకాశాలుంటే అక్కడికి మారిపోవడం కండువాలు పార్టీలు మార్చడం సర్వసాధారణమైపోయింది. ఒకనాడు సిద్ధాంతాలు, భావజాల ప్రాతిపదికన పార్టీలు నాయకులు రాజకీయాలు చేస్తే నేడు మాత్రం అధికారం అవకాశాల కోసమే రాజకీయాలు చేస్తున్నట్లుగా కనిపిస్తుంది. పార్టీ ఫిరాయింపులు రాత్రికిరాత్రే కండువాలు మార్చడం పతనమైపోతున్న రాజకీయ విలువలకు అద్దంపడుతుంది. తెలుగు రాష్ట్రాల్లో రాష్ట్రవిభజన తరువాత పార్టీలు మారేసంస్కృతి ఫిరాయింపులు మరింత పెరిగినట్లుగా కనిపిస్తుంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఫిరాయింపుల సంస్కృతి పెద్దఎత్తున పెరిగిపోయిందనే చెప్పాలి. 2014శాసనసభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, తెలుగుదేశం,వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ, బహుజన సమాజ్ పార్టీ, సిపిఐల నుండి దరిదాపు 29 మంది శాసనసభ్యులు అధికార పార్టీలోకి ఫిరాయించారు. అలాగే 2018లో రెండో పర్యాయం జరిగిన శాసనసభ ఎన్నికల తర్వాత కూడా కాంగ్రెస్ నుండి 13మంది శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ నుండి గెలిచిన ఇద్దరు శాసనసభ్యులు పార్టీ ఫిరాయించారు. ఈ దశాబ్దకాలంలో ఒక్క కాంగ్రెస్ పార్టీనుండే 23 మంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయించడం వలన రెండు పర్యాయాలు కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ అధికార బిఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీలో విలీనం అయిపోవటమే కాదు 2018 తర్వాత కాంగ్రెస్ పార్టీ శాసనసభలో ప్రతిపక్ష హోదాని కూడాకోల్పోయింది. గత పదిసంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎంఐఎంపార్టీ నుండిబిజెపి నుండి గెలిచిన శాసనసభ్యులు మాత్రమే పార్టీ ఫిరాయింపులకు పాల్పడలేదు అనే విషయాన్ని కూడా గమనించాలి. తెలంగాణ రాష్ట్రంలో పార్టీఫిరాయింపులే కాదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కూడా కేటాయించి ఫిరాయింపులను తారాస్థాయికి తీసుకెళ్లారనే చెప్పాలి. పార్టీ ఫిరాయింపులు ఒక్క తెలంగాణరాష్ట్రంలోనే కాదు ఆంధ్రప్రదేశ్ పాండిచ్చేరి లాంటి రాష్ట్రాలలో కూడా ఫిరాయింపులు జరిగాయి.అలాగే శాసనసభ్యుల ఫిరాయింపువలన కర్ణాటక, మహారాష్ట్ర, బీహార్ లాంటిరాష్ట్రాలలో ప్రభుత్వాలే పడిపోయిన సందర్భాన్ని చూసాం. ఒక దశాబ్దం పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అప్రతిహతంగా పాలించిన బిఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాజకీయంగా గడ్డుపరిస్థితినే ఎదుర్కొంటుంది. శాసనసభ ఎన్నికలలో ఓటమి,లోక్‌సభ ఎన్నికలలో ఒక్కస్థానాన్ని కూడా గెలవలేకపోవడం, చేజారిపోతున్న క్యాడర్, పార్టీ ఫిరాయిస్తున్న ఎమ్మెల్యేలు, పార్టీ ఫిరాయించడానికి సిద్ధంగా ఉన్న ఎమ్మెల్సీలతో బిఆర్ఎస్ పార్టీ ఒకరకంగా అయోమయ స్థితిలో ఉందనేచెప్పాలి. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెద్దఎత్తున ఇతర పార్టీల నుండి వలసలను ప్రోత్సహించిన నేపథ్యంలో నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష అన్న తరహాలో అధికారంకోల్పోయిన తరువాత కారు దిగుతున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుంది. ఇప్పటికే ఐదుగురు శాసనసభ్యులు కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మరొక 20మంది శాసనసభ్యులు కూడా కారు దిగడానికి సిద్ధంగా ఉన్నారనే వార్తలు వస్తున్నాయి. 25మంది శాసనసభ్యులు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోతేపార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంనుండి అనర్హతవేటు పడకుండా తప్పించుకోవడమే కాదు బిఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీని అధికారికంగా కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీలో విలీనం చేయడానికి అవకాశం దొరుకుతుంది. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంచి అవకాశాలు పొందిన మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి మాజీ శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి లాంటి వాళ్లే పార్టీ మారితే మిగతా శాసనసభ్యులు పార్టీమారకుండా ఎలా ఉండగలుగుతారనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. శాసనసభ లోక్‌సభ ఎన్నికలలో వరుస ఓటమి తర్వాత బిఆర్ఎస్‌పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలాగా మారిపోయింది. శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ 37శాతం ఓట్లను సాధిస్తే లోక్‌సభ ఎన్నికల నాటికి బిఆర్ఎస్ ఓట్లు 17 శాతానికి పడిపోయింది. ఒకవైపు బిఆర్ఎస్ ఓట్లని బిజెపి ఎగరేసుకపోతుంటే మరొకవైపు బిఆర్ఎస్ శాసనసభ్యులను కాంగ్రెస్‌పార్టీ తన్నుకుపోతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీ పరిస్థితి మరింత దయనీయంగా మారే అవకాశం లేకపోలేదు.గత స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని పార్టీగా ఎదిగింది.కానీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి రెండు జాతీయపార్టీలమధ్యలో బిఆర్ఎస్ నలిగిపోయే అవకాశాలే కనిపిస్తున్నాయి. శాసనసభలో ప్రభుత్వ బలాన్నిపెంచడం, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచడానికి కాంగ్రెస్‌ద్విముఖ రాజకీయ వ్యూహాన్ని అమలుచేయడంలో భాగంగానే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటుంది. అనూహ్యంగా ఎనిమిదిమంది శాసనసభ్యుల బలంఉన్న బిజెపి కూడా కాంగ్రెస్ పార్టీతో సమానంగా లోక్‌సభ స్థానాలలో గెలవటం కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఆలోచనలో పడవేసింది.కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ బలహీనపడాలి. కానీ బిజెపి బలం పుంజుకోకూడదనేది కాంగ్రెస్‌పార్టీ రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. కాబట్టి బిజెపి బలంగా ఎదుగుతున్న ఉత్తర తెలంగాణలోనూ, కాంగ్రెస్‌పార్టీ బలహీనంగా ఉన్నగ్రేటర్ హైదరాబాద్‌లోనూ హైదరాబాద్ శివారు ప్రాంతాలలోనూ వలసలను ప్రోత్సహిస్తున్నట్లుగా కనిపిస్తుంది.గత రెండు శాసనసభలలో కాంగ్రెస్‌పార్టీకి ఎదురైన అవమానానికి బదులు తీర్చుకోవడంతోపాటు బిఆర్ఎస్ శ్రేణులు బిజెపివైపునకు మళ్లకుండా వలసలను కాంగ్రెస్‌పార్టీ ప్రోత్సహిస్తున్నట్లుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వలసలతో పార్టీల బలం పెంచుకోవాలనే ఎత్తుగడని సందర్భంగా సక్సెస్‌కాకపోవచ్చు.గత పదిసంవత్సరాలలో 41మంది శాసనసభ్యులను చేర్చుకున్న బిఆర్ఎస్‌పార్టీ ఇటీవల జరిగినశాసనసభ ఎన్నికలలో ఎందుకు ఓడిపోయింది. రెండు పర్యాయాలు కాంగ్రెస్ లెజిస్లేటివ్‌పార్టీ అప్పటి అధికారపార్టీలో విలీనమై బలహీన పడినా తిరిగి ఎలాపుంజుకొని గెలవగలిగింది.కాబట్టి వలసల ద్వారా తాత్కాలికంగా రాజకీయ ప్రయోజనాలు నెరవేరినా పార్టీలు ప్రభుత్వాలు బలపడాలంటే ప్రజలకు మంచిపాలన అందించాలి. ప్రజలఅభిప్రాయాలు ఆకాంక్షల మేరకు అవినీతిరహిత పారదర్శకమైన పాలన అందించాలి.ఇటీవల శాసనసభఎన్నికలు జరిగిన ఆంధ్రప్రదేశ్‌లో, ఒడిశాలో, తెలంగాణలో, కర్ణాటకలో, రాజస్థాన్‌లో,చత్తీస్‌గఢ్‌లో ప్రజలఅంచనాల మేరకు ప్రభుత్వాలు పనిచేయకపోవడం వలన ఆయారాష్ట్రాలలో అధికార పార్టీలు ఓటమిపాలయ్యాయి.పాలనను, ప్రజలను గాలికివదిలేసి రాజకీయాలలో మునిగితేలితే ఆపార్టీలు ప్రభుత్వాలుకూడా ప్రజలనుండి వ్యతిరేకత ఎదుర్కొకతప్పదు. ●

# బెంగాల్‌లో జెసిబి న్యాయం!

## నడివీధిలో మహిళ, పురుషుడిని ఈడ్చికొట్టిన ఎమ్మెల్యే అనుచరుడు



**చోప్రా(బెంగాల్), జూన్ 30:** పశ్చిమబెంగాల్‌గ్రామీణప్రాంతంలో ఆటవికరాజ్యం ఇంకా నడుస్తోంది. తప్పులుచేసినా, దాదులు ఘర్షణలకు దిగినా ఎమ్మెల్యే అనుచరులు వచ్చేస్తారు. పట్టాలు పోలీసులు అవసరం లేదు. నడివీధిలోపెట్టి ఆటవికంగా తప్పులుచేసిన వారిని చితక బాదేస్తారు. ప్రస్తుతం ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని చోప్రాలో ఇదే జరిగింది. ఎమ్మెల్యే అనుచరుడిగా చెపుతున్న తాజేముల్ అనే నేత ఒకమహిళ, ఒక పురుషుడిని పట్టుకుని వచ్చి వీధిలో పడేసారు. అమహిళను రోడ్డుపై పడేసి సన్నగా ఉన్న జూక లాంటి కర్రలతో వాదేవదే కొట్టాడు. ఆ తర్వాత ఆ యువకుడిపైకి వెళ్లి అతడిని కూడా కిందపడేసి వదేవదే కొట్టారు. ఆక్రమంలోనే ఒక మహిళ వచ్చి అతడిని అడ్డుకుని ఇక చాలు అని చెప్పడం మళ్లీ ఆ యువతిపైకి వెళ్లి కాలుతో తన్నడం, జుట్టుపట్టి ఈడ్చి కిందపడేసి మళ్లీ కొడుతున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఇదంతా చుట్టూ మూగిన గుంపు ప్రజలు చూస్తున్నారే కానీ ఎవ్వరూ నిలువరించకపోవడం విచిత్రం. ఎక్కడికక్కడ తక్షణ న్యాయం అమలుపేరిట ఆటవిక న్యాయం అమలుచేస్తున్నారని బిజెపినేత అమిత్ మాలవీయ ఆరోపించారు. టిఎంసి ఆధ్వర్యంలోని బెంగాల్‌లో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో ఈ విడియో చెపుతోందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపి మహ్మద్ సలీమ్ మాట్లాడుతూ ఇది కంగారూ కోర్టు అని వెనువెంటనే విచారించడం శిక్షలు కూడా అమలయిపోతాయని ఈ తాజేముల్‌ను ఆప్రాంతంలో జెసిబి అని కూడా పిలుస్తారని పేర్కొన్నారు. అంటే బుల్‌డోజర్ న్యాయం అని అక్కడి ప్రజలు ఈతడిని విశ్వసిస్తారని సిపిఎం ఎంపి పేర్కొన్నారు. ఈ విడియో తీసిన వ్యక్తిని ఇంటినుంచి గెంటేసారని, ఇపుడు బెంగాల్‌లో నడుస్తున్న రాజ్యం ఇదేనని అన్నారు. తాజేముల్ స్థానిక వామపక్ష నేత హత్యకేసులో నిందితుడని ఎంపి అన్నారు. బెంగాల్‌లో తృణమూల్, బిజెపి రెండూ దొందూ దొందేనని బెంగాల్‌లో సువేందు మోడల్ నడుస్తోందన్నారు. హత్యలు భారీస్థాయిలో ఉన్నాయని, ఆటవిక న్యాయం నడుస్తోందని ఆయన విమర్శించారు.

# నీట్ లీకేజిపై పట్టుబడుతున్న ప్రతిపక్షాలు

## నేటి నుంచి మళ్లీ పార్లమెంటు సమావేశాలు



**న్యూఢిల్లీ,జూన్ 30:** పార్లమెంటు స్వల్పకాల సమావేశాలు సోమవారం నుంచి మళ్లీప్రారంభం అవుతున్నాయి.సభలో బలమైన ప్రతిపక్షం ఉండటం ఎన్డీయే సర్కారుకు తలనొప్పిగా మారనున్నది. నీట్‌పేపర్ లీకేజీ, అగ్నిపథ్‌లో మార్పులు, నిరుద్యోగం తదితర అంశాలపై సభల్లో చర్చలు జరపాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. సభ ప్రారంభం కాగానే తొలుత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్ చర్చను ప్రారంభిస్తారు.తర్వాత మరో సభ్యులు బాన్సూరి స్వరాజ్ తీర్మానాన్ని బలపరుస్తారు. రాజ్యసభలో ఇదే అంశంపై చర్చకు 21 గంటలు కేటాయించారు. లోక్‌సభలో చర్చకు 16 గంటల సమయం కేటాయించగా మంగళవారం ప్రధాని మోడీ రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై ప్రసంగిస్తారు. ఇదిలా ఉంటే నీట్‌పేపర్ లీకేజీలపై పార్లమెంటు ఉభయసభల్లో చర్చ జరిగే అవకాశం ఉంది. మే 5న ఎన్టీయే నిర్వహించిన నీట్ యుజి పరీక్షకు దాదాపు 24 లక్షలమంది అభ్యర్థులు హాజరయ్యారు. ఫలితాలు జూన్4న ప్రకటించారు. అయితే ఈ పరీక్షల్లో 60కిపైగా అభ్యర్థులకు ఫస్ట్‌ర్యాంకొరావడంతో పేపర్ లీకేజి జరిగిందని అనుమానాలు వచ్చాయి. బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లో పేపర్ లీకేజి జరిగినట్లు నిర్ధారణ అయింది. నీట్ అంశంపై ధన్యవాద తీర్మానంలో భాగంగా సభలో చర్చ జరిగే అవకాశం ఉంది. నీట్‌పై చర్చకు ప్రతిపక్షాలు పిలుపునివ్వడంతో రాజ్యసభలో కూడా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే తోటి సభ్యులతో కలిసి వెల్ ఆఫ్ హౌస్‌లో నిరసన తెలిపారు. కాంగ్రెస్ ఎంపి ఫూలోదేవి నేతమ్ రాజ్యసభలో నినాదాలు చేస్తూ స్పృహ తప్పి పడిపోయారు. ఆమెనురామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించారు. ఈసారి ఇండియా కూటమి అభ్యర్థులు మెజార్టీ సంఖ్యలో సభలోకి వస్తుండటంతో ఈసారి ఉభయ సభల్లోను విస్తృత చర్చలకు తావిచ్చే అవకాశం ఉంది.




## అలనాటి క్లాస్‌మేట్స్ నేడు ఆర్మీ, నేవీ చీఫ్‌లు!



**న్యూఢిల్లీ,జూన్ 30:** బాల్య స్నేహితులిద్దరు దేశ రక్షణ దళాల అత్యున్నత కమాండర్లుగా మారారు. దేశంలోని ఆర్మీ, నేవీ అధిపతులే ఈ బాల్యస్నేహితులు. అడ్మిరల్ దినేష్ త్రిపాఠి భారత నౌకాదల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా లెఫ్టినెంట్‌జనరల్ ద్వివేది ఆర్మీచీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. దినేష్ త్రిపాఠి, ఉపేంద్ర ద్వివేది 1970లో మధ్యప్రదేశ్ రేవాలోని సైనిక్‌స్కూలులో కలిసి చదువుకున్నారు. నాటినుంచే వారిద్దరి మధ్య బలమైన స్నేహబంధం ఉంది. ప్రస్తుతం వారు వేరువేరు దళాలకు నాయకత్వం వహిస్తున్నప్పటికీ పరస్పరం సలహా సంప్రదింపులు జరుపుతుంటారు. రక్షణ మంత్రిత్వ శాఖ అధికారప్రతినిధి భరత్‌భూషణ్‌బాబు సోషల్‌మీడియాలో ఈ అంశంపోస్టు చేసారు. ఇద్దరుఅద్భుతమైన విద్యార్థులను మిలిటరీలో అత్యున్నత సేవలు అందించే అధికారులుగా తీర్చిదిద్దిన అరుదైన గౌరవం రేవాలోని సైనిక్ స్కూలుకు దక్కుతుందని అభినందించారు. 1964జులై 1న జన్మించిన లెఫ్టినెంట్ జనరల్ ద్వివేది 1984 డిసెంబరు 15న సైన్యంలో చేరారు. అనంతరం వివిధ కీలకపోస్టుల్లో పనిచేసారు. నార్తర్న్ ఆర్మీ కమాండర్‌గా సుదీర్ఘకాలం సేవలు అందించారు. రేవా సైనిక్ స్కూలులో వారిరోల్ నంబర్లు 931, 938 అని సంస్థ ప్రకటించింది.

# ఇరాన్ అధ్యక్ష ఎన్నికల్లో మిశ్రమ ఓటింగ్!

## ఏ ఒక్కరికీ రాని మెజార్టీ




**టెహ్రాన్,జూన్ 30:** ఇరాన్ అధ్యక్ష పదవికి జరిగిన పోలింగ్‌లోప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వలేదు. దేశచరిత్రలోనే అతితక్కువ ఓటింగ్ నమోదయిన క్రమంలో ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న సంస్కరణవాది మసూద్ పెజెష్కియాన్‌కు గానీ ఛాందసవాది సయీద్ జలీలీకి గానీ మెజార్టీ దక్కలేదు. దేశ రాజ్యాంగంప్రకారం పోల్ అయిన ఓట్లలో 50శాతంపైగా సాధించినవారే అధ్యక్షుడవుతారు. కాగా ఫైనల్‌గా జరిగినపోలింగ్‌లో అతి తక్కువగా 39.9శాతం మందే ఓటేసారు. 60శాతం మందికి పైగా ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయారు. మొత్తం 2.45 కోట్లమంది ఓటు హక్కు వినియోగించుకోగా తర్వాతరోజు వెలువడిన ఫలితాల్లో పెజెష్కియాన్‌కు 1.04 కోట్లమంది జలీలీకి 90.4లక్షలమంది ఓటు వేసినట్లు అధికారులు ప్రకటించారు. వీరితోపాటే బరిలో నిలిచిన పార్లమెంటు స్పీకర్ వమ్మద్ బాఘెర్ ఖలిబాఫ్‌కు 30.3 లక్షలోట్లు, షియా మతపెద్దమొస్తాఫాకు 2.06లక్షలోట్లు వచ్చాయి. ఫలితాలు వెలువడిన తర్వాత అధ్యక్షబరినుంచి వైదొలుగుతున్నట్లుప్రకటించిన ఖలిబాఫ్ రెండో విడతపోలింగ్‌లో తన మద్దతు జలీలీకే ఉంటుందని చెప్పారు. ఈపరిస్థితుల్లో జులై 5వ తేదీ రెండోదశ పోలింగ్ జరగనుంది. ఈపోలింగ్‌లో క్కువ మందిని తనవైపు తిప్పుకోగలిగితేనే పెజెష్కియాన్‌కు గెలిచే అవకాశాలుంటాయి. లేకుంటే సుప్రీం లీడర్ అయొతొల్లా ఖొమైనా మద్దతున్న జలీలీదే పైచేయి అవుతుందని అంచనా. ఇరాన్‌లో మరోసారి ఛాందసవాదులే అధికారంలోకి వస్తారని అంటున్నారు. నిరసన తెలపడం అనేది ప్రజల హక్కు. ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండటం ద్వారా ఇరాన్ ప్రజలు నిరసన వ్యక్తం చేసారు. అధ్యక్ష అభ్యర్థులతోపాటుప్రస్తుత వ్యవస్థను సైతం వారు తిరస్కరించారని పరిశీలకులు చెపుతున్నారు. అక్కడ వ్యవస్థల పట్ల ప్రజల్లో ఏమేరకు ఉదాసీనత నిరాశ గూడుకట్టుకునే ఉన్నాయనేందుకు ఇదే ఉదాహరణ అని వారు అంచనావేసారు.

# నైజీరియాలో ఆత్మాహుతి దాడులు

**కనో, జూన్ 30:** నైజీరియాలో వరుస ఆత్మాహుతి దాడులు చోటుచేసుకుంటున్నాయి. మూడు చోట్ల జరిగిన ఈ దాడుల్లో 18 మంది మృతిచెందగా 19 మంది తీవ్రంగా గాయపడినట్లు అంతర్జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఈశాన్య నైజీరియాలోని గ్వోజా పట్టణంలో ఒక వివాహ వేడుకలో గుర్తు తెలియని మహిళ ఆత్మాహుతి దాడికి పాల్పడింది. అదే పట్టణంలో మరో మహిళ ఓ ఆసుపత్రిలో ఆత్మాహుతి దాడి చేసింది. వివాహ వేడుకలో మృతిచెందినవారి అంత్యక్రియల కార్యక్రమంలో మరో దాడిచోటు చేసుకుంది. ఈ మూడు ఆత్మాహుతి దాడుల్లో ఇప్పటివరకూ 18 మంది మృతిచెందగా 42 మంది గాయపడినట్లు బోర్నో రాష్ట్ర ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ అధికారులు తెలిపారు. మృతిచెందిన 18 మందిలో చిన్నారులు, మహిళలు, గర్భిణీలు కూడా ఉన్నట్లు తెలిపారు. 2014లో ఉత్తర బోర్నో ప్రాంతంలో ఉన్న గ్వోజా పట్టణాన్ని బోకోహరామ్ తీవ్రవాదులు స్వాధీనంచేసుకున్నారు. కెనడియన్ ఆర్మీసాయంతో నైజీరియన్ సైన్యం ఆపట్టణాన్ని తిరిగి 2015లో స్వాధీనంచేసుకుంది. అప్పటినుంచి ఆ పట్టణానికి సమీపంలోని కొండలనుంచి హరామ్ మిలిటెంట్లు దాడులకు తెగబడు తున్నారు. ఇప్పటివరకూ దాడుల్లో 40 వేల మంది చనిపోగా 20 లక్షలమంది వరకూ నిరాశ్రయులయ్యారు.

# హిందూ ఓటుబ్యాంకుపై బ్రిటన్ పార్టీల గురి

## స్వామినారాయణ్ మందిరాల్లో కన్సర్వేటివ్స్, లేబర్‌పార్టీ నేతలు



**లండన్, జూన్ 30:** బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. పోలింగ్‌కు ముందు చివరి వీకెండ్‌కావడంతో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు విస్తృత ప్రచారంలో మునిగిపోయారు. ఈ క్రమంలో అక్కడ హిందూ ఓటర్లపై ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి పెట్టాయి. ఇందులోభాగంగా కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడు ప్రధాని రిషిసునక్, లేబర్‌పార్టీనేత కీర్ స్టార్మర్‌లు అక్కడ హిందూ దేవాలయాలు సందర్శించి తమ విధానాలతో ఆ వర్గం ఆకర్షించే ప్రయత్నంచేస్తున్నారు. జులై4న బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో లండన్‌లో ఉన్న శ్రీ స్వామి నారాయణ్ ఆలయాన్ని సందర్శించిన సునాక్ దంపతులు ప్రత్యేక పూజలు చేసారు. సునాక్ మాట్లాడుతూ టి20లో ప్రపంచకప్‌లో భారత్ విజయం మొదలు హిందూమతంపై విశ్వాసం వరకూ అనేక విషయాలు ప్రస్తావించారు. తానూ హిందువునేనని ఆ మతంనుంచి ఎంతో స్ఫూర్తి పొందానని అన్నారు. బ్రిటన్ పార్లమెంటు సభ్యుడిగా భగవద్గీతపై ప్రమాణంచేయడం ఎంతో గర్వంగా ఉంటుందన్నారు. హిందువులు గర్వించేలా విధానాలను కొనసాగిస్తానని ప్రవాసభారతీయులకు హామీ ఇచ్చేందుకు యత్నించారు. మరోవైపు లేబర్‌పార్టీ నాయకుడు కీర్ స్టార్మర్ కూడా కింగ్స్ బరిలో ఉన్న మరో స్వామినారాయణ్ ఆలయం సందర్శించారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూనే హిందూ ఆలయాల రక్షణ ఈ వర్గంపై దాడులను ధీటుగా ఎదుర్కొనే చర్యలు తమ మేనిఫెస్టోలో ఉన్నాయన్నారు. 2021 గణాంకాలప్రకారం బ్రిటన్‌లో సుమారు 10లక్షలమంది హిందువులున్నారు.వీరిలో ఓటర్ల సంఖ్యకూడా ఎక్కువే. దీనితో ఈ వర్గం ఓట్లు ఆకర్షించేందుకు హిందూ మేనిఫెస్టో పేరుతో ప్రధానపార్టీలుముందుకు పోతన్నాయి. మరోవైపు తాజా ఎన్నికల్లో రిషిసునక్ కాస్త వెన కబడినట్లు పలు సర్వేలు చెపుతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రవాస భారతీయుల ఓట్లవైపు ఇరువర్గాలు భారీ స్థాయిలో ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి.

# మాజీ గవర్నర్ తమిళిసైకి జాతీయ పదవి!



**చెన్నై,జూన్ 30:** బిజెపి అధిష్టానం ఆదేశాలను శిరసావహించి రెండురాష్ట్రాల గవర్నర్‌పదవిని వదలుకుని లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసిన మాజీ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌కు జాతీయస్థాయి పదవి రానుంది. ప్రస్తుతం కేంద్రంలో మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మునుపటిలా స్వీయ మెజార్టీతో కాకుండా మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వం నడపాల్సి వచ్చినందుకుగల కారణాలపై బిజెపి హైకమాండ్ ఇప్పటికే సమీక్ష మొదలుపెట్టింది. ముఖ్యంగా తమిళనాట పార్టీ ఘోర పరాజయానికి గల కారణాలపై కూడా చర్చలు జరుపుతోంది. ఈ నేపథ్యంలో బిజెపి తక్కువ సీట్లలో గెలిచినరాష్ట్రాలు, ఘోరపరాజయం చూసిన రాష్ట్రాలకు సంబంధించి పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జిలను మార్చేందుకు వ్యూహరచనలు చేస్తున్నారు. ఈక్రమంలో రెండురోజులకుముందు తమిళిసై ఢిల్లీ వెళ్లి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మర్యాదపూర్వకంగా కలవడం కలకలం సృష్టించింది. తమిళిసైకి జాతీయ స్థాయి పదవి నిచ్చే విషయంగా అమిత్‌షా ఆమెతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీ వ్యవహారాల్లో ముమ్మరంగా పాల్గొంటున్న తమిళిసై జాతీయస్థాయి పార్టీ పదవికోసం పావులు కదుపుతున్నట్లు చెపుతున్నారు. అయితే అధిష్టానం తమిళిసైకి పార్టీపరంగా జాతీయ స్థాయి పదవిని ఇస్తుందా కేంద్ర ప్రభుత్వ అధికారంలోని నామినేటెడ్ పోస్టుఏదైనా ఇస్తుందా అనేదే ప్రస్తుతం సస్పెన్స్‌గా మారింది.

# పూరీ జగన్నాథుడి రథయాత్రకు 315 ప్రత్యేక రైళ్లు



**న్యూఢిల్లీ, జూన్ 30:** పూరీ జగన్నాథుడి విశ్వప్రసిద్ధ రథయాత్ర మహోత్సవాలు జులై 6 నుంచి 19 వరకు జరగనున్నాయి. లక్షలాది మంది ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 315 ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి, డిప్యూటీ సిఎంలు కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రభాతి పరిడలకు రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ సమాచారమిచ్చారు. ఒడిశాలో అన్ని ప్రధాన పట్టణాల మీదుగా రైళ్లు నడిచేలా అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. బాదం పహాడ్, రూర్కెలా, బాలేశ్వర్, సోనేపుర్, దస్‌పల్లా, జునాగఢ్‌రోడ్, సంబల్‌పుర్, కేందుజుహర్‌గఢ్, పారాదీప్, భద్రక్, అనుగుల్, గుణుపుర్ నుంచి ప్రత్యేక రైళ్లు ప్రారంభమవుతాయని ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. సంధ్యా దర్శన్, బహుదాయాత్రకు వచ్చే భక్తుల కోసం కూడా ప్రత్యేక రైళ్లను నడిపేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొంది.
దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి కూడా కొన్ని ప్రత్యేక రైళ్లను నడిపే అవకాశం ఉంది. అయితే, ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. వేడుకలు కొనసాగినన్నాళ్లు భక్తులతో పూరీ రైల్వేస్టేషన్ రద్దీగా మారే అవకాశమున్న నేపథ్యంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ ఫకువాల్ తెలిపారు. రైల్వే శాఖ తరఫున సుమారు 15 వేల మంది భక్తులకు ఆశ్రయం కల్పించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆనవాయితీ ప్రకారం జగన్నాథుడు సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి గుండిచా మందిరానికి మూడు వేర్వేరు రథాల్లో చేరుకుంటారు. ఆషాఢ శుక్ల పక్షమి హరిశయన ఏకాదశి రోజున నిర్వహించే అపురూప ఘట్టం కోసం లక్షలాది మంది ఎదురు చూస్తుంటారు. ఆ రోజుల పెద్ద మొత్తంలో రైళ్లు నడపాలని అధికారులు భావిస్తున్నారు.

## నా మరణానంతరం 'గేట్స్'కు విరాళాలు ఉండవు

### ప్రపంచ కుబేరుడు వారెన్ బఫెట్



**వాషింగ్టన్, జూన్ 30:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన వారెన్ బఫెట్ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌కు పెద్ద మొత్తంలో విరాళాలు ఇస్తూ వస్తున్నారు. ఇటీవల కూడా రూ. కోట్ల విలువైన షేర్లను కేటాయించారు. అయితే, తాను చనిపోయిన తర్వాత ఆ విరాళాలు ఉండవని చెప్పారు. వాటిని తన ముగ్గురు కుమారులు నిర్వహిస్తారని, ఇందుకు సంబంధించి వీలునామాలో మార్పులు చేసినట్లు తాజా నివేదిక వెల్లడించింది. 'నా మరణం తర్వాత బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌కు డబ్బులు రావు. నా పిల్లలకు వీటిని నిర్వహించగల సామర్థ్యం ఉందని విశ్వసిస్తున్నా' అని వారెన్ బఫెట్ తన వీలునామాలో పేర్కొన్నారు. ఇప్పటికే వారు వేర్వేరు దాతృత్వ సంస్థలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తన మరణానంతరం ఆ వారసత్వాన్ని కొనసాగిస్తారని అన్నారు.
సంపదలో 99శాతం తన కుటుంబానికి చెందిన నాలుగు దాతృత్వ సంస్థలతోపాటు బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌కు కేటాయించినట్లు బఫెట్ గతంలో వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలను వీలునామాలో పేర్కొన్నారు. అయితే, వీలునామాను ఇప్పటికే పలుమార్లు సవరించిన ఆయన.. తన మరణానంతరం గేట్స్ ఫౌండేషన్‌కు వాటిని నిలిపివేయనున్న విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో బఫెట్ పేర్కొన్నారు. ప్రస్తుతానికి మాత్రం బిల్‌గేట్స్ సంస్థకు విరాళాలు కొనసాగుతాయన్నారు. బెర్క్‌షైర్ హాత్‌వే అధినేత వారెన్ బఫెట్ సంపద విలువ సుమారు 130 బిలియన్ డాలర్లుగా ఉంది.

# అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎంవిఎ కూటమి సంయుక్తపోటీ!



**పూణె, జూన్ 30:** మహారాష్ట్ర అసెంబ్లీకి వచ్చే అక్టోబరులో ఎన్నికలు జరగనున్నందున అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఎంవిఎ కూటమిగా ఏర్పడి పోటీచేస్తుందని నేతలుప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ, శివసేనథాకరేపార్టీ, ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీలు సంయుక్తంగా కలిసి పోటీచేస్తామని ప్రకటించారు. పవార్ కూడా అదే రీతిలో స్పందిస్తూ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో చిన్నపార్టీల శ్రేయస్సును పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతో ఉందని, 2024 లోక్‌సభ ఎన్నికల్లోప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారని అసెంబ్లీలోకూడా ప్రజాప్రయోజనాలు పరిరక్షించేందుకు ఎంవిఎ కూటమి మళ్లీ పోటీచేస్తుందని ప్రకటించారు. గతంలో 2019 నవంబరునుంచి 2022 జూన వరకూ ఎంవిఎ కూటమి పార్టీప్రభుత్వం ఏర్పాటుచేసింది. తదనంతరం ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోజరిగిన తిరుగుబాటుతో బిజెపి షిండే వర్గం కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. రాష్ట్రంలో మార్పు అనివార్యం అని అందుకు ప్రతిపక్షాలు ఆబాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని పవార్ అన్నారు. మహాభారతంలో అర్జునుడు ఒకచేపను ఎలా గురిపెట్టాడో ఇపుడు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపైనే మాకళ్లన్నీ గురిపెట్టి ఉన్నాయని అన్నారు. థాకరే మాట్లాడుతూ సీట్ల వాటాలు ఇవన్నీ కూడా సమీపించేకొద్దీచర్చలు జరుగుతాయన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్సీపీ ఎస్‌పీ, శివసేన యుబిటి, కాంగ్రెస్ పార్టీలపట్ల ఆదరణ పెరిగిందని ఈ ఊడు పార్టీల తరహాలోనే వామపక్ష పార్టీలు, రైతులు, కార్మికుల పార్టీ కూడా మాతోనే ఉన్నాయని, వాటికి మేం లోక్‌సభలో సీట్లు ఇవ్వలేకపోయామని, ఇపుడు ఈ పార్టీలను కూడా తమలో భాగంచేసు కోవాలని, అందుకే వారినిసైతం కూటమిలోకి ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈచిన్నపార్టీలతోకూడా కలిసి వెళతామన్నారు. రాష్ట్రబడ్జెట్‌పై స్పందించిన శరద్‌పవార్ ఖాళీ జేబుతో మార్కెట్‌లోకి వెళితే ప్రయోజనం ఏముంటుందని, ఇది కేవలం కొద్దిరోజులకేనని వాస్తవాలు మీకే తెలుస్తాయని అన్నారు. మహిళలకు నెలసరి 1500 రూపాయలు భృతితోపాటు మూడు ఉచిత ఎల్పీజీ సిలిండర్లు, నిరుద్యోగ యువతకు పదివేల రూపాయల భృతి ఇచ్చి వృత్తినైపుణ్యంలో తర్ఫీదు వంటివాటితో ఏక్‌నాథ్ షిండేప్రభుత్వం 2024-25 బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది.

# అయోధ్యలో రామ్‌పథ్ రోడ్డుకు భారీ గుంతలు



**లక్నో,జూన్ 30:** అయోధ్యలో రూ.311 కోట్ల ఖర్చుతో నిర్మించిన రామ్‌పథ్ ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు ఎక్కడికక్కడ కుంగిపోతోంది. రామమందిరానికి దారితీసే 14 కిలోమీటర్ల ఈ వలయాకార రహదారిపై ఆలయ గేటుకు అరకిలోమీటరు దూరంలోనే ఒక మీటరు వ్యాసార్థం కలిగిన గొయ్యితోపాటు ఆలయానికి 1.5 కిలోమీటర్ల దూరంలో ఆరుమీటర్ల వ్యాసార్థంతో మరో రెండు భారీ గోతులు ఏర్పడ్డాయి. ఇక అయోధ్యధామ్ రైల్వేస్టేషన్‌లో నిర్మించిన 40 మీటర్ల పొడవైన ప్రహరీ సైతం కుప్పకూలింది. పలు ఇళ్లతోపాటు ప్రభుత్వ కార్యాలయాలను వాననీరు ముంచెత్తింది. పట్టణంలో కొత్తగా ఏర్పాటుచేసిన డ్రైనేజి వ్యవస్థ ధ్వంసం అయిందని, ఆలయ నిర్మాణానికి ముందు ఇలాంటి సమస్యలు ఎప్పుడూ లేవని స్థానికులు చెపుతున్నారు. రాజకీయ లబ్ధికోసం ప్రభుత్వం హడావిడిగా నిర్మాణాలు పూర్తిచేయడమే దీనికి కారణమని ఆరోపిస్తున్నారు. కాగా పలు ప్రాంతాల్లో రోడ్డు కుంగిపోయిననేపథ్యంలో నగరపాలక సంస్థ అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఈ పనుల కోసం రోడ్లను దిగ్బంధించడంతో యాత్రీకులు అవస్థలు పడుతున్నారు. రోడ్లనిర్మాణంపరంగా విదినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆరుగురు మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేసింది. మరోవైపు భారీ వర్షాలతో రామమందిరం గర్భగుడిపైకప్పు లీకయిందని ఆలయ ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్రదాస్ ఇటీవలే ఆరోపించిన సంగతి తెలిసిందే. అయోధ్య రామమందిరం నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపిస్తూ ప్రతిపక్ష నేతలు బిజెపిపై విరుచుకుపడ్డారు.ప్రార్థనా స్థలాలు కూడా బిజెపికి దోపిడీ వనరులుగా మారాయని యుపి కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్ ఆగ్రహం వ్యక్తం చేసారు కూడా.

# డిప్యూటీ స్పీకర్‌పదవి ఆయనకే ఇవ్వండి..!

## ఫైజాబాద్ ఎంపి అవధేశ్‌కు టిఎంసి అధినేత్రి సిఫారసు

**న్యూఢిల్లీ, జూన్ 30:** 18వ లోక్‌సభ స్పీకర్‌గా ఓంబిర్లా మరోసారి ఎన్నికైనసంగతి తెలిసిందే. ఈనరకమంలోనే డిప్యూటి స్పీకర్ పదవిపై అన్నివర్గాల్లోను ఉత్కంట నెలకొంది. ఆపదవిని తమ కూటమి ఎంపికే ఇవ్వాలనికేంద్రంలోని బిజెపి యోచిస్తోంది. మరోవైపు విపక్ష కూటమిలోని భాగమైన తృణమూల్‌కాంగ్రెస్ మాత్రం సమాజ్‌వాదీపార్టీ ఎంపికే ఆ సీటు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు తెలుస్తోంది. సమాజ్‌వాదిపార్టీకి చెందిన అవధేశ్‌ప్రసాద్ సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్యలోని ఫైజాబాద్ నుంచి ఎంపిగా గెలుపొందారు. ఆయన మాత్రమే డిప్యూటీ స్పీకర్ పదవికి అర్హుడని భావించిన తృణమూల కాంగ్రెస్ ఆస్థానాన్ని ఆయనకు కేటాయించాలని కేంద్రాన్ని ఆదివారం కోరినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. డిప్యూటి స్పీకర్‌పదవిపై అధికార విపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో 48 ఏళ్ల తర్వాత ఈపదవికి ఎన్నిక జరిగిన సంగతి తెలిసిందే. ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై విజయం సాధించి మరోసారి ఈపదవికి ఓంబిర్లా ఎన్నికయ్యారు. ప్రస్తుతం డిప్యూటీ స్పీకర్ పదవిలో తమ కూటమిలోని లోక్‌సభ సభ్యుడికి ఇవ్వాలని ఎన్డీయే ఆలోచిస్తుండగా టిఎంసి మాత్రం ఆ పదవిపై భిన్నరీతిన స్పందించింది.



# ఆరోగ్యరీత్యా నువ్వు పోటీచేయకపోవడమే మంచిది

## జో బైడెన్‌కు బాల్యస్నేహితుడు జేపారిని లేఖ



**వాషింగ్టన్,జూన్ 30:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆరోగ్యరీత్యా బైడెన్ పోటీచేయకపోవడమే మంచిదని ఆయన బాల్యస్నేహితుడు ప్రముఖ రచయిత జెపారిని స్పందించారు. ఆయన రాసిన బహిరంగ లేఖ సిఎన్ఎన్ ఒపినియన్ పేజిలో ప్రచురించారు. అమెరికాలో చాలా కొద్దిమంది నాయకులు విశాల హృదయాన్ని మితవాద భావాలనుకలిగి ఉన్నారని వారిలో బైడెన్ కూడా ఉంటారన్నారు. కానీ ఇపుడు నువ్వుకూడా నాలాగా చాలా ముసలాడివి అయి పోయావు. రోజంతా పనిచేసేందుకు బలవంతంగాశక్తిని కూడదీసుకోవాల్సి రావడం ఎలా ఉంటుందో నాకు తెలుసు అని మనకు వయసు పైబడిపోయింది. ఒకప్పుడు సహకరించినట్టుగా శరీరాలు ఇపుడు సహకరించవని ఒక్కోసారి ఉదయం లేవడానికి కూడా ఇబ్బంది పడిపోతామని అన్నారు. అట్లాంటాలో గురువారం హాజరయిన డిబేట్ చూసాకా నాకు ఏడుపొచ్చినంత పనైందని వేదికపైకి రావడానికే నువ్వు ఇబ్బంది పడడటం కనిపిం చిందన్నారు. వేదికపై నువ్వు తడబడడం అయోమయంగా చూడటం నాకు స్పష్టంగా అర్థమైందని, నువ్వు ఎప్పటివాడివో నీలో గట్టిదనంలేదు. పెళుసు బారి పోయావు. నీ పరిస్థితి చూసాక నాకు తెలియకుండానే ఏడ్చేశానని అన్నారు. నీకోసం దేశం కోసం కన్నీరుపెట్టానని జేపారిని తన బహిరంగ లేఖలో వెల్లడించారు.

# తిరుమల సమాచారం

## టిటిడి ఇఒ శ్యామలరావు ప్రత్యేక చొరవ
## 2023-24 టిటిడి బోర్డు నిర్ణయాలు వెబ్‌సైట్లో



**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్ ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు ధార్మికసంస్థలో ప్రక్షాళన చేసే దిశగా అడుగులేస్తున్నారు. ఇప్పటికే భక్తుల సౌక ర్యాల కల్పన దిశగా మెరుగైన చర్యలు తీసుకున్న ఆయన తాజాగా 2023-24 మధ్యకాలంలో టిటిడి ధర్మకర్తలమండళ్ళు తీసుకున్న నిర్ణయా లను వెబ్‌సైట్లో పెట్టకపోవడం వెనుక ఆరోప ణలతో ఆయన స్పందించారు. 07-08-2023 నుండి 11-03-2024 వరకు ధర్మకర్తలమండలి సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను ప్రస్తుతం టిటిడి వెబ్‌సైట్లో అప్‌లోడ్ చేయించారు. ఈ విషయంగా ఇఒ శ్యామలరావు టిటిడి అధి కారు లపై తీవ్ర ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యాలపై, అభివృద్ధి పనులపై తగిన నిర్ణయాలుతీసుకున్న అంశాలకు సంబంధించి మరింత పారదర్శకత పాటించేలా చూడాలని సూచించారు. కదలిన టిటిడి యంత్రాంగం ఆది వారం ఉదయానికి టిటిడి ధర్మకర్తలమండళ్ళు నిర్ణయాలను వెబ్‌సైట్లో ఉంచారు.

**క్యూకాంప్లెక్స్‌లలోని భక్తులకు అన్నప్రసాదాలు**

ఏడుకొండలవాడా వేంకటరమణా... గోవింద.... ఆపదమొక్కులవాడా అనాథరక్షకా గోవిందా అంటూ తిరుమలకు వచ్చిన భక్తులు దర్శనం కోసం వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలో వేచివుండే సమయంలో అన్నప్రసాదాలు అందించే వారే లేకపోయారు. గతంలో భక్తులకు కం పార్టుమెంట్లలో నిరంతరాయంగా రుచిగా అన్నప్రసాదాలు అందించేవారు. గత ఐదేళ్ళలో ఈ విధానంలో లోపభూయిష్టంగా తయారైంది. దీనిపై భక్తులు అనేకమార్లు ఆందోళన కూడా చేశారు. తమ నిరసన తెలిపారు. అయినా టిటిడి అధికారుల్లో మార్పు రాకపోయింది. తాజాగా రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారం లోకి రావడం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పాలన మొదలవడంతో టిటిడిలో ప్రక్షాళన చేస్తానని హామీ ఇచ్చారు.ఆ మేరకు టిటిడి ఇఒగా పనిచేసిన ఏవి ధర్మారెడ్డిని తప్పిం చారు. ఆ స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి జె,శ్యామలరావును నియమించారు. ఆయన టిటిడిపై, భక్తుల సౌకర్యాలపై, జరుగుతున్న లోపాలపై తొలిరోజు నుండి అవగాహనతో, పట్టుకలిగి ఉండేలా కలియతిరుగుతూ విష యాలు తెలుసుకుంటున్నారు. తదనుగుణంగా భక్తుల సౌకర్యాలపై అవగాహనతో ముందుకు కదులుతున్నారు. ఇందులో భాగంగా తొలి అడుగు కిలోమీటర్ల దూరం వ్యాపించిన క్యూలైన్ల కుదింపు, భక్తులకు సంతోష దర్శనం, తాజాగా వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో రుచికరంగా అన్నప్రసాదాలు భక్తులకు అందించే ప్రక్రియ మొదలుపెట్టారు. క్యూలైన్లలో ఉండే భక్తులకు ప్రత్యేకించి పిల్లలు, అనారోగ్య కారణాలతో బాధపడే వారికి ,వృద్ధులకు ఈ మహాప్రసాదం అందించడం మొదలవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీన్ని ఇలాగే నిరంతరాయంగా కొనసాగించాలని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## గత ప్రభుత్వ అవకతవక నిర్ణయాలతో అన్ని రంగాలు నిర్వీర్యం
## హామీలు నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తాం,
## శ్రీవారి సేవలో సమాచార మంత్రి పార్థసారథి

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వం హయాంలో కొన్ని అవకతవక నిర్ణయాలతో, దురాలోచనలతో ఏకపక్ష నిర్ణ యాలతో రాష్ట్రం అన్ని రంగాల్లో నిర్వీర్యమై పోయిందని రాష్ట్రసమాచార, పౌరసంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. గత ఐదేళ్ళలో రాష్ట్రం ఎదుర్కొన్న కష్టనష్టాల నుండి గట్టెక్కించి, రాష్ట్రప్రజలకు,రైతులకు, మహిళలకు మంచి భవిష్యత్తు నివ్వడానికి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నా రన్నారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పా టుతో పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా, ఉపాధి పరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఇందుకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అనుగ్రహం, ఆశీస్సులు ఉండాలని వేడుకున్నట్లు మంత్రి తెలి పారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ లను ముఖ్యమంత్రి చంద్రబాబు తన మొదటి సంతకంలోనే ఐదు హామీలు నెరవేర్చారన్నారు. జులై 1వతేదీ(నేడు)ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్‌ను 4వేలరూపాయలు, దివ్యాంగుల ఫెన్షన్‌ను 15వేల రూపాయలు, తదితర ఫెన్షన్లు మొత్తం 65లక్షలు మందికి 4,500కోట్ల రూపాయలు లబ్ధిని ప్రజలందరికీ ఇంటివద్దకే వెళ్ళి ఇచ్చే కార్యక్రమం మొదలవుతుందని చెప్పారు. రాష్ట్రప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలన అందించే దిశగా తగిన శక్తిని ఇవ్వాలని, రాష్ట్రప్రజలను ఆశీ ర్వదించాలని ప్రార్థించినట్లు మంత్రి పార్థ సారథి తెలిపారు.ఆదివారంఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన మంత్రి ఉదయం విఐపి బ్రేక్ లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## విభజన హామీలు అమలుకు తెలుగురాష్ట్రాలు కలసి నడవాలి
## తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో హామీల అమ లుకోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రెండు తెలుగురాష్ట్రాలు కలసి నడవాలని తెలంగాణా మంత్రి పొన్నంప్రభాకర్ పిలుపునిచ్చారు. తిరు మల శ్రీవారి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తిరుమలలో తెలంగాణా భక్తులు దర్శనాలకు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, అలాంటి ఇబ్బం దులు కొత్త ప్రభుత్వంలో తెలంగాణా భక్తులకు కలగకుండా చూడాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాన్ కొండగట్టులో సాంప్రదాయంగా స్వాగతం పలికామని, దర్శనం ఏర్పాట్లుచేశామన్నారు.తెలంగాణా భక్తులకు తిరుమలలో అదే ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన నూతన ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు తెలంగాణా మంత్రి పొన్నం అభినందనలు తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో తిరుమల ఆలయంలోనికి చేరుకున్న పొన్నంప్రభాకర్ ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయఅధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలేశుని దర్శించిన శ్రీలంకమంత్రి విజయదశరాజపక్ష

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శ్రీలంక మంత్రి విజయదశ రాజపక్ష కుటుంబంతో కలిసి ఆదివారం సం దర్శించారు. టిటిడి అధికారులు స్వా మివారి దర్శనం చేయించారు. రంగ నాయకుల మండపంలో వేదపం డితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఈ యేడాది గోవిందునికి నవరాత్రి బ్రహ్మోత్సవాలే

## అక్టోబర్ 4 నుండి 12వరకు వాహనసేవలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవమ్ మాత్రమే నిర్వహించనున్నారు. నవరాత్రిబ్రహ్మోత్సవాల పేరుతో తొమ్మిదిరోజులు జరిగే ఈ ఉత్సవాలు అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు అం గరంగవైభవంగా చేపట్టనున్నారు. సాధారణంగా అధికమాసం వస్తే రెండుదఫాలు (సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్‌మాసంలో, నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ మాసంలో) నిర్వహిం చడం ఆనవాయితీ. ఈ ఏడాది ఒకేబ్రహ్మోత్సవమ్ జరుగుతుంది. అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాల కార్యాచరణను టిటిడి ఖరారుచేసింది. భగవంతుని వాహనసే వలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనకు ప్రణాళికలు రూపొందించనున్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అను భవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాం గంతో సమన్వయం చేసుకుని విజయవంతంగా భక్తుల నడుమ బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిపించేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు ప్రణాళికలు రూపొందించే దిశగా చూడనున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేస్తారు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దు ఉంటుంది. నవరాత్రి బహ్మోత్సవాలకు తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిం చనున్నారు. బ్రహ్మోత్సవాలకు అక్టోబర్ 3వతేదీ సాయంత్రం అంకురార్పణం, 4న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగనున్నాయి.



**వాహనసేవల వివరాలు**

| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| అక్టోబర్4 శుక్రవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| అక్టోబర్ 5 శనివారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 6 ఆదివారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 7 సోమవారం | కల్పవృక్షవాహనం | సర్వభూ పాలవాహనం |
| 8 మంగళవారం | మోహనీఅవతారం | గరుడ వాహనం |
| 9 బుధవారం | హనుమంతవాహనంస్వర్ణరథం(సాయంత్రం) | గజవాహనం |
| 10 గురువారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 11 శుక్రవారం | రథోత్సవం | అశ్వవా హనం |
| 12 శనివారం | పల్లకీ ఉత్సవం, చక్రస్నానం | ధ్వజావరోహణం |

# కుటుంబ కలహాలతో తల్లీబిడ్డల ఆత్మహత్య

**సోమల, జూన్ 30, ప్రభాతవార్త:** కుటుంబ కల హాలతో ఓ యువతి తన ఇద్దరి బిడ్డలతో సహా బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిత్తూరు జిల్లా సోమల మండలం ఆవులపల్లి పంచాయితీ పట్రపల్లిలో చోటు చేసుకుంది. గ్రామ స్తులు తెలిపిన వివరాల ప్రకారం చెందిన వెంకటరామయ్య కుమార్తె రాణిని (26) ఏడు సం వత్సరాల క్రితం రాయలపేటకు చెందిన దిలీప్ అనే వ్యక్తితో వివాహం చేశారు. వారికి ఇద్దరు పిల్లలు కలిగారు. పిల్లలతో కలిసి రాణి గంగ జాతర కోసం శనివారం సాయంత్రం పట్రపల్లికి వచ్చింది. ఆదివారం ఉదయం బిడ్డలతో కలిసి పొలంకు వెళ్లిన రాణి బిడ్డలతో కలిసి బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. పెద్ద కుమార్తె హిమ శ్రీ(6), రెండవ కుమార్తె జ్యోతి (3) సం వత్సరాలు బిడ్డలు మృతి చెందడం పై గ్రామంలో విషాదం నెలకొంది.

ఎంత కష్టం వస్తే ఆ తల్లి ఇద్దరు బిడ్డలతో సహా ఆత్మహత్యకు పాల్పడిం దోనని గ్రామ ప్రజలు విలపించడం కనిపించింది.

## వన్డే టెస్ట్‌క్రికెట్‌లో రోహిత్, కోహ్లీ జట్టును విజయపథంలో నడిపించాలి
### మాజీక్రికెటర్ గౌతమ్‌గంభీర్

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** వన్డే టెస్ట్‌క్రికెట్‌లో రోహిత్, కోహ్లీ ప్రత్యేక పాత్రలను పోషించి జట్టును విజయపథంలో నడిపిస్తారని అశిస్తున్నానని మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ అన్నారు. ప్రపంచకప్ సాధించిన తరువాత రోహిత్‌శర్మ, కోహ్లీ టి 20కి రిటైర్డ్‌మెంట్ ప్రకటిం చడం చాలా సముచితమన్నారు. టి 20 ప్రపం చకప్ విజయంతో 140కోట్లమంది భారతీయులు గర్వపడేలా చేశారని, టీమ్ ఇండియాకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన గంభీర్ ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



ఆలయం వెలుపలకు వచ్చిన ఆయనతో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.

# భక్తులే భగవంతుడుగా సేవలందించాలి: ఇఒ నాగేశ్వరరావు

### ఇఓ ఉద్యోగ విరమణ సభలో వక్తలు

**శ్రీకాళహస్తి, జూన్ 30 ప్రభాతవార్త:** దేవాలయాలకు వచ్చే భక్తులే భగవంతులుగా వారి సేవలే పరమా వధిగా సిబ్బంది పని చేయాలని, దేవాలయాల్లో పని చేసే భాగ్యం అందరికి దక్కదని ఆ అవకా శాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఒనాగేశ్వరరావు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో మాట్లాడుతూ ప్రతి భక్తుని సహకారంతోనే దేవాల యాలు నడుస్తున్నాయని కాబట్టి వారిని భగ వంతులుగా భావించాలన్నారు. శ్రీకాళహస్తీ శ్వరాలయ కార్యనిర్వహణాధికారిగా ఆరునెలలు పని చేసిన ఎస్‌వి నాగేశ్వరరావు ఆదివారం ఉద్యోగ విరమణ చేసారు. ఆయనకు తిరుపతి జిల్లా ఎపి ఎన్‌జిఒ సంఘం సన్మాన కార్యక్ర మాలను ఏర్పాటు చేసారు.ఈ సభకు ఏపి పం చాయతీరాజ్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షుడు చెంచురత్నం యాదవ్ అధ్యక్షతన నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయనకు సంఘం తరఫున దుశ్శాలువతో సత్కరించారు. భారీపూల మాలలతో ముంచెత్తారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు చెంచురత్నం యాదవ్ మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఒగా ఆరునెలల పాటు బాధ్యతలు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ చేసిన నాగేశ్వరరావు పని చేసిన ప్రతి చోటా ప్రసంశలందుకున్నారు. అభివృద్ధియే అజెండా పని చేసారని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చొరవ ఆయనను అభినందిం పజేసిం దన్నారు. రెవెన్యూ శాఖలో ఆర్‌డిఓగా పని చేసిన ఆయన డిఆర్‌ఓగా పదోన్నతి పొందారన్నారు. కొంత కాలం ఉమ్మడి చిత్తూరుజిల్లా సిఇఓగా పని చేసిన ఆయన అమరావతిలో డిఆర్‌గా ఉంటూ శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని సేవా భాగ్యం లభించగా ఇక్కడకు వచ్చి ఆరు నెలల పాటు సేవలందించారన్నారు.ఆయన హ యాంలో వివాదాలకు అతీతంగా పని చేసా న్నారు. శివయ్య సన్నిధానంలో ఉద్యోగ విరమణ చేయటం ఆయన పూర్వ జన్మ సుకృతమన్నారు.



ఉద్యోగ విరమణ చేసిన ఎస్‌వి నాగేశ్వరరావును సత్కరించిన ఎపి ఎన్‌జిఒల సంఘం అధ్యక్షుడు చెంచురత్నంయాదవ్ తదితరులు

**ఇక్కడ పని చేయటం అదృష్టం: ఉద్యోగ విరమణ సాధారణం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే భాగ్యం ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుడు కల్పిం చటం తన అదృష్టం అని కార్యనిర్వహణాధికారి ఎస్‌వి నాగేశ్వరరావు అన్నారు.ప్రభుత్వంలో కొలువు చేయటం ఉద్యోగ విరమణ చేయటం సర్వసాధారణం అన్నారు.తాను ఇక్కడ స్వల్ప కాలం పని చేసినా మహాశివరాత్రి నిర్వహించే భాగ్యం కల్గిందన్నారు.తాను పని చేసిన కాలంలో ఉద్యోగుల సహకారం మరువరానిదన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎపి ఉద్యోగ సంఘాల నాయకులు అధ్యక్షుడు చెంచురత్నం యాదవ్,కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షుడు భాస్కర్, ఆనంద్‌బాబు, కమిటిసభ్యులు గోవిందస్వామి, రంగమ నాయుడు, సురేష్, మునిశేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి హుబ్లీ-గుంతకల్లు రైలు పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, జూన్ 30 ప్రభాతవార్త:** రాయల సీమ జిల్లాల మీదుగా హుబ్లీ-గుంతకల్లు-హుబ్లీల మధ్య తిరిగిన పాసింజర్ రైలు సర్వీసు లను సోమవారం (నేటి) నుంచి పునరుద్ధరిం చనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని హొస్పేట-బళ్లారి సెక్షన్‌లో రైలు మార్గం పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడంతో హుబ్లీ-గుంతకల్లు-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 07337/08 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను తోరణ గల్లు-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ పనులు పూర్తి కావడంతో హుబ్లీ-గుంతకల్లు-హుబ్లీల మధ్య తిరిగే నెంబర్ 07337/08 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను సోమవారం నుంచి పునరుద్ధరించారు. ఈ రైళ్లు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం తిరుగుతాయని రాకపోకలలో ఎలాంటి మార్పులు లేవని తెలిపారు.

## ప్రజల ఆశలు నెరవేర్చటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, జూన్ 30, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలు నెరవే ర్చటమే కూట మి ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగు తుందని టిడిపి జాతీయ కోశాధికారి, ఎంఎల్‌ఏ శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య) అన్నారు. సామాజిక పిం ఛన్ విధానానికి ఆధ్యుడు దివంగత ఎన్‌టి రామారావు పేరుతో ఎన్‌టిఆర్ భరోసాగా ఇక నుండి లబ్ధిదారుల ఇండ్ల వద్దనే సామాజిక పిం ఛన్ల పంపిణీ జూలై 1వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్ల పెంపు వలన ప్రభుత్వంపై నెలకు రూ.819 కోట్ల భారం పడుతుందన్నారు. ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఎం ఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించారు. పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసి బస్‌స్టేషన్ పక్కనగల స్మైల్ మల్టీస్పెషాల్టీ ఆసు పత్రిలో ఆరోగ్యశ్రీ,ఇహెచ్‌ఎస్ సేవలను రాజగో పాల్ ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.

**విద్యుఘాతంతో వ్యక్తి మృతి:** జగ్గయ్యపేట మం డలంలోని గౌరవరం గ్రామంలో జర్రిపోతుల యా కోబు అనే వ్యక్తి ఆదివారం ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతానికి గురై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను మృతుని నివాసానికి వెళ్ళి నివాళులర్పించారు.

# పుంగనూరులో ఎంపి మిథున్‌రెడ్డికు నిరసన సెగ

### పుంగనూరులోకి ఐదేళ్లు అనుమతించబోమని హెచ్చరిక, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆందోళన

**పుంగనూరు,జూన్ 30 ప్రభాతవార్త:** రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి పట్టణానికి రావడంను నిర సిస్తూ పుంగనూరు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఉదయంపట్టణంలో ఆం దోళన చేపట్టారు. ఆదివారం ఉదయం పుంగ నూరు నియోజకవర్గ వైకాపా నాయకులతో సమా వేశం నిర్వహిస్తానని ఎంపి మిథున్‌రెడ్డి శనివారం ప్రకటించారు. దీంతో ఆదివారం ఉదయం కల్లా పట్టణంలో తెలుగుదేశంపార్టీ నాయకులు ఆందోళ నకు సిద్ధమయ్యారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పెద్ద ఎత్తున చేరుకున్న నాయకులు ఎంపి మిథున్, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి డౌన్‌డౌన్ అంటూ నిరసనలు వ్యక్తం చేశారు. వారు కనుక పట్టణంలోనికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈసం దర్భంగా మదనపల్లి,చౌడేపల్లి మార్గాలలో రాకపో కలను అడ్డుకుని ఆందోళన చేశారు.దేశం నాయ కుడు సయ్యద్‌సుహేల్ బాషా మాట్లాడుతూ పదేళ్లుగా పుంగనూరులో ప్రశాంతత లేకుండా చేసి, అన్నింటా అక్రమాలు,అవినీతికి పాల్పడిన పెద్దిరెడ్డి వ్యవహారాలపై దర్యాప్తు జరగాలన్నారు. ఐదువందల కుటుంబాలను నాశనం చేసి పోలీసు కేసులు పెట్టి దారుణంగా హింసించిన పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డిల వ్యవహారం ప్రజలు ఇంకా మరువ లేదన్నారు. వారు పుంగనూరుకు చేసింది చాలని, ఇకపై వారు పుంగనూరుకు రాకుంటేనే ప్రజలు ప్రశాంతంగా ఉంటారన్నారు. పుంగనూరులో ఆందోళనకరంగా పరిసి ్థతులు ఉండడంతో తిరుపతి నుంచి మిథున్‌రెడ్డి రావడం సరికాదని పోలీసు వర్గాలు సమాచారం అందించాయని తెలుస్తోంది.దీంతో మిథున్‌రెడ్డిని పుంగనూరుకు వెళ్ళకుండా తిరుపతిలోని ఇంటిలోనే హౌస్ అరెస్టు చేసినట్లు తెలిసింది. అయితే ఈసం దర్భంగా దేశం నాయకుడు సుహేల్ మాట్లాడుతూ మొన్నటి ఎన్నికలలో కొన్ని బూత్‌లలో పెద్దిరెడ్డి రిగ్గింగ్ చేసుకోవడంతోనే తృటిలో గెలవగలిగారని, పెది ్దరెడ్డి అక్రమాలపై తాము దర్యాప్తు కోరు తున్నట్లు ప్రకటించారు.



ఆదివారం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

# పేదల ఇళ్లు కూల్చడం అమానుషం

### నేను బిజెపిలోకి వెళ్ళుతున్నానని దుష్ప్రచారం
### అరెస్టుకైనా,ప్రాణత్యాగానికైనా సిద్ధం
### రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి

**తిరుపతిరూరల్, జూన్ 30 ప్రభాతవార్త:** తెలుగు దేశంపార్టీ కొత్త సంస్కతికి తెరలేపడమే కాకుండా భౌతికదాడులు పాల్పడటమే కాకుండా, పేదల ఇండ్లు కూల్చడం దారుణమని రాజంపేట పార్ల మెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేసారు. ఎన్నికల సమయంలో రాజకీ



యంగా పోరాడితే అందరం స్వాగతి స్తాం...కానీ పేదల ఇండ్లపై దాడులు చేయడం, భౌతికదా డులు చేయడం దారుణమని పేర్కొ న్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా పుంగ నూరులో ఫ్యాక్షన్ సంస్కృతికి నెలకుందన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తల చేతులలో గాయ పడిన వైసిపి నాయకులను, కార్యకర్తలపై భౌతిక దాడులకు గాయపడినవారిని పరామర్శించటానికి వెళుతున్న తనను పోలీసులు అడ్డగించడం బాధా కరమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులను స్పీకర్ దృష్టి తీసుకెళ్ళతానని తెలిపారు. ఆదివారం ముత్యాలరెడ్డిపల్లి, మారుతినగర్‌లో ఎంపి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మిథున్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో 40శాతం ఓటర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసారని, వైకాపాకు ఓటు వేసినవారందర్ని రాష్ట్రం నుండి తరిమేస్తారా! అని ప్రశ్నించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పార్టీ మారాలని బెదిరింపులు, భౌతికదాడులు చేయిం చడం దారుణం అన్నారు. భవిష్యత్‌లో పుంగనూ రుకు ఏలాంటి పరిశ్రమలు రాకుండా ఇలాంటి సంస్కృతికి పాల్పడుతున్నారని, ఇన్ని గొడవల నేపథ్యంలో ఎలక్ట్రిక్ బస్సుల ఫ్యాక్టరీ యాజమా న్యం సందిగ్ధంలో పడిందన్నారు. టిడిపి నాయ కులు కొందరు బుద్ధిలేకుండా తాను బిజెపిలోకి వెళ్ళుతున్నట్లుగా దుష్ప్రాచారం చేస్తున్నారని ఎంపి మిథున్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. టిడిపి నేత చల్లా బాబును ఎన్నో సంవత్సరాలు చూస్తున్నాం కానీ ఇలాంటి సంస్కృతి ఎన్నడూ లేదన్నారు. చంద్రబాబునాయుడు ట్రాప్‌లో చల్లా బాబు పడ రాదని సూచించారు. గతంలో పోలీసులపై చల్లా బాబు దాడి చేసి జైలుకు వెళ్ళిన సంగతిని గుర్తు చేసారు. రాంప్రసాద్‌రెడ్డి మంత్రి పదవి భద్రపరు చుకోవటానికి మాపై అరోపణలు, విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త






# సత్యదేవుని దర్శించుకున్న హైకోర్టు జడ్జి రవీంద్రబాబు అన్నవరం



**శంకవరం జూన్ 30 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామివారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి ఏవి రవీంద్రబాబు దర్శించుకున్నారు రాష్ట్రంలో భద్రాచలం మారేడుమిల్లి రాజమండ్రి అన్నవరం పిఠాపురం అంతర్వేది ఆలయాలు దర్శనంలో భాగంగా శనివారం రాత్రి అన్నవరం చేరుకుని దేవస్థానం గెస్ట్ హౌస్ లో బస్ చేశారు ఆదివారం ఉదయం స్వామివారి దర్శనం కు విచ్చేసిన ఆయనకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు ఆలయంలో స్వామివారి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు వేద ఆశీర్వాదం అందించారు ఆలయ కార్య నిర్వహణ అధికారి రామచంద్ర మోహన్ స్వామి వారి చిత్రపటాన్ని శేష వస్త్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో కృష్ణారావు అన్నవరం ఎస్ఐ కిషోర్ బాబు తదితరులు ఉన్నారు.

## నేడు జిల్లాలో పింఛన్ దారులకు
# రూ 188.40 కోట్లు పంపిణీ



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జూన్ 30 (ప్రభాతవార్త):** జిల్లాలో జూలై 1న ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.పింఛన్ల పంపిణీ ప్రక్రియకు అనుసరించాల్సిన విధానాలపై ఆదివారం కలెక్టరేట్ లో జేసీ జిల్లా గ్రామీణ అభివృద్ధి(డీఆర్డీఏ), పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్న కార్యక్రమం అయినందున జూలై 1న ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో వివిధ రకాల పింఛన్ల కింద 27,9319 మందికి రూ188.40 కోట్ల పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి మూడు వేలు, నూతనంగా పెంచిన ఫించన్ సొమ్ము నాలుగు వేలుతో కలిపి మొత్తం రూ. 7వేలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పింఛన్ కోసం ఎవరు సచివాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, గ్రామ/ వార్డు సచివాలయాల ఉద్యోగులే పించిందారులో ఇంటి వద్ద పింఛన్ సొమ్ము అందజేయడం జరుగుతుందని జేసీ తెలిపారు. జూలై 1 నిర్వహించే పింఛన్ల పంపిణీ కార్యక్రమాం సజావుగా నిర్వహించడంతోపాటు క్షేత్రస్థాయిలో పింఛన్ల పంపిణీ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు కాకినాడ కలెక్టరేట్ లో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శ్రీరమణి, డీఎల్డీవో పి.నారాయణ మూర్తి, వీవోలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
# పర్యటన ఏర్పాట్లు పరిశీలన
## -జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జూన్ 30 (ప్రభాతవార్త):**
కాకినాడ జిల్లాలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే.పవన్ కళ్యాణ్ మూడు రోజుల పర్యటన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఉప్పాడ తీర ప్రాంతాంలో కోతకు గురవుతున్న ప్రదేశాలను సందర్శించారు. సూరాడపేట గ్రామంలో ప్రజలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గొల్లప్రోలు హైవే పక్కన ఏర్పాటు చేసిన హెలిప్యాడ్,సభా ప్రాంతాన్ని పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిఠాపురం శాసనసభ్యులుగా ఎన్నికైన కె పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హెూదాలో జరుగుతున్న తొలి పర్యటన నేపథ్యంలో అధికారులు పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు.సభా వేధిక వద్ద ఎటువంటి తోపులాట జరగకుండా సజావుగా జరిగేందుకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, రోడ్డు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ క్రాంతు, జిల్లా మత్స్య శాఖ అధికారి కరుణాకర్, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సాగునీరు అందేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి ఇరిగేషన్ అధికారులతో సమావేశం: జిల్లా కలెక్టర్ ప్రశాంతి



**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 30 ప్రభతవార్త**
చివరి సాగు భూమి వరకూ సాగు నీరు అందేలా, వర్షాకాలం దృష్ట్యా వరద నివారణ చర్యలపై ముందస్తు కార్యాచరణ ప్రణాళిక , అత్యవసర పనులకు సంబంధించి నిర్వహణా కోసం అవసరమైన నిధుల వివరాలతో నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. ఆదివారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్వహణ కోసం అవసరమైన నిధుల వివరాలతో నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా ప్రకృతి విపత్తులు, వరదలు వొచ్చే సందర్భంలో నష్ట నివారణ చర్యలు తీసుకోవడంలో ఇరిగేషన్ శాఖ పరంగా చేపట్టనున్న ప్రణాళిక లపై కలెక్టర్ చర్చించడం జరిగింది. జిల్లాలో ప్రస్తుతం నీటి లభ్యత, చివరి భూమి వరకూ సాగునీరు, ప్రజల త్రాగునీటి అవసరాలకు తగ్గట్టుగా స్టోరేజ్ వంటి వివరాలపై సమగ్ర సమాచారం అడిగి తెలుసుకున్నారు. డ్రెయిన్స్ కు సంబంధించిన నిర్వహణా వ్యవస్థ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు వివరాలు తెలియ చేస్తూ, తూర్పు గోదావరి జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్వపు తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల నిర్వహణా పరిధిలో ఉన్నట్లు తెలియ చేశారు. జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు సంబందించి అత్యవసర పనుల నిమిత్తం పుష్కర, చాగల్నాడు, వెంకట నగరం, తొర్రిగడ్డ పంపింగ్ స్కీం లకు అవసరమైన పనులు, అందుకు కావలసిన నిధుల వివరాలను ఇరిగేషన్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. వీటిపై సమగ్ర నివేదిక అందచేయానున్నట్లు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. శ్రీనివాస రావు, ఎస్ ఈ లు ఏసుబాబు, శ్యామ్ ప్రసాద్, దేవ ప్రకాష్, డి ఈ లు, ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఏ ఒక్క డయేరియా కేసు నమోదు కాకుండా ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 30 ప్రభాతవార్త**
జిల్లాలో డయేరియా నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వైద్య ఆరోగ్యశాఖ సమన్వయ శాఖల అధికారులను ఆదేశించారు. ఆదివారం రంగంపేట మండలం ఈలకొలను శివారు అచ్యుతాపురం గ్రామాన్ని కలెక్టర్ పి. ప్రశాంతి వైద్యాధికారులు, ఇతర సమన్వయ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డయేరియా కేసులు నమోదు కాకుండా నియంత్రణే లక్ష్యంగా



సమన్వయ శాఖల అధికారులు పనిచేయాలని ఆ దిశగా ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇటీవలి అచ్యుతాపురంలో డయేరియా వ్యాధి బారిన పడి కోలుకున్న వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వీరికి సకాలంలో మందులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం అచ్యుతాపురం గ్రామంలో ని ప్రాథమిక పాఠశాల ఆవరణ పరిశరాలను, అంగన్వాడి కేంద్రాన్ని, గ్రామంలో ఉన్న రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్, మంచినీటి పైప్ లైన్లు ను కలెక్టర్ పరిశీలించారు. క్రమం తప్పకుండా పంచాయతీ అధికారులు త్రాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకులను క్లోరినేషన్ చేయాలన్నారు. అచ్యుతాపురం చుట్టుపక్కల 6 గ్రామాల్లో త్రాగునీటి శాంపిల్స్ ను తీసుకొని పరీక్షలు నిర్వహించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు, గ్రామాల్లో డ్రైనేజీ పారుదల, మెరుగైన శానిటేషన్ చేసే విధంగా పంచాయితీ అధికారులకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా గ్రామంలో మరో వారం రోజులు పాటు మెడికల్ క్యాంపు నిర్వహించాలని వైద్యాధికారులకు సూచించారు. వ్యాధి రాకుండా నివారణ చర్యలు ప్రధానమని, జిల్లాలో ఎవరూ డయేరియా బారిన పడకుండా " స్టాప్ డయేరియా కాంపెయిన్" ద్వారా జిల్లా అంతటా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో డయేరియా ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు. జిల్లాలోని గ్రామ/పట్టణ ప్రాంతాలలోని అన్ని మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయాలన్నారు. త్రాగునీటిని ప్రజలకు సరఫరా చేసే ఓవర్ హెడ్ ట్యాంకులను క్లోరినేషన్ తో శుభ్రం చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డయేరియా మందులతోపాటు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు సిద్ధం ఉంచాలని సూచించారు . ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు, పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలన్నారు. డయేరియా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రతించాలని, ముఖ్యంగా 5 సంవత్సరాలలోపు పిల్లల ఆరోగ్యం పట్ల తగినంత జాగ్రత్త వహించాలని, డయేరియా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుల సలహాతో చికిత్స తీసుకోవాలన్నారు. జులై, 1వ తేదీ నుండి ఆగష్టు, 31 వతేదీ వరకు " నిర్వహిస్తున్న స్టాప్ డయేరియా కాంపెయిన్' కార్యక్రమం ద్వారా ప్రజలకు డయేరియా నియంత్రణ పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. వెంకటేశ్వరరావు, ఆర్డీవో ఏ చైత్ర వర్షిని, జిల్లా సర్వేలను అధికారి డాక్టర్ రాజీవ్, రంగంపేట తాసిల్దార్ లతీఫ్ పాషా ఎంపీడీవో బి. శ్రీరామరాజు పీహెచ్సీ వైద్యులు డాక్టర్ వేణు శ్రీలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ షాన్ మోహన్



**యు.కొత్తపల్లి, జూన్ 30 ప్రభాతవార్త :**
ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నియోజక వర్గంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా మండలంలోని ఉప్పాడ తీరప్రాంతం పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ పరిశీలించారు. ఉప్పాడ తీర ప్రాంతాంలో కోతకు గురవుతున్న ప్రదేశాలను సందర్శించారు. సూరాడపేటలో ప్రజలతో మాట్లాడి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ శాసన సభ్యులుగా ఎన్నికై ఉప ముఖ్యమంత్రి హెూదాలో జరుగుతున్న తొలి పర్యటన కారణంగా అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం వ్యవహరించడం జరుగుతుందని దీనికి అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయన వెంట కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, పోలీస్ అధికారులు, జనసేన నాయకులు ప్రముఖ వైద్యులు జ్యోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాధార ఆరోపణలు చెయ్యకండి.



**సీతానగరం జూన్ 30 ప్రభాతవార్త.**
రఘుదేవపురం పంచాయతీలో అవినీతి జరిగిందని ప్రచారం చేయడం వల్ల తాను తీవ్ర మానసిక క్షోభకు గురయ్యానని సర్పంచ్ ఇందుగుమిల్లి చంద్రలీల అన్నారు. రఘుదేవపురం పంచాయతీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తాను అవినీతికి పాల్పడినట్లు తనపై వస్తున్న ఆరోపణలు నిజంకావని ఆరోపణలు రుజువు చేయాలని ఈ విధంగా ఆరోపణలు చెయ్యడం దారుణమని అన్నారు. పంచాయతీ నిధులు ఖర్చు చేసే సందర్భంలో కార్యదర్శి కూడా రికార్డులు నమోదు చేస్తారు కావున విచారణ జరిపిన అనంతరం మాట్లాడాలని అన్నారు. కేవలం దళిత మహిళా సర్పంచ్ గా ఉన్న వ్యక్తిని, దళితులను లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చెయ్యడం తగదని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించిన అంశంపై కూడా విచారణ చెయ్యాలని అన్నారు. ప్రజలకు మంచి చేయడానికి పరస్పరం అవగాహనతో కలిసి పనిచేసినా వివాదాలకు సిద్ధమైన తాము కూడా ప్రతీ దానికీ సిద్దంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుర్రాల జ్యోశ్న, గెద్దాడ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
# విద్యార్థులు ర్యాలీ



**కె.గంగవరం జూన్30 (ప్రభాతవార్త):**కె.గంగవరం మండలం పాణింగపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎం.పుల్లయ్య ఆధ్వర్యంలో నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా విద్యార్థి,విద్యార్థినులు ర్యాలీ చేపట్టారు.ఐదేళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫారాలు,మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎం.పుల్లయ్య సూచించారు.పాఠశాల ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం,దుర్గాదేవి,అంగన్వాడి టీచర్ వెంకటలక్ష్మి ర్యాలీలో పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే
# చట్ట పరమైన చర్యలు
### తూర్పుగోదావరి జిల్లా లారీ ఓనర్స్ మరియు డ్రైవర్లకు, జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి యం.సుబ్రహ్మణ్యం

**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 30 ప్రభాతవార్త**
ఇసుక నిలువల నుండి ఎవరైనా ఇసుక లోడింగ్ మరియు రవాణా చేయుట చట్ట రీత్యా నేరం, ఎవరైనా రవాణా చేసినచో అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి యం. సుబ్రహ్మణ్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

తూర్పుగోదావరి జిల్లా లోని 7 ఇసుక నిలువల డిపో నందు వర్షా కాలం నిమిత్తం ఇసుక నిలువ ఉంచడం జరిగిందని, సదరు ఇసుక నిలువల నుండి ఎవరైనా ఇసుక లోడింగ్ మరియు రవాణా చేయుట చట్ట రీత్యా నేరం మరియు రవాణా చేసినచో చట్ట పరమైన చర్యలకు అర్హులని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక లారీ ఓనర్స్ మరియు డ్రైవర్లు గమనించాలని జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి యం.సుబ్రహ్మణ్యం ఆ ప్రకటనలో తెలిపారు.



## వైభవంగా మురుగులమ్మ తల్లి
# ఆలయ వార్షికోత్సవం..



**అంబాజీపేట, జూన్ 30, ప్రభాతవార్త..**
మండలంలోని ఇరుసుమండ గ్రామదేవత మురుగులమ్మ తల్లి ఆలయ 25వ పునః ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మవారికి వేకువజాము నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు జరిపారు. గ్రామ ఆడపడుచులు అమ్మవారికి ముడుపులు, మొక్కుబడులు,చలివిడి, పానకాలు నైవేద్యాలను చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన చేపట్టారు.

## నిజమైన ప్రజా సంక్షేమం అందించేది
# కూటమి ప్రభుత్వమే..
### -ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట జూన్ 30 (ప్రభాతవార్త):**
ఈ రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని అందించగల నిజమైన ప్రభుత్వం ఏర్పడిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అన్నార్తులను ఆదుకునేందుకు మూడు వేల రూపాయలు ఉన్న వృద్ధాప్య పింఛన్, ఒంటరి మహిళ పింఛన్, ఇలా అనేక సామాజిక పింఛలను నాలుగు వేలు చేయటమే కాకుండా గత మూడు నెలల కాలం నుంచి పెంచి ఈరోజు ఏడు వేలు అందించడం జరుగుతుందని దివ్యాంగులకు ఆరు వేలు పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి 15 వేలు, కిడ్నీ, గుండె సంబంధిత అనేక రోగాలకు అందించే 5వేల రూపాయలు పెన్షన్ 10 వేలు పెంచి అందిస్తున్నామని అన్నారు. పేదవారిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కు ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని ఒకటో తేదీన సచివాలయ సిబ్బందితో కలిసి కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు అందరూ ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, కంచుమర్తి రాఘవ, బోండా రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు తక్షణ
# చర్యలు చేపట్టండి - ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం జూన్ 30 ప్రభాతవార్త.**
మండలంలో సింగవరం గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అధికారులను ఆదేశించారు. సింగవరం గ్రామంలో పారిశుధ్య అధ్వానంగా ఉన్న అక్కడి ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురైనట్టు తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించారు. పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ, త్రాగు నీటి శాఖల అధికారులతో పర్యటించి బాధితులను పరామర్శించారు. మండలంలో పారిశుద్ధ్యంపై అధికారులు తక్షణమే మెరుగుపరచి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. మండలంలో ఎక్కడ ఈ విధమైన ఇబ్బందులు ఏర్పడినా అధికారులు స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగన చినపోసియ్య, కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## కళాకారుల పెన్షన్ వయస్సు
# 50 సం.లకు తగ్గించాలి



**మామిడికుదురు.జూన్ 30 ప్రభాతవార్త.**
కళాకారుల పెన్షన్ వయస్సు 50 సంవత్సరాలకు తగ్గించి పింఛను రూ.6 వేలకు పెంచాలని కోనసీమ వృత్తి కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మంగం సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం మామిడికుదురు అంబేద్కర్ సామాజిక భవనంలో జరిగిన వృత్తి కళాకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని,దీంతో పాటు హెల్త్ కార్డులు కూడా ఇచ్చి ఆదుకోవాలని కోరారు.ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల సాంస్కృతిక ప్రదర్శనలకు కళాకారులకు అవకాశం కల్పించాలని,ప్రభుత్వం అందించే గుర్తింపు కార్డుల ద్వారా బస్సు, రైళ్లలో 50 శాతం రాయితీ కల్పించాలని కోరారు. ప్రముఖ కవి గుర్రం ధర్మోజీరావు స్మారక అవార్డు అందుకున్న మంగం సత్యనారాయణ ను కళాకారుల సంఘం తరపున ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి శంకర్రావు,ఉపాధ్యక్షుడు అడబాల సత్యనారాయణ మూర్తి, దూనబోయిన వీర్రాఘవులు,సారే రాణి,సరిదే సత్యవతి,కోశాధికారి సరిదే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీలో ప్రతి జన సైనికుడు పాల్గొనాలి
### -జనసేనపార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్



**కిర్లంపూడి/గండేపల్లి జూన్ 30 (ప్రభాతవార్త):**
ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటిగా పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రతి జన సైనికుడు పాల్గొనాలని జగ్గంపేట నియోజకవర్గం జనసేనపార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ఎన్నికల్లో పింఛన్లు పెంపుదల చేస్తామని ఇచ్చిన హామీ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నెరవేర్చిందన్నారు. అవ్వ, తాతలకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ పెంచడం జరిగిందని ఏప్రిల్, మే, జూన్ కలిపి జూలైలో రూ. 7వేలు ఇవ్వడం జరుగుతుందని దివ్యాంగులకు రూ.6 వేలు పెంచారన్నారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితోపాటు జనసైనికులు, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొవాలని తుమ్మలపల్లి రమేష్ సూచించారు. నియోజకవర్గంలోని 4 మండలాల్లో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటానని తుమ్మలపల్లి రమేష్ స్పష్టం చేశారు.

## కొత్త నేర చట్టాల అమలును ఆపండి : ఐలాజ్ డిమాండ్.



**ప్రత్తిపాడు జూన్ 30 ప్రభాతవార్త:** ప్రస్తుతం అమలులో ఉన్న భారతీయ శిక్షా స్మృతి, 1860బీ భారతీయ సాక్ష్యాధారాల చట్టం, 1872బీ భారతీయ నేర విధాన స్మృతి/సంహిత, 1973 రద్దవనున్నాయి. వాటి స్థానంలో 'భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, 2023', 'భారతీయ న్యాయ సంహిత, 2023', భారతీయ సాక్ష్యా అధినియం, 2023' అనే మూడు కొత్త నేర చట్టాలు జూలై1 నుంచి అమలులోకి రానున్నాయి. ఈ కొత్త చట్టాలలోని పలు నిబంధనల రాజ్యాంగ బద్ధతపై అనుమానాలు వ్యక్తమవుతున్న దృష్ట్యా వాటిపై న్యాయమూర్తులు, న్యాయవాదులు, నేర దర్యాప్తు సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, దేశ పౌరులు సమగ్రంగా చర్చించవలసిన అవసరం ఉందని, వెంటనే ఈ నేర న్యాయ చట్టాల అమలును నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఐలాజ్ డిమాండ్ చేసింది. ఐలాజ్ దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఈరోజు ప్రత్తిపాడు లో గల ఐలాజ్ ఆఫీసు వద్ద ఐలాజ్ శ్రేణులు ఈ నేర న్యాయ చట్టాల అమలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు పత్రికా సమావేశం నిర్వహించారు. అన్ని వర్గాలతో చర్చించిన తర్వాతే ఈ చట్టాలు అమలు చేయాలని అప్పటివరకు నిలుపుదల చేయాలని ఐలాజ్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బుగత శివ ,అవసరాల దేవి, పిల్లా రాజు,బండారు నరసింహ రావు, బత్తిన సింహాచలం, కంద నానాజీ చిట్టిమూరి రాఘవ, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా..
### విజయోత్సవ సభలో ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట రూరల్ జూన్ 30, ప్రభాతవార్త**
రాష్ట్రం విడిపోయినప్పుడు మన రాష్ట్రానికి జరిగిన నష్టం కంటే వైసీపీ ప్రభుత్వం లో జరిగిన నష్టం ఎక్కువ అని కొత్తపేట మండలం బిల్లకూరు విజయోత్సవ సభలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. 2014లో కొత్త రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు విడిపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి పదం లో నడిపిస్తూ గాడిలో పెట్టారు. 2019లో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో విఫలమయ్యారు అన్నారు. ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయి విసిగిపోయిన ప్రజలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని అత్యధిక స్థానాలతో గెలిపించుకున్నారు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా ప్రజల కోసం వినియోగిస్తూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని బండారు అన్నారు.. బిల్లకూరు గ్రామంలో పదేళ్లు క్రితం జరిగిన అభివృద్ధి తప్ప మరే ఇతర అభివృద్ధి జరగలేదని స్థానిక నాయకులు అన్నారు. బిళ్లకూరు గ్రామంలో ఉన్నటువంటి సమస్య లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే స్పందించి సమస్యలను పూర్తి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కంఠంచెట్టి శ్రీనివాస్ ధరనాల రామకృష్ణ పల్లి భీమారావు , కముజు గంగాధర్ వాకాడ గోవిందరావు (చిన్న) చిత్రపు ఆనంద్,కందికట్ల సత్యవతి నూకల వీరన్న సూరవరపు రామకృష్ణ, కముజు రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై కే నాగరాజు ఆధ్వర్యంలో రెండవ ఎస్ఐ పదవీ విరమణ వేడుకలు



**గోకవరం జూన్ 30 ప్రభాత వార్త**
గో క వ ం ం రెండవ.ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ పదవీ విరమణ. వాలంటీర్ రిటైర్మెంట్ తీసుకున్న సందర్భంగా ఆదివారం ఎస్ఐ కె నాగరాజు, ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలసి సాలు వాళ్ళతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ 37 సంవత్సరాలు పోలీస్ శాఖలు ఏ విధమైన రిమార్కు లేకుండా విధులు నిర్వహించడం సత్యనారాయణ లాంటి గొప్ప వ్యక్తులకే సాధ్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి ఎస్సై సత్యనారాయణ కుటుంబ సభ్యులు ది గోకవరం ప్రెస్ క్లబ్ జర్నలిస్ట్ యూనియన్ మీడియా పాత్రికేయులు , స్టేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఘనంగా యువనేత సందీప్ పుట్టినరోజు వేడుకలు



**కాకినాడ రూరల్,జూన్ 30(ప్రభాతవార్త):**
కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ తనయుడు యువనేత పంతం సందీప్ పుట్టినరోజు వేడుకలు తిమ్మాపురం జనసేన పార్టీ నాయకులు మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందీప్ పుట్టినరోజు పురస్కరించుకుని గ్రీన్ ఫీల్డ్ అంధుల పాఠశాలలో చిన్నారుల మధ్య కేకు కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. తిమ్మాపురం జనసేన పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం చిన్నారులకు సందీప్ చేతుల మీదుగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ చిన్నారుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం జనసేన పార్టీ నాయకులు బత్తుల దొరబాబు, ఇంద్ర, తలాటం దుర్గ బాబు, సోమేశ్వరరావు, చంటిబాబు, యేసు, రాజు, తాతాజీ యూత్ సభ్యులు, వీర మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

## రెండేళ్ల బాబు వైద్య ఖర్చులకి
# ఆర్థిక సాయం..



**అంబాజీపేట,జూన్ 30, ప్రభాతవార్త..**
రెండేళ్ల బాబు వైద్య ఖర్చులకి ఆర్థిక సాయం అందించి తమ ఉదారతనను చాటుకున్నారు ఈతకోట సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు. అమలాపురం రూరల్ మండలం ఇమ్మిడివరప్పాడులో సిర్రా ఏడుకొండలు రెండేళ్ల కుమార్డు సిర్రా రాజేష్ మెదడువాపు వ్యాధితో బాధపడుతుండటంతో అంబాజీపేట మండలం కె.పెదపూడికి చెందిన ఈతకోట సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సాయంను అందజేశారు. విజయవాడలోని రెయిన్బో హాస్పటల్లో చికిత్స పొందుతున్న రాజేష్ వైద్యం నిమిత్తం రూ.12 వేల నగదును అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థిక సాయం అందించిన వారిలో ట్రస్ట్ ఫౌన్డర్ ఈతకోట నాగరాజు, సబ్ రిజిస్ట్రార్ రాయి రాంబాబు, నవుండ్రు నాగరాజు, నందెపు రమణ,ఈతకోట రామ్ చరణ్, శ్రీనులు ఉన్నారు.

## రుచి అధినేత నాగేంద్ర 200
## పసుపు గొడుగులు పంపిణీ



**గండేపల్లి జూన్ 30 (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ యువనేత రుచి హెూటల్ అధినేత నాగేంద్ర చౌదరి హెూటల్ వద్ద పాదచారులకు స్కూల్ పిల్లలకు 200 పసుపు గొడుగులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ మా అభిమాన నాయకులు చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 164 ఎమ్మెల్యే సీట్లతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పరిచినందుకు జగ్గంపేట ఎమ్మెల్యేగా 52 వేలు పైబడి మెజార్టీతో చరిత్రలో కని విని ఎరగని విజయాన్ని అందుకున్న జ్యోతుల నెహ్రూ లపై అభిమానంతో వర్షాకాలం కారణంగా కొద్దిపాటి సహాయం అందించాలి ప్రజలకు అనే సంకల్పంతో 200 గొడుగులు పాదచారులకు విద్యార్థులకు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రుచి హెూటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్య మనోజ్ కుమార్ రెడ్డికి డాక్టరేట్



**గండేపల్లి జూన్ 30 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీకళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎక్జామినేషన్స్ విభాగంలో పనిచేస్తున్న కె.మనోజ్ కుమార్ రెడ్డి డాక్టర్ ఎ. కైలాస రావు మార్గానిర్దేశ్యం లో డాక్టర్ ఆర్. శ్రీనివాసరావు సహకారంతో "అప్టిమల్ అలోకేషన్ ఆఫ్ యూనిఫైడ్ పవర్ ఫ్లో కంట్రోలర్ ఇన్ లార్జ్ స్కేల్ పవర్ ట్రాన్సమిషన్ నెట్ వర్క్స్ టు మినిమైజ్ కాస్ట్ అండ్ పవర్ లాస్" అనే అంశంపై పరిశోధించి సమర్పించిన థీసిస్‌కు ప్రతిష్టాత్మకమైన జె ఎన్ టి యు కె యూనివర్సిటీ, కాకినాడ డాక్టరేట్ డిగ్రీ ప్రకటించిందని ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. ఎన్. సతీష్ రెడ్డి తెలిపారు. మనోజ్ కుమార్ రెడ్డి గత 19 సంవత్సరాలుగా ఆదిత్య ఇఇఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, విభాగాధిపతిగా, ప్రస్తుతం కంట్రోలర్ ఆఫ్ ఎక్జామినేషన్స్ సేవలందిస్తున్నారని సతీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా డా. కె. మనోజ్ కుమార్ రెడ్డి కి ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా.ఎన్. శేషారెడ్డి,కళాశాల డిప్యూటీ ప్రో చాన్సలర్ డా.ఎం.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డా.ఎ.రమేష్ ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## సత్యనారాయణ స్వామి మాలా దీక్ష పుస్తక ఆవిష్కరణ



**అన్నవరం జూన్ 30 ప్రభాతవార్త**
శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గోవింద మాల దీక్ష ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వారి మాల దీక్ష పుస్తకములు ఈవో రామచంద్ర మోహన్ ఆదివారం ఆవిష్కరణ జరిగింది. పదివేల పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫౌండేషన్ అధ్యక్షులు అల్లం సాయికుమార్, గుంటుకు రామకృష్ణ పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# విజయ్ ఆంటోనీ 'తుఫాన్' ట్రైలర్ రిలీజ్



హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'తుఫాన్'. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్ బోరా, డి. లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలు నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జానర్‌లో 'తుఫాన్' సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. 'తుఫాన్' సినిమాను జులైలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురానున్నారు. ఈ రోజు 'తుఫాన్' ట్రైలర్ రిలీజ్ చేశారు.

'తుఫాన్' ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఎవరి గతంలో లేని, మరొకరి భవితగా మారిన ఓ వ్యక్తి కథ ఇదని ట్రైలర్‌లో చెప్పారు. తనకు ఎవరూ తెలియని ఓ ప్రాంతంలోకి వెళ్లి ఎవరూ తనను గుర్తుపట్టకుండా జాగ్రత్త పడుతుంటాడు హీరో విజయ్ ఆంటోనీ అతన్ని తన చీఫ్ శరత్ కుమార్ గైడ్ చేస్తుంటాడు. హీరోను ఓ కుటుంబం ఆదరిస్తుంది. మరోవైపు పోలీసు అధికారి మురళీశర్మ.. హీరో కోసం వేట సాగిస్తుంటాడు. ఇంతకీ ఎవరి గతంలోలేని హీరో గతమేంటి, అతని కోసం పోలీసు వేట ఎందుకు సాగుతోంది. కొత్త ప్రాంతంలో తనను ఆదరించిన కుటుంబం కోసం హీరో ఏం చేశాడు అనేది ట్రైలర్‌లో ఇంట్రెస్టింగ్‌గా చూపించారు. సినిమాటోగ్రఫీ, బ్యూటిఫుల్ లోకేషన్స్, పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌లు, విజయ్ ఆంటోనీ ఇంటెన్స్, ఎమోషనల్ పర్‌ఫార్మెన్స్ ఆకట్టుకుంది. ఇప్పటికే 'తుఫాన్' సినిమా నుంచి రిలీజైన పాటకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ట్రైలర్ కూడా ఇన్‌స్టంట్‌గా ఆడియెన్స్‌కు రీచ్ అయ్యేలా ఆసక్తికరంగా ఉంది. ఈ చిత్రంలో విజయ్ ఆంటోనీ, శరత్ కుమార్, సత్యరాజ్, డాలీ ధనుంజయ, మేఘా ఆకాష్ మురళీ శర్మ తదితరులు నటించారు.






## ఘనంగా ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమం

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ డా. నందమూరి తారక రామారావుగారి పేరిట సినిమా రంగంలో అన్ని విభాగాలలో ప్రశ్యాతిగాంచిన సినీ నటీనటులకు 'కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్' 2023 ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని హోటల్ దసపల్లాలో జరిగింది. 'కళావేదిక', 'రాఘవి మీడియా' ఆధ్వర్యంలో వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నందమూరి మోహనకృష్ణ, నందమూరి మోహన రూప, మురళీమోహన్, తెలుగు చలనచిత్ర మండలి అధ్యక్షులు కె. ఎల్ దామోదర్ ప్రసాద్, కార్యదర్శి టి. ప్రసన్నకుమార్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీమోహన్‌మాట్లాడుతూ ఎన్టీఆర్‌గారి పేరున అవార్డ్స్ పెట్టడం చాలా ఆనందకరం విషయం. నాకు ఎన్టీఆర్ ఫిలిం లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.

నందమూరి మోహనకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు చిత్రరంగమైనా, రాజకీయ రంగమైనా సంచలనానికి మారుపేరు. సినిమా రంగంలో ఆయన వేయని పాత్ర అంటూ ఏదీ లేదు. అదేవిధంగా రాజకీయ రంగంలో పార్టీని ఎట్టి తొమ్మిది నెలల్లో ఘనవిజయం సాధించారు. అలాటి మహానుభావుడికి కొడుకుగా పుట్టడం ఏదో జన్మలో చేసుకున్న పుణ్యంగా భావిస్తున్నాను. ఎన్టీఆర్‌గారిపేరు మీద ఫిలిం అవార్డ్స్ ఇస్తూ ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన కళళవేదిక వారికి అభినందనలు అన్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత, ప్రొడ్యూసర్ గణపతి రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్‌గారిపేరుమీద ఫిలిం అవార్డ్స్ ఇవ్వడం, ఈ ఈవెంట్‌లో నేను కూడా స్పాన్సర్‌గా ఉండడం చాలా ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. కళావేదిక, రాఘవి మీడియా సంయుక్తంగా ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయలని కోరుకుంటున్నానన్నారు. నందమూరి మోహన్ రూప మాట్లాడుతూ తెలుగుజాతి కోసం పుట్టి తెలుగువారి ఆత్మగౌరవం కోసం బ్రతికిన వ్యక్తి నందమూరి తారకరామారావు గారు. ఆయన ఒక లెజెండ్. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరూ గర్వంగా తెలుగువాళ్లం అని చెప్పుకుంటున్నామంటే అది ఎన్టీఆర్‌గారి వల్లే. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనం నిర్వహిస్తున్న కళావేదిక, మరియు రాఘవ మీడియా వారి అభినందనలు అన్నారు. కళావేదిక మరియు రాఘవి మీడియా అధినేతలు మాట్లాడుతూ ఈవెంట్‌కి పిలవగానే విచ్చేసిన మురళీమోహన్‌గారికి, నందమూరి మోహన్‌కృష్ణగారికి, మోహన్ రూపగారికి మరియు ఇతర ప్రముఖులకి ధన్యవాదాలు. అదే విధంగా ఈవెంట్ ఇంతా బాగా జరగడానికి సహకరించిన స్పాన్సర్స్ వేగ జువెలర్స్ నవీన్‌గారు, మణిదీప్‌గారు కల్యాణ్‌గారి మరియు మాకు సహకరించిన అందరికీ ధన్యవాదలు తెలుపుకుంటున్నానన్నారు.

ఎన్టీఆర్ ఫిలిం లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు గెలుచుకున్నారు మురళీమోహన్ మరియు నందమూరి మోహన్‌కృష్ణ. ఉత్తమ కథానాయకుడిగా ఆనంద్ దేవరకొండ, ఉత్తమదర్శకుడిగా సాయి రాజేష్, ఉత్తమ నిర్మాతగా సాహు గాపాటి, ఉత్తమ విలన్‌గా అజయ్, ఉత్తమ నూతన దర్శకుడిగా శ్రీకాంత్ ఓదెల, ఉత్తమ నూతన నటుడిగా తిరువీర్‌కి ఎన్టీఆర్ ఎఫలం పురస్కారలను గెలుచుకున్నారు. అలాగే బెస్ట్ లిరిక్ రైటర్‌గా కాసర్ల శ్యామ్, బెస్ట్ రైటర్‌గా కల్యాణ్ చక్రవర్తి, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్‌గా రఘు కుంచే, బెస్ట్ మేల్ సింగర్‌గా రాహుల్ సిప్లిగంజ్, బెస్ట్ ఫిమేల్ సింగ్‌రాగా మంగ్లీ, బెస్ట్ సినిమాటోగ్రాఫర్‌గా దాశరధి శివేంద్ర, బెస్ట్ ఆర్ట్ డైరెక్టర్‌గా నాగేంద్ర, బెస్ట్ కొరియోగ్రాఫర్‌గా విజయ్ పొలాకి , బెస్ట్ ఎడిటర్‌గా చోటా కే ప్రసాద్‌గారు. బెస్ట్ కమెడియన్‌గా రచ్చరవి, బెస్ట్ జ్యూరీ డైరెక్టర్‌గా త్రినాథ్ తదితరులు ఎన్టీఆర్ ఫిలిం అవార్డ్స్‌ని గెలుచుకున్నారు.

### ఆర్య-గౌతమ్ కార్తీక్ పాన్ ఇండియన్ మూవీ

## 'మిస్టర్ X ' షూటింగ్ పూర్తి



స్టార్ హీరోలు ఆర్య, గౌతమ్ కార్తీక్ లీడ్ రోల్స్‌లో మను ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియన్ మూవీ 'మిస్టర్X '. స్టార్ యాక్టర్ శరత్ కుమార్, నటి మంజు వారియర్ ఈ చత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్. లక్ష్మణ్ కుమార్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. షూటింగ్ లాస్ట్ డేని టీం అంతా కలిసి సెలబ్రేట్ చేసుకుంది. ఈ చిత్రంలోని యాక్షన్ సన్నివేశాల్ని భారత్, ఉగాండా, అజర్‌బైజాన్, జార్జియా దేశాల్లో చిత్రీకరించారు. స్టంట్ సిల్వా యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నాడు. ధిబు నినాన్ థామస్ ఈచిత్రానికి సంగీతం సమకూరుస్తుండగా తన్వీర్ మీర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ చిత్రం తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కానుంది.

## చిరంజీవి నటించిన యాడ్‌కు దర్శకత్వం వహించిన సంజీవ్ రెడ్డి



డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వం మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో కోసం యాంటీ డ్రగ్ యాడ్‌ను తయారు చేసింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన ఈ యాడ్‌కు దర్శకత్వం వహించారు యంగ్ డైరెక్టర్ సంజీవ్ రెడ్డి. ఈయాడ్ ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా రిలీజైంది. ఈ యాడ్‌ను టామాడ మీడియా ఎగ్జిక్యూట్ చేసింది. మెగాస్టార్ చిరంజీవి ఈ యాడ్ గురించి ట్వీట్ చేస్తూ డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో భాగమైనందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వచ్చేవారం నుంచి ఈ యాడ్‌ను తెలంగాణలోని ప్రతి థియేటర్‌లో ప్రదర్శించబోతున్నారు. డ్రగ్స్‌కు బానిస కావడం వల్ల యువత తమ బంగారు భవిష్యత్తు ఎలా పాడుచేసుకుంటున్నారో ఈ యాడ్‌లో ఆకట్టుకునేలా తెరకెక్కించారు సంజీవ్ రెడ్డి. డ్రగ్స్ అమ్మేవారు, కొనేవారిపై చర్యలు తీసుకుంటూనే డ్రగ్స్‌కు బానిసైన వారికి చేయూత అందించి, వారిని మళ్లీ మంచి మార్గంలో పెట్టేందుకు తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో ఎలాంటి సపోర్ట్ అందిస్తుందో ఈ యాడ్‌లో ఎఫెక్టివ్‌గా చూపిం చారు. సంజీవ్ రెడ్డి. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్‌రెడ్డి స్పందిస్తూ ఎవరి సినిమాలు చూస్తూ పెరిగి సినిమా ఇండస్ట్రీకి రావాలిఅనుకున్నానో ఆ పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవిగారు భాగస్వామి అయిన తెలంగాణ ప్రభుత్వ యాంటీ డ్రగ్ థియేట్రికల్ యాడ్‌లో నేనూ ఒక భాగమైనందుకు ఇక చాలు ఈ జన్మకి అనిపిస్తుంది. కానీ, మళ్లీ ఈ కోరికలకు ఉంతే ఉండదు అని అన్నారు.

## నరేష్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త సినిమా



కామెడీ మరియు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న అల్లరి నరేష్, విభిన్న చిత్రాలు, పాత్రలతో గొప్ప నటుడిగానూ పేరుతెచ్చుకున్నారు. ఇప్పుడు నరేష్ మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిదమవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మించనుంది.

అల్లరి నరేష్ పుట్టిన రోజు సందర్భంగా జూన్ 30న 'మీరు అతని కంటి నుండి తప్పించుకోలేరు' అంటూ విలక్షణమైన కాన్సెప్ట్ పోస్టర్‌తో నిర్మిణ సంస్థ ఈ చిత్ర ప్రకటన చేసింది. సంకేత భాషతో రూపొందించిన ఈ పోస్టర్‌తో సృజనాత్మకంగా ఒక్క పోస్టర్‌తోనే విభిన్న కాన్సెప్ట్‌తో ఈ సినిమా రానుందనే విషయాన్ని స్పష్టం చేశారు. ఈ సృజనాత్మక పోస్టరన సినీ ప్రేమికులలో మరియు అల్లరి నరేష్ అభిమానులలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సంకేత భాషలో దాచిన సందేశాన్ని డీకోడ్ చేయడానికి అందరూ ప్రయత్నిస్తున్నారు.

అల్లరి నరేష్ ఇటీవలి కాలంలో వైవిధ్యమైన, కొత్త కాన్సెప్ట్ ఓరియెంటెడ్ చిత్రాలలో నటిస్తున్నారు. ఇక ఇప్పుడు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమా కేవలం ప్రకటనతోనే అందరిలో ఆసక్తిని కలిగిస్తోంది. 'ఫ్యామిలీ డ్రామా' చిత్రంతో ప్రసంశలు పొందిన రచియత, దర్శకుడు మెహర్‌తేజ్ ఈ చిత్రానికి రచన మరియు దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## 'బచ్చలమల్లి' బర్త్‌డే గ్లింప్స్ విడుదల

హీరో అల్లరి నరేష్ ఈ రోజు తన బర్త్‌డే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా తన అప్‌కమింగ్ మూవీ 'బచ్చల మల్లి' మేకర్స్ హీరో ఇంటెన్స్ క్యారెక్టర్‌ని పరిచయం చేస్తూ ఒక స్పెషల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగనమ, ఊరు పేరు భైరవకోన వంటి బ్లాక్ బస్టర్‌లు అందించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేషఠ దండా, బాలాజీ గుత్తా చాలా గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. హీరో ఇంటిదగ్గర లౌడ్ స్పీకర్‌లో భగవద్గీత ప్లే చేయడంతో గ్లింప్స్ ఓపెన్ అవుతుంది. అది హీరో నిద్రకు భంగం కలిగిస్తుందని దానిని ఫెరోషియస్‌గా రిమూవ్ చేస్తాడు. తర్వాత లోక్ బార్‌లో స్టైల్ ఆల్కాహాల్ సేవించి, అక్కడ ఉన్న గూండాలతో ఫైట్ చేసిన ఎపిసోడ్ అదిరిపోయింది. 'ఏయ్ ఎవడికోసం తగ్గాలి.. ఎందుకు తగ్గాలి' అంటూ అల్లరి నరేష్ చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్ క్యారెక్టర్ మొండి వైఖరిని డిఫైన్ చేసింది. అల్లరి నరేస్ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయ రామ్, హరితేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాను ఈ ఏడాది సెప్టెండర్‌లో విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు.



## ఆది సాయికుమార్ డివోషనల్ థ్రిల్లర్ 'షణ్ముఖ'

వైవిధ్యమైన చిత్రాలకు, విభిన్నమైన కథలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తుంటారు. ఆ కోవలోనే రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ షణ్ముఖ. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్మగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికీ సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్ సంస తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్మగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల జరిగిన చివరిషెడ్యూల్‌తో ఈ చిత్రం షూటింగ్‌ను పూర్తిచేసుకుంది. ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న అవికాగోర్ పుట్టిరోజు సందర్భంగా చిత్రంలో ఆమె లుక్ రివీల్ చేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు మేకర్స్.

ఈ సందర్భంగా దర్శకడు మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఎవరూ టచ్‌చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. ఈ చిత్రంలో కథానియిక అవికాగోర్ సర పాత్రలో సాహసోపేతమైన పనులు చేసే శక్తివంతమైన అమ్మాయి పాత్రలో కనిపించనుంది. లక్ష్య సాధనలో ఆది పాత్రకు సపోర్ట్ చేస్తూ ఆయనకు తోడుగా నిలిచే పాత్ర. తప్పకుండా ఆమె కెరీర్‌లో ఈ పాత్ర, సినిమా మరిచిపోలేని చిత్రంగా నిలిచిపోతుంది. ఈ చిత్రంలో అవికాగోర్ తన నటనతో అందరి హృదయాలను హత్తుకుంటుంది. రవి బసూర్ ఈ చిత్రానికి స్టనింగ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. ప్రస్తుతం అత్యున్నత సాంకేతిక నిపుణులతో నిర్మాణాంతర పనులు మొదలుకానున్నాయి.



# పెనాల్టీకాదు..శిక్ష


ఆదివారం సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని

## కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాలు అమ్మేవారిపై కొరడా

### విజిలెన్స్‌తోపాటు శాఖాపరంగానూ చర్యలు

### ఫిర్యాదులకు ప్రత్యేక టోల్‌ఫ్రీ సెంటర్

### గుంటూరు జిల్లా కలెక్టర్, విజిలెన్స్ ఎస్పీకి కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని ఆదేశం

**అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతుల బలహీనతలపే ఆధానంగా చేసుకుని ధరలు పెంచేస్తున్నారని, విత్తనాల శాంపిల్స్ పరీక్షలు సకాలంలో జరగటం లేదని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, పురుగుమందులు అమ్మేవారిపై కఠిన చర్యలు అమలు చేయాల న్నారు. రైతు సంబంధిత సమస్యలకు ప్రత్యేక టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ సంబందిత సమస్యలు, రైతులు ఇక్కట్లు తదితర అంశాలపై కలెక్టరేట్‌లో ఆదివారం కేంద్ర మంత్రి పెమ్మసాని వీడియో సమావేశంలో జిఆల్లలో సమీక్ష చేశారు. గుంటూరు పార్లమెంట్ పరిధలో రైతాంగం నేడు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన సమీక్ష నిర్వహించారు. నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, పురుగుమందుల కారణంగా రైతులు ఆరుగాలం కష్టపడ్డ పంటను కోల్పోతున్నారని చెప్పారు. ఆ రైతుల కష్టాన్ని దోచుకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి పెమ్మసాని ఈసందర్భంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**డిస్‌ప్లే బోర్డుల జాడ ఏదీ?:**
విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి షాపుల ముందు ధరకు సంబంధించిన పట్టికల బోర్డు ఎందుకు ఉంచటం లేదని మంత్రి నాదెండ్ల అధికారులను ప్రశ్నించారు. ప్రతి షాప్‌లో ఎంత స్టాక్‌కొన్నారు? ఎంత స్టాక్ నిల్వ ఉంది.. ఏ స్థాయిలో అమ్మకాలు జరిగాయి? అన్న వివరాలు కూడా ఆ డిస్‌ప్లే బోర్డులో నమోదు చేయాలనానరు. కానీ అలా జరుగటం లేదన్నారు.



## ఉప ముఖ్యమంత్రి పవన్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

### జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 30, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా‌లో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మూడు రోజుల పర్యటన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఉప్పాడ తీర ప్రాంతంలో కోతకు గురవుతున్న ప్రదేశాలను సందర్శించారు. సూ రాడపేట గ్రామంలో ప్రజలతో మాట్లాడి వివరాలు అడిగి తెల్సుకున్నారు. అదేవిధంగా గొల‌్ల‌ప్రోలు హైవే పక్కన ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, సభా ప్రాంతాన్ని పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెల్సుకున్నారు. పిఠాపురం శాసన సభ్యులుగా ఎన్నికైన కొణిదెల పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో జరుగుతున్న తొలి పర్యటన నేపథ్యంలో అధికారులు పూర్తి అప్రమత్తతో వ్యవహరించాల న్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికా రులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. సభా వేదిక వద్ద ఎటువంటి తోపులాట జరగకుండా సజావుగా జరిగేందుకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, రోడ్డు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ క్రాంతు, జిల్లా మత్స్యశాఖ అధికారి కరుణాకర్, కాకినాడ ఆర్డీఓ కిషోర్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# టిటిడిలో పంతం నెగ్గించుకోని ధర్మారెడ్డి!

### పదవీ విరమణ సమయంలో కొండకు రాలేకపోయిన వైనం

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రరక్షణ శాఖలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌కేడర్ చెందిన ఐడిఇఎస్ అధికారి ఏవి ధర్మారెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఇఒగా పదవీవిరమణ సమయంలో తన పంతం నెగ్గించుకోలేకపోయారు. ఆయన తన పూర్తిస్థాయి పదవీకాలం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పాదాలచెంత నిర్వహించాలని ఆశించినా అది చివరకు కొన్ని కారణాలతో నెరవేరలేదు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారడం, ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు రావడంతో టిటిడి ఇఒగా కొనసాగిన ధర్మారెడ్డిని జూన్ 10వతేదీ నుండి వారంరోజులపాటు సెలవుపై వెళ్ళేందుకు అనుమతించారు. ఆ తరువాత ఆయన సెలవును పొడిగించుకుని తన మకాం తిరుమలలోగాక హైదరాబాద్‌లోనే ఉన్నట్లు తెలిసింది. సాధారణంగా టిటిడి ఇఒ పోస్టుకు ఎంతో అనుభవం, సీనియర్ హోదా ఐఏఎస్ అధికారులను నియమించడం ప్రభుత్వం నిబంధనలు, అయితే గతంలో 2004లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన సమయంలో



ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో కేంద్ర రక్షణశాఖ నుండి ధర్మారెడ్డిని తిరుమలకు ప్రత్యేక అధికారిగా పోస్టింగ్ ఇచ్చారు. ఆయన అప్పట్లో మూడు సంవత్సరాలుపాటు ప్రత్యేక అధికారి పాలనలో విధులు నిర్వహించినా ఆ సమయంలో టిటిడి డాలర్లు కుంభకోణం వెలుగుచూడటంతో ధర్మారెడ్డిని తప్పించారు. మళ్ళీ ఆయన టిటిడికి రావాలని ప్రయత్నాలు ఫలించలేదు. ఆ తరువాత తిరిగి 2019లో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కావడంతో ఆయన ఏకంగా ఏరికోరి ధర్మారెడ్డిని కేంద్ర సర్వీసుల నుండి మళ్ళీ రాష్ట్రానికి తెప్పించుకున్నారు. ఏకంగా టిటిడిలో తన ప్రాబల్యం పెంచుకునేలా అదనపు ఇఒ పేరుతో కొత్తపోస్టును సృష్టింపజేసి ఆ పోస్టులో ధర్మారెడ్డి నియమితులయ్యారు. రెండేళ్ళు ఇదే పదవిలో కొనసాగిన ఆయన టిటిడిలో తను చెప్పిందే వేదంగా,చేసిందే శాసనంగా పాలన సాగించారనేది ఉద్యోగుల్లో చర్చ. అయితే వైసిపి ప్రభుత్వంలో, జగన్ కుటుంబానికి మరింత సన్నిహితంగా మారారు. అప్పట్లో ఈ విషయాలపై ప్రతిపక్షాలు పెద్ద దుమారంరేపాయి. అయినా ఇఒగా బేఖాతర్ చేశారు. 2022లో టిటిడిఇఒ పోస్టులో ధర్మారెడ్డిని ఎఫ్ఎసిగా నియమించారు. గత రెండేళ్ళుగా ఆయన ఇఒగా కొనసాగుతూ వచ్చారు. ఆయన కొంతవరకు భక్తులకు సంతృప్తికర దర్శనమ్ అమలుచేయాలని భావించినా తన సన్నిహితులు, అనుచరులకు పెద్ద అందలం వేశారని ఆరోపణలు లేకపోలేదు. ఏకంగా దళారీ వ్యవస్థను నిర్మూలించే ప్రయత్నంలో కొంతవరకు దళారులను తిరుమలకొండ క్రిందకు దింపేసినా ఆయన వద్ద పనిచేసే వారిలో ఒకరిద్దరు తమ ఇష్టారాజ్యంగా వ్యాపారం చేసుకున్నారనేది బలమైన ఆరోపణలు. గత ఏడాది ఆగస్టులో టిటిడిలో ఆయన డిప్యూటేషన్ పదవీకాలం ముగిసినా ముఖ్యమంత్రి జగన్ ద్వారా మళ్ళీ కేంద్ర హోంశాఖ నుండి కొనసాగింపు తెచ్చుకున్నారు. తన చివరి సర్వీసు దేవుని పాదాలచెంత ముగించాలని తపన పడినా అది సాధ్యం కాలేకపోయింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ధర్మారెడ్డి గత ఇరవైరెండు రోజులుగా తిరుమలకు దూరంగానే ఉండటం కొసమెరుపు. చివరకు ఆయన శనివారమే పదవీవిరమణ చేయాల్సి ఉండగా ఆదివారం కూడా తిరుమలకు రాలేదు. ఇప్పటికే టిటిడి ఇఒగా జె.శ్యామలరావును రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నియమించి టిటిడిలో పాలన ప్రక్షాళన దిశగా పనిచేయిస్తున్న విషయం విదితమే.


ఆదివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ప్రసంగిస్తున్న డా కొండారెడ్డి నరహరి వరప్రసాద్

## అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి

### సిఎం చంద్రబాబుకు సచివాలయ ఉద్యోగుల వినతి

**విజయవాడ, జూన్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సచివాలయ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగుల సంఘం కోరింది. ఆదివారం గ్రామ వార్డు సచివాలయ ఉద్యో గుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎస్‌సి, ఎస్‌టి కమీషనర్ మాజీ సభ్యులు డా కొండారెడ్డి నరహరి వరప్రసాద్ పాల్గొనగా, సభాధ్యక్షుడుగా పాల్గొన్న గునిపే రాజేష్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో 423 జిఓ జారీ చేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిం దన్నారు. విఆర్‌వో గ్రేడ్ 2 లకు పదోన్నతినిచ్చి గ్రేడ్ 1 విఆర్‌ఓలుగా జీవో ఇచ్చినా అమలు చేయలేదన్నారు. యూనిఫాం ఏర్పాటు చేసి ప్రభుత్వఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు వేరువేరని భావన కల్పించింది. విధి నిర్వహణలో మరణించిన ఎనర్జీ అసిస్టెంట్లు కుటుంభాలకు న్యాయం చేయలేదన్నారు. వారికుటుంబీకులను మహిళా సంరక్షణ కార్యదర్శిగా విధుల్లోకి తీసుకున్నారని, వీరిని పోలీస్ డిపార్ట్ మెంట్లో విలీనం చేస్తున్నామనిచెప్పారు కానీ వీరిలో చాలామంది వయసురీత్యా హోం డిపార్ట్‌మెంట్లో చేయలేమని వేడుకున్నప్పటికి ఇచ్చిన విధులు నిర్వహించాల్సిందేనని గత ప్రభుత్వం చెప్పిందన్నారు. పెన్షన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా విజయవంతం చేయాలని సచివాలయ ఉద్యోగులను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ అజయ్ కుమార్ కోరారు. తమ అపరిష్కృత సమస్యలన్నింటిని నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిష్కరిస్తారనే ఆశాభావంతో వున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

# కుప్పం రెస్కోలో పేరుకున్న బకాయిలు 150కోట్లు

### ప్రభుత్వశాఖల నుంచే 100 కోట్లు

### వినియోగదారులు..రైతులు ఇతర బకాయిలు 50 కోట్లు!

### వన్‌టైమ్ సెటిల్మెంట్ విధానంతో అంతో..ఇంతో వసూళ్లు వచ్చే ఛాన్స్

**కుప్పం, జూన్ 30 ప్రభాతవార్త:** కుప్పం ప్రాంత రైతులు, ప్రజలకు విద్యుత్ సేవలు అందిస్తున్న కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రెస్కో) పరిధిలో మొండిబకాయిలుపేరుకు పోయాయి.సంస్థ పరిధిలో మొత్తం పేరుకుపోయిన బకాయిలు దాదాపు 150.5కోట్ల రూపాయల మేర ఉంది. ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల నుంచే దాదాపు 100 కోట్ల దాకా విద్యుత్ బకాయిలు రెస్కోకు రావాల్సిఉంది. అదేవిధంగా వినియోగదారులు, రైతులు, దేవాలయాలు, మసీదులు ఇతరత్రా వాటి బకాయిలు దాదాపు యాభై కోట్ల దాకా ఉందని సమాచారం. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీల వీధి దీపాలు, నీటి ట్యాంకులు, నీటి సరఫరా తదితరాలకు సంబంధించి గత కొన్నేళ్లుగా బకాయిలు పేరుకుపోయాయి.2022లో అప్పటి ప్రభుత్వం పంచాయతీలకు మంజూరు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులలో విద్యుత్ బకాయిలు చెల్లించాలని పేర్కొంది. అప్పట్లో అంతో ఇంతో ఆదాయం వచ్చిన పంచాయతీలు కొంతమేర విద్యుత్ బకాయిలు చెల్లించాయని సమాచారం. తదనంతరం మరలా రెండేళ్లుగా పంచాయతీల్లో బకాయిలు చెల్లించలేని పరిస్థితి కొనసాగుతూ వస్తోంది. పంచాయతీల నిధులు దారి మళ్లడంతో పంచాయతీలు అప్పులపాలయ్యాయని సర్పంచులే ఆవేదన వ్యక్తం చేశారు. 2022లోనే ఒక్క కుప్పం మండలంలోని పంచాయతీలనుంచే రెస్కోకు 14 కోట్ల మేర బకాయిలు ఉండేవి. గత కొన్నేళ్లుగా ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో బకాయిల మొత్తం అంచెలంచెలుగా పేరుకుపోయింది. ఇక రెస్కో పరిధిలో సుమారు 34వేలమంది రైతులు విద్యుత్ సర్వీసులు కలిగి ఉన్నారు. వీటితో పాటు డొమెస్టిక్ సర్వీసులు, పరిశ్రమలకు సర్వీసులు ఉన్నాయి. వీరి ద్వారా సైతం కుప్పం రెస్కోకు దాదాపు 50 కోట్ల మేర బకాయిలు వసూలు కావాల్సి ఉంది. ఇలా రెస్కో సంస్థకు 150 కోట్ల ఆదాయం రావాల్సి ఉన్న నేపథ్యంలో సంస్థకు రావాల్సిన బకాయిలపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే కొంత పరిస్థితులు మెరుగుపడే అవకాశం ఉంది.

**వన్‌టైంసెటిల్మెంట్ విధానంతో వసూళ్లు అయ్యే అవకాశం :** కుప్పం రెస్కో పరిధిలో పేరుకుపోయిన బకాయిలు దాదాపు 150 కోట్ల మేర ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బకాయిలు, మొండిబకాయిల వసూళ్లకు సంబంధించి 'వన్‌టైం సెటిల్మెంట్' విధానం అమలు చేస్తే సంస్థకు రావాల్సిన అప్పులు అంతో ఇంతో వసూలయ్యే అవకాశాలు ఉన్నాయి. వన్‌టైం సెటిల్మెంట్ విధానంలో ఒకో దశలో ఉన్న అప్పులకు 'రాయితీ' సౌకర్యం కల్పిస్తే అటు వినియోగదారులు, ఇటు కొన్ని ప్రభుత్వ శాఖలు సైతం బకాయిలు చెల్లించే అవకాశాలు ఉంటాయి.

వెయ్యిరూపాయలు అంతకుపైబడి ఉన్న బకాయిలకు ఒక్కో దశలో ఒక్కో రాయితీ ఇస్తే మొండిబకాయిలు కొంత వసూలు కావడంతో పాటు సంస్థ ఆర్థికకష్టాలనుంచి కొంత కోలుకునే అవకాశం ఉంటుంది. మరి ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

## జిఎంసిలో ఉద్యోగుల విరమణ సత్కారం

**అమరావతి, జూన్ 30, ప్రభావార్త ప్రతినిధి:** నగర పాలక సంస్థ నందుసుదీర్ఘకాలం పాటు వివిధ హోదాల్లో ఉత్తమ సేవలు అందించి, పదవీ విరమణ అయిన ఉద్యోగులను విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ మినిస్టీరియల్ స్టాఫ్ అండ్ ఆల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని అసోసియేషన్ హాలులో జరిపారు. ముఖ్యఅతిథులుగా నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్-2, మేనేజర్ బి.శ్రీనివాసరావు, అసోసియేషన్ లీగల్ అడ్వయిజర్ రమణరెడ్డిలతో పాటుగా అసోసియేషన్ అధ్యక్షుడు దారరాంబాబు, సెక్రటరీ చలం తదితరుల పాల్గొని సేవలు గుర్తుచేశారు. కాగా నేడు పదవీ విరమణ పొందిన వారిలో చైన్‌మెన్ రామారావు, పగిడమ్మ, టైం స్కేల్ ఎస్.యం.ఆర్‌లను అతిథులుగా శాలువా కప్పి సత్కరించారు.

## పిఆర్సీ వ్యవహారంలో ఉద్యోగుల పక్షాన డి.శ్రీనివాస్ మద్దతు

### ఎన్నటికీ మర్చిపోలేను: టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు

**అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి, ఉమ్మడి ఎపి రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్ మరణం పట్ల సంతాపం తెలియజేస్తున్నామని టిడిపి ఎమ్మెల్సీ,మాజీ ఎపి ఎన్జీఓస్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.అశోక్ బాబు పేర్కొన్నారు. డి. శ్రీనివాస్ఉద్యోగుల పక్షపాతి అని పేర్కొన్నారు. 2010 అక్టోబర్‌లో తాను ఎపి ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్షునిగా ఉన్నపుడు 9వ పిఆర్సీ వ్యవహారంలో ఉద్యోగుల పక్షాన నిలబబి డి.శ్రీనివాస్ మద్దతు తెలపటం ఎన్నటికీ మర్చిపోలేనని తెలిపారు. నాటి రోశయ్య ప్రభుత్వం 38శాతం ఫిట్మెంట్ ప్రతిపాదించగా, ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా 39 శాతం ఇవ్వాలని డి.శ్రీనివాస్ ఉద్యోగుల తరపున గట్టిగా వాదించారని అన్నారు. నాడు డి. శ్రీనివాస్ రోశయ్యతో మాట్లాడుతూ, నేనే గాని, ముఖ్యమంత్రి పదవిలో ఉంటే ఒక్క శాతం కోసం ఉద్యోగులు ప్రభుత్వాన్ని ఈ విధంగా బ్రతిమాలుకునే చేసేవాడినే కాదని ఆయన రోశయ్యతో చెప్పారని అన్నారు. దీంతో రోశయ్య నువ్వే ఈ కుర్చీలోన కూర్చొని ఆ 29 శాతం ఫిట్మెంత్ నువ్వే వారికి ఇవ్వు అని వ్యంగ్యంగా మాట్లాడారని అన్నారు.

## థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ: ఇలాంటివి నేనెప్పుడూ చూడలేదు

### ఓ పార్టీ కార్యాలయంలోకి మరో పార్టీ వాళ్లు వెళ్లడం సమంజసం కాదు

### విసిల వ్యవస్థపై ఆరోపణలు సరికాదు

### మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయనగరం, జూన్ 30 ప్రభాతవార్త ప్రతినిధి :** నాది థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ నా రాజకీయ చరిత్రలో ప్రజాప్రతినిధగా ఉన్నవాళ్లు రాజకీయ పార్టీల కార్యాలయాలంలోకి వెళ్ళడం, అక్రమ నిర్మాణం అని పరిశీలించి నిర్ధారించడం సరికాదు ఈ మాటలు అన్నది ఈ సుద్దులు చెప్పిందే ఎవరో కాదు. ఇంకెవరో కాదు సాక్షాత్తూ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అశోక్‌గజపతిరాజు చాలా సీనియర్ నాయకులని కొనియాడారు. అలాంటి ఆయనే ఎప్పుడూ ఇతర పార్టీ కార్యాలయాల్లోకి అడుగు పెట్టలేదని పొగిడారన్నారు. అలాగే తాము కూడా వ్యవహరించాం మంటూ ఆత్మ స్తుతి చేసుకొచ్చారు. ప్రభుత్వం తమదేనని అధికారం ఉందని ఏది పడితే అదే చేకూడదని బొత్స సూక్తి ముక్తావళి వల్లించారు. వైసీపీ కార్యాలయాల నిర్మాణం అక్రమమైతే విచారణ చేయించే చర్యలు తీసుకోవచ్చు గాని ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి వందల మందిని వెంటబెట్టుకుని కార్యాలయాలను పరిశీలించే సంప్రదాయం మంచిది కాదని ఇటువంటిది మానుకోవాలని వాఖ్యానించారు. ఈ మధ్య కాలంలో రెండు మూడు ఘటనలు బాధ కలిగించాయన్నారు. అధికారంలోకి వచ్చిన టీడీపీ నాయకులు అత్యుత్సహంతో పార్టీ కార్యాలయాలను పరిశీలించడం వైస్ చాన్సలర్లపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. వైసీపీ కార్యాలయాలకు కొన్ని అనుమతులేవని దీనిపై వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని నోటీసులు ఇచ్చారని బొత్స చెప్పుకొచ్చారు. వారం రోజుల్లో దానికి సమాధానం చెప్పిన తరువాత దానిపై అధికారులు నిర్ణయం తీసుకోవాలి గానీ, ఈలోపే ఎమ్మెల్యేలు, ఇతరులు వైసిపి కార్యాలయం చూసేందుకు వెళ్ళడం సరికాదన్నారు. వైస్ చాన్సలర్ల వ్యవస్థపై విమర్శలు తగదని విచారణ చేయించి చర్యలు తీసుకోవచ్చని సూచించారు. తాము ఇప్పటికీ మూడు రాజధానులకే కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

# 6 నుండి ఆషాఢం సారె సమర్పణలు

### 19 నుండి శాకంబరి ఉత్సవాలు

### 6 నుండి వారాహి నవరాత్రోత్సవాలు

### హైదరాబాద్ పాతబస్తీ బోనాలజాతరలో అమ్మవారికి దుర్గమ్మ పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, జూన్ 30, ప్రభాతవార్త :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో జూలై 6 నుండి ఆగస్టు 4 వ తేదీవరకు ఆషాఢమాసం సందర్భంగా ఆషాఢమాస పూజలు నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆషాఢ మాసం సారె సమర్పించే కార్యక్రమాన్ని పలువురు భక్తులు, భక్తబృందాలు పాల్గొంటారన్నారు. దుర్గమ్మకు ఏటా నిర్వహించే శాకంబరి ఉత్సవాలను జూలై 19 నుండి 21 వరకు నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. 19వ తేదీ ఉదయం విఘ్నేశ్వర పూజతో శాకంబరి ఉత్సవాలుప్రారంభించి, 21న పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు. దుర్గమ్మకు గత 15 ఏళ్ళుగా బోనాలుసమర్పిస్తున్న భాగ్యనగర్


ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఇఒ కెఎస్ రామారావు

మహంకాళి దేవాలయం వారు ఈ సంవత్సరం జూలై 14వ తేదీన బోనాలు సమర్పిస్తారని ఇఓ తెలిపారు. హైదరాబాద్‌లోని పాతబస్తీలో నెలవైయున్న అమ్మవారికి బోనాల సందర్భంగా జరిగే జాతర ఉత్సవాల్లో పట్టువస్త్రాలను సమర్పిస్తున్నామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పిస్తామన్నారు. దుర్గమ్మ ఆలయంలో జూన్ 6 నుండి 15 వరకు నవరాత్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ అమ్మవారికి వారాహి మంత్రములు, బృహద్ వారాహి, లఘు వారాహి, స్వప్న వారాహి, ధూమ్ర వారాహి, కిరాత వారాహి మరియు చండీ పారాయణలు, రుద్రపారాయణ, మంత్ర హోమములు, ఉదయం, సాయంత్రం మండపపూజలు, మంత్రపుష్పములు, నివేదనలు నిర్వహిస్తామన్నారు. 15న జరిగే పూర్ణాహుతితో కార్యక్రమం ముగిస్తామన్నారు.

**దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లాశ్రీనివాస్:** దుర్గమ్మను ఆదివారం ఎమ్మెల్యే పల్లాశ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మదర్శనం ఏర్పాటుచేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**భక్తులకు మ్యాంగోజ్యూస్ పంపిణీ:** దుర్గమ్మను దర్శించుకున్న భక్తులకు ఆదివారం మ్యాంగోజ్యూస్‌ను ఇఓ కెఎస్ రామారావు పంపిణీ చేశారు. విజయకృష్ణ ఆగ్రోఫుడ్ ప్రాసెసింగ్ ప్రై.లి.కు చెందిన ఆర్ లలితకుమారి ఈ మామిడి రసాన్ని భక్తులకు ఉచితంగా అందించారు.

## ఓపెన్ స్టేట్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ సెలక్షన్ టోర్నీ

**జగ్గయ్యపేట, జూన్ 30, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్టేట్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్2024 నేషనల్ సెలక్షన్ టోర్నమెంట్స్‌ను మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ప్రారంభించారు. జగ్గయ్యపేట పట్టణం లోని మున్సిపల్ ఇండోర్ స్టేడియం కమిటి ఆధ్వర్యంలో ఆదివారం ఈటోర్నమెంట్స్‌ను ప్రారంభించిన రఘురామ్ క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి విచ్చేసిన క్రీడాకారులు పోటీల్లో తలబడ్డారు. పోటీల అనంతరం విజేతలకు రఘురామ్ బహుమతులను ప్రధానంచేశారు. ఈసందర్భంగా క్రీడాకారులు రఘురామ్‌కు ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమాల్లో టిడిపి నాయకులు గింజుపల్లి రమేష్, కళ్యాణం సూర్యప్రకాష్, ఇండోర్ స్టేడియం మేనేజర్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మేడూరు సీతారామయ్య, ఏపి కిక్ బాక్సింగ్ సెక్రటరీ నరేంద్రాచారి, కృష్ణాజిల్లా అధ్యక్షులు వాకా భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు


కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్2024 నేషనల్ సెలక్షన్ టోర్నీని ప్రారంభిస్తున్న నెట్టెం రఘురామ్

# డిఎస్‌కు కన్నీటి వీడ్కోలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 30:** మాజీమంత్రి డి.శ్రీనివాస్ అంత్యక్రియలు ఆదివారం నిజామాబాద్ బైపాస్‌రోడ్డు సమీపంలోని ఫామ్‌హౌజ్‌లో జరిగాయి. ఆయన అంత్యక్రియలకు ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతకుముందు నిజామాబాద్ లోని ప్రగతినగర్ నుంచి మధ్యాహ్నం 12 గంటలకు డిఎస్ నివాసం నుంచి ప్రారంభమైన అంతిమ యాత్ర, కంఠేశ్వర్, బైపాస్ రోడ్డుమీదుగా ఆయన వ్యవ సాయ క్షేత్రం వరకు సాగింది. అక్కడ అంత్యక్రియలకు అన్ని ఏర్పాట్లను ముందేచేసి ఉంచారు. ఈ అంతిమ యాత్రలో రాజకీయ పార్టీల నేతలు, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు. అంతకుముందు నిజామాబాద్‌లోని నివాసంలో శ్రీనివాస్ పార్థివ దేహానికి సిఎం రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం డిఎస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పిసిసి చీఫ్‌గా, మంత్రిగా డిఎస్ సేవలు అందించారని తెలిపారు. పిసిసి అధ్యక్షుడుగా 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి డిఎస్ ఎంతో కృషి చేశారని తెలిపారు. 2009లోనూ డిఎస్ సారద్యంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చిందన్నారు. విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకున్నారని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొంతకాలం పార్టీకి దూరమైనా పార్లమెంట్‌లో డిఎస్‌ను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించేవారని తెలిపారు. పదవులపై తనకు ఎప్పుడూ ఆశలేదని డిఎస్ అనే వారన్నారు. నిజామాబాద్ నుంచి బలహీన వర్గాల వారికి అవకాశం కల్పించిన డిఎస్సే అని కొనియాడారు. డిఎస్ చనిపోయినప్పుడు కాంగ్రెస్ జెండా తనపై కప్పాలని ఆయన కోరికను నెరవేర్చడానికే కాంగ్రెస్ జెండాను ఆయనపై కప్పామని తెలిపారు. ఇలా ఆయన చివరి కోరికను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే కాలనీలో ఆయన నివాసానికి పంపించి నెరవేర్చామన్నారు. కుటుంబ సభ్యులతో చర్చించి జ్ఞాపకార్థం ఏం చేయాలో డిఎస్‌ను గుర్తుపెట్టుకునే విధంగా నిర్ణయం తీసుకుంటామన్నారు.ంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసంలో డిఎస్ శనివారం తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం తెల్లవారుజామున తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయనను సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, రాజకీయ పార్టీ నాయకులు, అభిమానుల సందర్శనార్థం ఆయన పార్థివ దేహాన్ని నివాసంలో ఉంచారు. అనంతరం భౌతిక కాయాన్ని అంబులెన్స్‌లో నిజామాబాద్‌లోని నివాసానికి తరలించారు.


ఆదివారం వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన అంత్యక్రియలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు విహెచ్ తదితరులతోపాటు బిజెపి ఎంపి ఈటల రాజేందర్

# తొలి మహిళా హెలికాప్టర్ పైలట్



అమ్మాయిలు ఆంక్షల సంకెళ్లు దాటి అన్ని రంగాల్లోనూ సత్తా చాటుతున్నారు. ముఖ్యంగా దేశ రక్షణ వ్యవస్థలో భాగమైన త్రివిధ దళాల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ఆ మధ్య అవనీ చతుర్వేది ఒంటరిగా యుద్ధ విమానాన్ని నడిపిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు. తాజాగా ఐఎన్ఎస్ రాజాలిహ ఎలికాప్టర్ ట్రైనింగ్ స్కూల్లో శిక్షణ పొందిన అనామిక బీ రాజీవ్ అరుదైన ఘనతను సాధించారు. తమిళనాడు అరక్కోణంలోని నౌకాదళ ఎయిర్ స్టేషన్‌లో జరిగిన పాసింగ్ అవుట్ పరేడ్‌లో సబ్-లెఫ్టినెంట్ హోదాలో ప్రతిష్ఠాత్మక 'గోల్డెన్ వింగ్స్'ను అందుకున్నారు. అనతరం భారత నౌకాదళంలో మొదటి మహిళా హెలికాప్టర్ పైలట్‌గా నియమితుల య్యారు. దీంతో అనామిక.. సీ కింగ్స్, ఏఎల్‌హెచ్ ధ్రువ్స్, చేతక్స్, ఎంహెచ్-60 ఆర్ వంటి హెలికాప్టర్‌లు నడపడానికి అర్హత సాధించిన మొదటి అమ్మాయి. ఈ విమానాలు యాంటీ పైరసీ, సెర్చ్ అండ్ రెస్క్యూ, నిఘా కోసం వాడతారు. ఇందుకోసం ఆమె 22వారాల కఠిన శిక్షణ పూర్తిచేసుకున్నారు.

# పిల్లలకు ప్రకృతిని పరిచయం చేస్తూ..

**మీ ఇంటి చుట్టుపక్కల ఉన్న పెద్ద చెట్ల గురించి చెప్పండి. గుర్తుకు రావడం లేదు కదూ! నగరాల్లో నివసించే వారికైతే అసలు ఉన్నాయో అన్న సందేహమూ కలుగుతుంది. ఇంత చిన్నవిషయమే తెలియకపోతే.. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ఏం చేయాలో మాత్రం ఎలా తెలుస్తుంది అంటారు అశ్వతి జీరోమ్. తను ఆ జాబితాను తయారు చేయడమే కాదు.. పిల్లలకీ పెద్దవాళ్లకి ప్రకృతిని పరిచయం చేస్తున్నారామె. ఎలాగంటే..**



చిన్నప్పటి నుంచీ పచ్చని మొక్కలు మధ్యే పెరిగారు అశ్వతి. ఆ వయసులోనే మొక్కల పేర్లు వాటి శాస్త్రీయనామాలతో సహా చెప్పగలిగేవారట. వాళ్లమ్మ బోటనీ గ్రాడ్యుయేట్. ప్రతి మొక్క గురించి ఆమె కథలుగా చెప్పేవారట. ఇక సెలవులకు అమ్మమ్మ వాళ్ల ఊరెళితే ఆవిడ పిల్లలందరికీ ఒక్కో చెట్టు బాధ్యత అప్పగించేవారట. దాని పెంపకంలో జాగ్రత్తలన్నీ అర్థమయ్యేలా చెప్పేవారట. అలా అశ్వతికి పచ్చదనంపై ప్రేమ ఏర్పడింది. ఈమెది కొచ్చి. హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లో పిజి చేసి, కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నారు. 2018లో ఇన్‌స్టాగ్రామ్‌లో 'ఫిఫ్టీట్రీస్' పేరుతో ఒక ఛాలెంజ్ చూశారామె. ఇందులో చెట్లతో ఫొటో దిగి, వాటి గురించి కొన్ని వాక్యాలు రాయాలి. అది ఆమెను బాగా ఆకట్టుకుంది. పైగా పరిచయం ఉన్నపనే. ఎక్కడ చెట్టు కనిపించినా ఫొటో దిగి, పోస్ట్ చేసేవారు. తెలియని వాటి గురించి ప్రత్యేకంగా తెలుసుకోవడమే కాదు, ఒక్కో కాలంలో వాటిలో వచ్చే మార్పులు, ఏ కాలాల్లో పూలు పూస్తాయో, కాయలు కాస్తాయో కూడా తెలుసుకునేవారు. ఓ రోజు తన దగ్గరున్న సమాచారానికి ఆమే ఆశ్చర్యపోయారట. పుస్తకాలు



నిండిపోవడమే కాదు, ల్యాప్‌టాప్‌లోనూ బోలెడు ఫైళ్ల ఫొటోలు. ఈ సమాచారం అందరికీ అందించాలి అనుకున్నారామె. దీంతో లాక్‌డౌన్‌లో 'నరటీస్ ఆఫ్ కొచ్చిన్' పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో పేజీ ఏర్పాటు చేసి, ఆ వివరాలను అందులో ఉంచు తున్నారు. కొచ్చిలో ఉన్న ప్రతి చెట్టు గురించీ ఆమె చెప్పేయగలరు. అంతేకాదు, అవి ఎక్కడ్నుంచి వచ్చాయో, వాటి చరిత్రనూ సేకరించి చెబుతారీమె. మొక్కలు, పర్యావరణంపై అవగాహన కలిగించడానికి 'నో యువర్ నైబర్‌హుడ్', ట్రీ వాక్, పార్క్ వాక్ వంటివీ నిర్వహిస్తున్నారు అశ్వతి. పిల్లలు, పెద్దలను అలా ప్రకృతిలోకి తీసుకెళ్లి మొక్కలు, చెట్ల వివరాలను చెబుతారు. ప్రకృతిలో సేదదీరేలా చేస్తున్నారు. నేను ముంబయిలో పనిచేశా. అయిదేళ్ల తరవాత కొచ్చికి వస్తే, నగర రూపమే మారిపోయింది. చెట్లు, వృక్షాల స్థానంలో రోడ్లు, బిల్డింగులు, వంతెనలు వగైరా వచ్చాయి. అభివృద్ధి మంచిదే కానీ.. అలా చెట్లను నరుకుతూ పోతే కాలుష్యం పెరిగి, మన ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది. దీనిపై అవగాహన ప్రతి ఒక్కరిలోనూ వచ్చినప్పుడే మార్పు సాధ్యమవుతుంది అనిపించింది. అందుకే వాక్‌లు నిర్వహిస్తున్నా అంటోన్న అశ్వతి ప్రయత్నం అభినందనీయమే కదూ!

# ఉప్పు ఏది వాడుతున్నారు?

**ఎంత గొప్ప వంట చేసినా చిటికెడు ఉప్పు వేయకపోతే** దాన్ని రుచి చూడలేం. అయితే, మనం ఒకప్పుడు కల్లుప్పునీ, ఈ మధ్యకాలంలో



అయొడైజ్డ్ సాల్ట్‌నీ ఎక్కువ వాడుతున్నాం. కానీ, ఇందులోనూ బోలెడు రకాలున్నాయని తెలుసా?

**రాతి ఉప్పు:** హిమాలయన్ పిక్ సాల్ట్.. లేత గులాబీ రంగులో కనిపించే ఇందులో ఐరన్ ఆక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. అందుకే దీనికా ఛాయ వచ్చింది. సాధారణ ఉప్పులో కంటే ఇందులో సోడియం తక్కువ. ఉప్పు తక్కువ వాడాలనుకునేవారు దీన్ని ఎంచుకుంటే మంచిది. సూపులు, సలాడ్లలో ఎక్కువగా వినియోగిస్తారు.

**కోషెర్ సాల్ట్ :** ముతకగా ఉండే ఈ ఉప్పుతో ఆహార పదార్థాలు నిల్వ చేస్తారు. కాక్‌టెయిల్ గ్లాసుల చుట్టూ పూయడానికీ వాడతారు. వేపుళ్లు, గ్రిల్ వంటకా లకు ముందు చికెన్, కూరగాయలు వంటివాటిని మారినేట్ చేసేందుకూ దీన్ని ఎక్కువగా వినియోగిస్తారు.

**సెల్టిక్ సాల్ట్ :** లేత బూడిద రంగులో ఉండే ఈ ఉప్పులో తేమ ఎక్కువ. సాధారణ ఉప్పుతో పోల్చితే దీనిలో ఖనిజాల గాఢత సోడియం పాళ్లు తక్కువే. రుచినీ పెంచుతుంది.

**నల్లఉప్పు:** దీనిలో ఇనుము, ఇతర ఖనిజాలు ఉండటం వల్ల దీనికా పేరు వచ్చింది. చాట్, పానీపూరి పదార్థాల తయారీలో ఎక్కువగా వాడతారు.

**సీ సాల్ట్ :** ఇందులో ఖనిజాల మోతాదు ఎక్కువ. దీన్ని సాస్‌లు, మసాలా, గ్రేవీ కూరల్లో ఎక్కువగా వాడతారు. టాపింగ్, డ్రెస్సింగ్‌ల్లోనూ వినియోగిస్తారు.

# ఇలా చేస్తే ఒత్తిడి దూరం..

ఒత్తిడి మనకు పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. నిద్రలేమి, నెలసరి **సమస్యలు..** ఇలా దీనికి కారణాలు బోలెడు. కాబట్టి ఓ రెండు నిమిషాలు ఇలా చేస్తే అది కాస్తా మటు మాయం. కళ్లు మూసుకొని దీర్ఘశ్వాస తీసుకొని వీలైనంత సేపు అలా పట్టి ఉంచండి. తర్వాత నెమ్మదిగా వదలాలి. ఈ ప్రక్రియలో ధ్యాసంతా పొట్ట మీదే ఉంచాలి. ఇలా రెండు నిమిషాలు చేస్తే చాలు. ఈ వ్యాయామం నాడీవ్యవస్థను నెమ్మదింపజేసి.. ఒత్తిడిని దూరం చేస్తుంది. చిన్న చిన్న **వార్మప్‌లు..** నడుముపై చేతులు ఉంచి వెనక్కి వాలడం, జాగింగ్, స్ట్రెచింగ్ వంటివీ చేయొచ్చు. వేగంగా కొద్దిసేపు నడిచినా ఫలితం కనిపిస్తుంది. నేల మీద కాళ్లు ముడుచుకొని కూర్చోవాలి. కళ్లు మూసి, మీరు ప్రేమించే వాళ్లనో.. మీకు ఆనందాన్నిచ్చే సందర్భాన్నో గుర్తు తెచ్చుకోండి. మనసు ఇతర అంశాల మీదకి మళ్లి ఆందోళన దూరం అవుతుంది. మనసు



లగ్నం కావట్లేదనిపిస్తే ఎదురుగా ఉన్న వస్తువుని తదేకంగా చూడండి. కళ్లు మూసి మరోసారి ప్రయత్నించండి. మనసు తేలిక పడుతుంది.. ఇతరులతో పోలిస్తే మీరు ఏ అంశాల్లో మెరుగ్గా ఉన్నారో ఆలోచించుకోండి. కనీసం మూడు అంశాలను ఎతుక్కున్నా చాలు. జీవితం మీద సానుకూల భావన ఏర్పడుతుంది. ఇదీ ఒత్తిడిని తగ్గించే మార్గమే. పోనీ.. మంచి జోక్‌ని గుర్తుతెచ్చుకోండి.లేదా చదవండి.. నవ్వు ఎండార్ఫిన్లను విడుదల చేసి, ఒత్తిడిని దూరం చేస్తుంది. మొక్కల మధ్యకు వెళ్లండి. ఆ పూల సువాసనలు చూడండి. ఆ అవకాశం లేకపోతే ఆరోమా ఆయిల్‌ని వాసన చూడటమో.. సెంటెడ్ క్యాండిల్‌ని వెలిగించడమో చేసినా చాలు. ఇవి మనసును తేలికపరిచి ఒత్తిడిని

## మొదటి మహిళ ..



సురేఖా యాదవ్‌ది మహారాష్ట్రలోని సాతారా జిల్లా. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా పూర్తిచేసి, తొలి మహిళా లోకోపైలట్‌గా నియమితుల య్యారు. మొదటిసారి రైలుని నడిపి జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులని అందుకున్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ని నడిపి మరో రికార్డునీ సొంతం చేసుకున్నారీమె

# ఆరోగ్యానికి ఇత్తడి





ఇత్తడి మూకిట్లో బియ్యప్పిండి ఉప్మా వండితే అద్భుతంగా ఉంటుంది. అందులో దిబ్బరొట్టే చేస్తే ఆ రుచి అమోఘం. కానీ ఇప్పుడెవరు ఇత్తడి పాత్రలు వాడుతున్నారని అంటారా? ఇప్పుడవే ట్రెండు. ఇత్తడితో చేసిన కుక్కర్లు, పోపుల పెట్టెల దగ్గర నుంచి క్యారేజీలు, గరిటెలు, గిన్నెలు, గ్రాసులు ఇప్పుడు ట్రెండుగా మారుతున్నాయి. ఇవి చూడ్డానికీ బాగుంటాయి. ఆరోగ్యానికి మంచిదన్న కారణంతో వీటికి ఆదరణా పెరుగుతోంది.











# నైవేద్యం

ఆధ్యాత్మికం



**ఒక విష్ణు భక్తుడు నిరంతరం** నారాయణ జపంలో మునిగి తేలు తుంటాడు. ఆ తాదాత్మ్య స్థితికి ఆనందించి.. అతడి ఎదుట ప్రత్యక్షమయ్యాడు స్వామి. భగవానుడి రాకను ఊహించని భక్తుడు ఆశ్చర్యపోయి, ఆయనకు ఏం సమర్పించాలా అని చుట్టూ చూశాడు. ఒకే ఒక్క అరటిపండు కనిపించగా పరవశించాడు. చిత్రంగా పండును పడేసి, తొక్కను భగవంతుడి నోటికి అందించాడు స్వామి పరమానందంగా తిని, క్షణంలో మాయమయ్యాడు. కొంతసేపటికి తెలివిలోకి వచ్చిన భక్తుడు తన తికమక పనికి చింతించాడు. మరోసారి నారాయణుడు ప్రత్యక్షమైతే ఇచ్చేందుకు వందల పండ్లు తెచ్చి, స్వామి కోసం సిద్ధం చేసుకున్నాడు. అతడి భక్తి చూసి, స్వామి ఇంకోసారి దర్శనమిచ్చాడు. ఈ సారి భక్తుడు జాగ్రత్తగా తొక్కను పడేసి, అరటి పండును మాత్రమే నోటికి అందించాడు. స్వామి వెంటనే ఉమ్మేయగా, భక్తుడు విస్తుపోయాడు. ఇంతకుముందు నువ్వు పారవశ్యంలో ఉన్నావు గనుక. తొక్కే అందించినా ఎంతో రుచిగా ఉండి, తినేశాను. కానీ ఇప్పుడు పండు నుంచి తొక్కను వేరుచేసే సాధనలో ఉన్నావే గానీ భక్తి లేదు. వేగంగా తొక్క తీసి, జాగ్రత్తగా అందించగలను అనే అతిశయం వల్ల.. ఇందులో రుచి లేదు. భక్తుడు ఏది ఇస్తున్నాడని కాదు, ఏ భావనతో ఇస్తున్నాడని చూస్తుంటాను. భక్తితో నివేదించింది నీళ్లే అయినా అమృత సమానం. నేను కోరేది ఆడంబరాన్ని కాదు, అచంచల భక్తిని అనేసి అంతర్ధానమయ్యాడు.

# ఇంటితోట పనితో ప్రశాంతత

**కొన్ని దశాబ్దాలుగా ఆహారం కోసం మాత్రమే పెంచే ఇంటి తోట,** ఆధునిక కాలంలో అలంకరణప్రాయంగానూ మారింది. ఏదేమైనప్పటికీ చిన్నాపెద్దా అంతా తోటపనిలో పాలుపంచుకుంటున్నారు. గార్డెనింగ్‌తో శారీరక ప్రయోజనాలతో పాటు, మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అధ్యయనాలూ చెబుతున్నాయి.



.. మొక్కల చుట్టూ తిరుగుతూ పని చేయడం వల్ల మనకు తెలియకుండానే శరీరానికి చిన్నపాటి వ్యాయామం అయిపోతుంది. మట్టి తవ్వినప్పుడూ, వంగినపుడూ, మల్చ్ చేసేటప్పుడు, తేలికపాటి బరువు ఎత్తడం వంటివి అన్నీ మన శరీరానికి ఎంతో మేలుచేస్తాయి. ఇంటి తోటలో సమయం గడపడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలో ఎక్కడైనా వాపులు ఉంటే తగ్గుతాయి కూడా.. స్వచ్ఛమైన గాలి పెరగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసన్ పేర్కొంటోంది. తోటపనివల్ల విటమిన్-డి శాతం పెరుగుతుంది. జీవక్రియ కూడా మెరుగవు తుంది. నాడీవ్యవస్థ బలంగా మారు తుంది. ఇది పిల్లల్లో ఎముకల అభివృద్ధికీ, పెద్దవారిలో ఎముకలను బలోపేతం చేయంలోనూ తోడ్పడుతుంది. అంతేనా ఆరు బయట, బాల్కనీ, పోర్టి కోల్లో తోటను పెంచేవారిలో సూర్యకాంతి కారణంగా మెల టోనిన్ ఉత్పత్తవు తుందట. తద్వారా సెరటోనిన్ ఉత్పత్తి పెరిగి నిద్రకు దోహదపడుతుంది.. ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (పియన్ఎయస్) ప్రకారం తోటమట్టి నుంచి వచ్చే పరిమళాలకు కూడా కొన్ని దీర్ఘకాలిక రోగాలను నియంత్రణ చేయగల శక్తి ఉందట. పెద్దపేగు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను అదుపులో ఉంచుతుంది. తోటమట్టిలో ఉండే మంచి బ్యాక్టీరియా ఒత్తిడిని తగ్గిస్తుంది.

# నాణ్యతను తేల్చేస్తుంది !

**వర్షాకాలంలో.. ఆకుకూరలు, కాయగూరలు, చేపలు, మాంసాహారంపై** బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెందుతూ ఉంటుంది. అందుకే ఫ్రిజ్‌లోంచి తీసిన వెంటనే లేదా బజారు నుంచి తెచ్చిన వెంటనే వండేయడానికి సిద్ధపడిపోకుండా కాస్త వాటి నాణ్యతను ఆరాతీయండి. అదెలా అంటారా? ఇందుకోసం డిజిటల్ ఫుడ్ టెస్టర్లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. మాంసం, పండ్లు, కాయగూరలని ఈ టెస్టర్‌తో గుచ్చి చూస్తే చాలు. ఇందులో మోతాదుకు మించి క్రిమిసంహారాల వాడకం ఉంటే ఆ విషయాన్ని తెరపై చూపిస్తుంది. అలాగే నీళ్ల పరిశుభ్రతనూ చిటికెలో చెప్పేస్తుంది. ఇవేకాదు బ్యాక్టీరియా వంటివి ఉంటే వాటినీ పసికట్టేస్తుంది.






## ఛాంపియన్ జట్టుపై కోట్ల వర్షం

### టీమిండియాకు రూ.20 కోట్లు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 ఛాంపియన్‌కు ప్రైజ్ మనీ మొత్తాన్ని భారీగా అందుకుంది. విశ్వ విజేత టీమిండియాకు 20 కోట్ల రూపాయలు దక్కాయి. ఈ 9వ ఎడిషన్‌కు మొత్తం 11.25 మిలియన్ యూఎస్ డాలర్లు (దాదాపు 93.50 కోట్ల రూపాయలు) మేర ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రైజ్ మనీగా ఉంచింది. ఇందులో వరల్డ్ కప్ ఛాంపియన్ అయిన భారత్ జట్టుకు 2.45 మిలియన్ డాలర్లు (20 కోట్ల రూపాయలు) బహుమతిగా అందించింది. టీ 20 వరల్డ్ కప్ చరిత్రలో ఛాంపియన్ జట్టుకు ఇంత పెద్ద మొత్తంలో పారితోషికం అందచేయడం ఇదే తొలిసారి. ఇక రన్నరప్ జట్టు, అంటే ఫైనల్‌లో ఓడిన దక్షిణాఫ్రికా జట్టుకు 1.28 మిలియన్ డాలర్లు (10.64 కోట్ల రూపాయలు) దక్కాయి. దీంతో పాటు సెమీ ఫైనల్స్‌కు చేరిన ఇంగ్లండ్‌కు 6.5 కోట్ల రూపాయలు లభించాయి. అదే సమయంలో ఫైనల్స్‌కు చేరిన ఆఫ్ఘనిస్థాన్‌కు అదే మొత్తంలో ప్రైజు మనీ లభించింది. కాగా టోర్నీలో పాల్గొనే జట్టుకు కనీసం 2 కోట్ల రూపాయలు అందచేస్తారు. సెమీ ఫైనల్‌లో ఓడిన జట్లకు 6.54 కోట్ల రూపాయలు లభిస్తాయి. సూపర్-8 దశ నుండి నిష్క్రమించిన 4 జట్లుకు 3.17 కోట్ల రూపాయలు ఇవ్వనున్నాయి. 9,10,11,12 స్థానాల్లో అన్న జట్లకు 2 కోట్ల రూపాయలు, 13 నుండి 20వ ర్యాంక్‌లో నిలిచిన జట్లకు 1.87 కోట్ల రూపాయలు ఇస్తారు. సెమీ ఫైనల్స్, ఫైనల్స్ మినహా తమ మ్యాచ్‌లలో గెలిచిన జట్లకు దాదాపు 26 లక్షల రూపాయలు అదనంగా ఇవ్వనున్నారు.

## తొలి ట్రోఫీతో ఎంటర్.. రెండో ట్రోఫీతో సెండాఫ్



### 17 యేళ్ల టీ 20 కెరీర్‌కు రోహిత్ గుడ్‌బై

### భారత్ క్రికెట్‌లో ముగిసిన ఒక శకం

**ఢిల్లీ:** విశ్వ విజేత టీమిండియా సారధి రోహిత్‌శర్మ 17 ఏళ్ల టీ 20 కెరీర్‌కు గుడ్‌బై చెప్పాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్ ఫస్ట్ టోర్నీ 2007లో జరిగింది. ఈ టోర్నీ మొదటి ఎడిషన్‌లో ధోనీ నేతృత్వంలోని టీమిండియా తొలిసారిగా వరల్డ్ కప్ సాధించింది. అప్పటి నుండి ఛాంపియన్ కోసం 2వ ఎడిషన్ నుండి 9వ ఎడిషన్ వరకూ నిరీక్షిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఆ నిరీక్షణ ఫలించి టీ 20 వరల్డ్ కప్-2024, 9వ ఎడిషన్‌లో ప్రపంచ విజేతగా రోహిత్ శర్మ కెప్టెన్సీలోని టీమిండియా రెండో సారి నిలిచింది. అయితే టీ20 వరల్డ్ కప్-2007ల ప్రారంభమైన ఫస్ట్ టోర్నీ ఛాంపియన్‌గా టీమిండియా అవతరించి టైటిల్‌ను దక్కించుకోకా, ఆ జట్టులో తొలిసారిగా రోహిత్ శర్మ స్థానం సంపాదించి అంతర్జాతీయ టీ 20లో ఎంట్రీ ఇచ్చాడు. వరల్డ్ కప్‌లో టీమిండియా తరపున ఎంఎస్ ధోనీ కెప్టెన్సీలో రోహిత్ శర్మ ఆడాడు. అప్పటి నుండి ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీలు ఇప్పటి వరకూ 9 ఎడిషన్లు జరిగాయి. ఈ 9 ఎడిషన్లలో నూ ఫస్ట్ నుండి ఇంత వరకూ రోహిత్ శర్మ టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో టీమిండియా తరపున ఆడాడు. కాగా 2013 నుండి గత 11 ఏళ్లలో భార్ జట్టు ఒక్క ఐసీసీ టైటిల్ కూడా గెలవ లేదు. 2023 వన్డే ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ కెప్టెనీసలో టీమిండియా జట్టు ఫైనల్‌కు చేరుకుంది. కానీ ఓడిపోయింది. ఇప్పుడు 2024 టీ 20 ప్రపంచ కప్‌లో, అదే రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా చరిత్ర సృష్టించి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. టీమిండియాను విశ్వ విజేతగా నిలిపిన తర్వాత హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ అంతర్జాయ టీ 20లకు రిటైర్మెంట్ ప్రకటించి షాక్ ఇచ్చాడు. అంతకు ముందు విరాట్ కోహ్లీ కూడా ఈ మ్యాచ్ తర్వాత అంతర్జాతీయ టీ 20 నుండి రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా ఆలౌ రౌండర్ రవీంద్ర జడేజా కూడా అంతర్జాతీయ ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అంటే ఈ ఫార్మాట్‌లో భారత్‌కు ఇప్పుడు ఒక శకం ముగిసిందనేది అర్ధమవుతోంది. ఇక అన్ని ఐసీసీ టీ 20 ప్రపంచ కప్‌లు ఆడిన ఏకైక భారత్ ఆటగాడు రోహిత్ శర్మ. అతను 2007 వరల్డ్ కప్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఆ తర్వాత ఇప్పుడు 2024లో అతని కెప్టెన్సీలో టీమిండియా టోర్నీని గెలుచుకుంది. అంటే 2007 వరల్డ్ కప్ ఛాంపియన్ సాధించిన టీమిండియా జట్టులో ఎంటరైన రోహిత్ శర్మ 2024లో కెప్టెన్‌గా టీమిండియాను నడిపించి మరోసారి వరల్డ్ ఛాంపియన్‌ను చేశాడు. ఈ దీంతోనే అంతర్జాతీయ టోర్నీలకు సెండాఫ్ చెప్పడం విశేషం. రోహిత్‌శర్మ తన లాంగ్ కెరీర్‌లో మొత్తం 159 టీ 20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 4,231 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అత్యధికంగా 5 సెంచరీలు చేసిన రికార్డు కూడా అతని పేరిట ఉంది. టీ 20 ఇంటర్నేషనల్‌లో రోహిత్ మొత్తం 32 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఇప్పుడు ఈ చారిత్రక రికార్డుతో తన ప్రయాణాన్ని ముగించాలని నిర్ణయించుకున్నాడు.



## ప్రపంచ కప్‌లో హీరో హార్థిక్

### ట్రోలింగ్ చేసిన వారే ప్రశంసలు.. ఎమోషనల్ జర్నీ

**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9లో టిమిండియా ఛాంపియన్‌గా నిలవడం వెనుక హార్థిక్ పాండ్య కీలకమయ్యాడు. దీంతో ఇప్పుడు అతడే నిజమైన హీరో అంటూ అన్ని వైపుల నుండి ప్రశంలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ టీ 20 ప్రపంచ కప్‌లో భారత్ క్రికెట్ స్టార్, ఆల్ రౌండర్ హార్థిక్ పాండ్యఎమోషనల్ జర్నీ చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024లో అతడు తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. రోహిత్ శర్మ స్థానంలో ముంబై ఇండియన్ టీమ్‌కు కెప్టెన్‌గాపగ్గాలు చేపట్టిన హార్థిక్ తొలిమ్యాచ్‌నుండే ట్రోలింగ్‌కు గురయ్యాడు. ఓవైపు కెప్టెన్‌గా, మరోవైపు బ్యాటర్‌గా ఘోరంగా విఫలమవుతున్నాడని పెద్ద ఎత్తున, దారుణంగా ట్రోల్ చేశారు. చివరకు తన జట్టులోనే కొందరు సహాయ నిరాకరణ కూడా చేశారు. దీనికి తోడు వ్యక్తిగతంగా హార్థిక్ జీవితం అంత సాఫీగా లేదు. ఈ నేపథ్యంలో టీ 20 వరల్డ్ కప్-2024కు ముందు పాండ్య తీవ్ర ఒత్తిడిలో కనిపించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ల విఫలం కావడంతో ఒక దశలో పాండ్యకు వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కడం అనుమానంగా మారింది. అయితే జట్టు యజమాన్యం అతని మీద నమ్మకం ఉంచడమే కాకుండా ఏకంగా వైస్ కెప్టెన్ బాధ్యతలను అప్పగించింది. దీంతో మరో సారి నెటిజెన్లు పాండ్యపై నెగెటివ్ కామెంట్స్ చేశారు. వైఎస్ కెప్టెన్సీ ఇచ్చి తప్పు చేశారనే ట్రోలింగ్స్ ఎదుర్కొన్నాడు. అయితే వీటన్నింటినీ దిగమింగి, ధైర్యంగా ఎదుర్కొంటూ తనపై చేస్తున్న విమర్శలు, కామెంట్లు, ట్రోలింగ్‌కు చెక్ పేట్టేశాడు. టీ 20 వరల్డ్‌కప్‌లో అదరగొట్టాడు. కీలక సమయంలో బ్యాటింగ్, బౌలింగ్‌లో తన సత్తా చాటుతూ ఆల్ రౌండర్ పదానికి న్యాయం చేశాడు. బౌలింగ్‌లో 4 ఓవర్ల కోటా పూర్తి చేసిన పాండ్య, బ్యాటింగ్‌లోనూ రాణజంచి భారత్ వరల్ కప్ గెలవడంలో ప్రధాన పాత్ర పోషించాడు. ముఖ్యంగా సూపర్-8లో హార్థిక్ కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఆఫ్ఘనిస్థాన్‌పై జరిగిన తొలి మ్యాచ్‌లో 24 బంతుల్లో 32 కీలకమైన పరుగులు చేశాడు. ఇక బంగ్లాదేశ్‌పై జరిగిన మాయచ్లఓ 27 బంతుల్లో 50 పరుగులు చేసి టీమిండియా భారీ స్కోర్ చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు. బౌలింగ్‌లోనూ రాణిస్తూ 11 వికెట్లు పడగొట్టాడు. ఇక వరల్డ్ కప్ ఫైనల్లో ఓడిపోయే దశలో క్లాసన్ వికెట్ పడగొట్టి మ్యాచ్‌ను యూ టర్న్ చేశాడు. ఇక చివరి ఓవర్లో మిల్లర్ లాంటి బ్యాటర్‌ను కంట్రోలు చేసి 16 పరుగులను డిఫెండ్ చేశాడు. భాతర్ విశ్వ విజేతగా నిలిచిన తర్వాత ఎమోషనల్ కంట్రోల్ చేసుకోలేక చిన్న పిల్లాడిలా గ్రౌండ్‌లోనే కంట తడి పెట్టుకున్నాడు.

## ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌లో భారత్‌కు పతకాల పంట



**ఢిల్లీ:** ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత రెజ్లర్లు అసాధరారణ ప్రతిభను ప్రదర్శించి పతకాల పంట పండించారు. జోర్డాన్‌లోని అమ్మన్ వేదికగా అండర్‌న-23 విభాగంలో జరిగిన ఈ టోర్నీలో భారత్ రెజ్లర్లు తమ సత్తా చూపించారు. ఈ టోర్నీలో పోటీ పడ్డ ముగ్గురు మహిళలు 3 బంగారు పతకాలు సాధించగా, గ్రీక్ రోమన్‌లో బరిలోకి దిగిన పురుష రెజ్లర్లు, రజత, కాంస్యాలతో మెరిశారు. మహిళల 50 కిలోల విభాగంలో మీనాక్షి స్వర్ణం సాధించగా, పుష్ప యాదవ్, ప్రియా మాలిక్ పసిడి పతకాలు దక్కించుకున్నారు. కాగా అండర్-17 ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ రెజ్లర్లు 4 స్వర్ణాలు, 2 రజతాలు, 5 కాంస్యాలతో సహా 11 పతకాలతో ఆకట్టుకున్నారు. మొత్తం 4 స్వర్ణ పతకాలను సాధించడం ద్వారా భారత్ మహిళల జట్టు ఆధిపత్యం చెలాయించింది. 46 కేజీల విభాగంలో దీపాంషి, 53 కేజీల విభాగంలో ముస్కాన్, 61 కేజీల విభాగంలో రజనిత, 69 కేజీల విభాగంలో మాన్సీ లూథర్‌కు స్వర్ణ పతాకాలు లభించాయి. అలాగే 40 కేజీల మహిళల విభాగంలో రాజా బాలా, 55 కేజీల పురుషుల విభాగంలో సమర్థ్ గజానన్ మ్హాకవేకు రజత పతకాలు, పురుషుల రెజ్లర్లలో 65 కేజీల విభాగంలో ఆకాష్, 71 కేజీల విభాగంలో సచిన్ కుమార్, 48 కేజీల విభాంలో బికాష్ కచ్చప్‌కు కాంస్య పతకాలు లభించాయి.

## టెస్టు మూడో రోజు 232 రన్స్‌తో దక్షిణాఫ్రికా

### టీమిండియా దెబ్బకు విలవిల్లాడిన సఫారీలు

**ఢిల్లీ:** సొంత గడ్డపై జరుగుతున్న ఏకైక మహిళా టెస్టులో టీమిండియా బౌలర్లు దక్షిణాఫ్రికా బ్యాటర్లను నియంత్రించారు. ఇందులో భాగంగా భారత్ మహిళా జట్టు దెబ్బక దక్షిణాఫ్రికా బ్యాటర్లు విలవిల్లాడారు. కెరీర్‌లోనూ సంచలన బౌలింగ్‌తో పర్యాటక జట్టును కుప్పకూల్చింది. స్పిన్నర్ రానా విజృంభణతో సఫారీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 266 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం టెస్టు మూడో రోజు ఆదివారం ఫాలో ఆన్ ఆడిన దక్షిణాఫ్రికా జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. అయితే సునే లస్ 109 పరుగులతో సెంచరీ చేసి కదం తొక్కగా, లారా వోల్వార్డ్ 93 పరుగులు, కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడింది. దాంతో ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 232 పరుగులు చేసింది. ఇంకా 105 పరుగులు వెనకబడి ఉంది. రెండో రోజు బ్యాటర్లు కొండంత స్కోర్ అందించగా, బౌలర్లు తమ ప్రతాపం చూపించారు. స్పిన్నర్ స్నేహ్ రానా (8/77) కెరీర్ బెస్ట్ స్పెల్‌తో దక్షిణఫ్రికా నడ్డి విరిచింది. దాంతో ఫాలో ఆన్ ఆడిన సఫరీలు రెండో ఇన్నింగ్స్‌లో పట్టుదల కనపరిచారు. తొలి ఇన్నింగ్స్‌లో అర్థ శతకంతో మెరిసిన సునే లస్ 109 పరుగులు చేసి మరోసారి దక్షిణాఫ్రికా జట్టుకు ఆపద్బాంధవురాలైంది. టీమిండియా బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న సునే సెంచరీతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించింది. ఆమె అండగా కెప్టెన్ లారా వోల్వార్డ్ 93 పరుగులతో నాటౌట్‌గా కీలక భాగస్వామ్యం నిర్మించింది. రెండో వికెట్‌కు 190 పరుగులు చేసిన ఈ జోడీని హర్మన్ ప్రీత్ విడదీసింది. ఆ తర్వాత ఆల్ రౌండర్ మరిజానే కాప్ 15 పరుగులతో నాటౌట్‌గాకు తోడు, లారాలు జాగ్రత్తగా ఆడారు. దీప్తి శర్మ రెండు క్యాచ్‌లు నేలపాలు




చేయడంతో బంతికి పోయిన ఈ ఇద్దరూ నాటౌట్‌గా నిలిచారు. కాగా తొలి ఇన్నింగ్స్‌ను హర్మన్ ప్రీత్ కౌర్ సేన 603 వద్ద డిక్లేర్ చేసిన విషయం తెలిసిందే. సఫారీలను ఉతికేసిన ఓపెనర్ షఫాలీ వర్మ 205 పరుగులతో డబుల్ సెంచరీ చేసి రికార్డులు బద్దలు కొట్టింది. వన్డే సిరీస్‌లో రెండుసెంచరీలతో మెరిసిన స్మృతి మంధానా 149 పరుగులతో సుదీర్ఘ ఫార్మాంట్‌లోనూ సఫారీలను బాదేసింది. ఈ జోడీ 192 పరుగుల రికార్డు భాగస్వామ్యంతో బిత్తరపోయిన దక్షిణాఫ్రికా బౌలర్లను జెమీమా రోడ్రిగ్స్ 55 పరుగులు, హర్మన్ ప్రీత్ కౌర్ 69 పరుగులు, రీచా ఘోష్ 86 పరుగులతో మరింత మైండ్ వాష్ చేశారు. క్రీజులో పాతుకుపోయిన ఈ ముగ్గురూ అర్థ సెంచరీలతో జట్టుకు కొండంత స్కోర్ అందించారు.

## లిస్టెడ్ కంపెనీల లాభాలు ఓకే..డివిడెండ్లు నో..

**ముంబై, జూన్ 30:** దేశీయ లిస్టెడ్ కార్పొరేట్లు గతేడాది (2023-24)కి డివిడెండ్లను ప్రకటించడంలో ఆచితూచి అడుగేస్తున్నాయి. దీంతో సగటున అంతకుముందుతో పోలిస్తే డివిడెండ్ చెల్లింపులు 4.7శాతం తగ్గింది. రూ.4.03లక్షల కోట్లను పంచిపెట్టాయి. అయితే 2022-23లో సరికొత్త రికార్డును లిఖిస్తూ చెల్లించిన రూ.4.23 లక్షల కోట్లతో పోలిస్తే తక్కువే. ఇక నికర లాభాల విషయానికి వస్తే గతేడాది వార్షికంగా 30శాతం వృద్ధితో రూ.14.75 లక్షల కోట్లను ఆర్జించాయి. ఇవి చరిత్రాత్మక గరిష్టం కాగా, 2022-23లో రూ.11.36 లక్షల కోట్ల నికర




లాభాన్ని సాధించాయి. కరోనా మహమ్మారి తదుపరి గత మూడేళ్లుగా దేశీయ కార్పొరేట్ లాభాలు రెండంకెల స్థాయిలో వృద్ధి చెందుతూ వస్తున్నాయి. దీంతో డివిడెండ్ చెల్లింపులు కూడా 2020-23 కాలంలో వార్షిక పద్ధతిన 29.5 శాతం చొప్పున ఎగశాయి. వార్షిక చెల్లింపులు 2023కల్లా 4.23లక్షల కోట్లకు జంప్ చేసింది. 2020లో ఇవి రూ.1.95లక్షల కోట్లు మాత్రమే. ఇదే కాలంలో మొత్తం లిస్టెడ్ కంపెనీల నికర లాభం దాదాపు 34శాతం దూసుకెళ్లాయి. అయినప్పటికీ గతేడాది లాభాల పంపకం డీలాపడడం విశేషం. గత మూడేళ్లతో పోలిస్తే ఈక్విటీ డివిడెండ్ల చెల్లింపులు కొవిడ్-19కు ముందు తక్కువగానే నమోదయ్యాయి. 2017-20 కాలంలో లిస్టెడ్ కంపెనీల ఈక్విటీ డివిడెండ్ల పంపకం వార్షికంగా కేవలం 3శాతం వృద్ధిని అందుకుంది. దీంతో 2017లో నమోదైన రూ.1.78 లక్షల కోట్ల డివిడెండ్లు 2020 కల్లా రూ.1.95 లక్షల కోట్లకు మాత్రమే బలపడ్డాయి. ఇందుకు నికర లాభాలు నీరసించడం కారణ మైంది. 2017లో మొత్తం లిస్టెడ్ కంపెనీల నికరలాభం రూ.4.81లక్షల కోట్లుకాగా, 2020కల్లా రూ.4.75లక్షల కోట్లకు పరిమితమైంది. కాగా ప్రస్తుతానికి వస్తే గత ఐదేళ్లలో తొలిసారి వార్షికంగా డివిడెండ్ పేఔట్ రేసియో గతేడాది తగ్గింది. ఇది ఇంతకుముందు 2019లోనూ పేఔట్‌లో క్షీణత నమోదైంది. 2018లో రూ.1.87 లక్షల కోట్లు కాస్తా 2019లో రూ.1.85 లక్షల కోట్లకు బలహీన పడింది. గతేడాది లాభాలు, డివిడెండ్లు వ్యతిరేక దిశలో నమోదయ్యాయి. గత 9యేళ్లలోనే కనిష్టంగా డివిడెండ్ పేఔట్ నిష్పత్తి 27శాతానికి పరిమితమైంది. 2023లో ఇది 37శాతం కాగా, 2020లో ఆల్‌టైమ్ గరిష్టం 41శాతానికి చేరింది. సగటున పేఔట్ రేషియో నీరసించడానికి మార్కెట్ విశ్లేషకులు కొన్ని కారణాలను ప్రస్తావిస్తున్నారు. గతేడాది కొన్ని కీలక రంగాలలో కార్పొరేట్ ఆర్జన మందగించింది. దీంతో కొన్ని కంపెనీలు నగదును అంతర్గత వనరుల కోసం పక్కన పెట్టుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు నిపుణులు తెలియచేశారు. పిఎస్‌యూ బ్యాంకులు, చమురు కంపెనీలు అధిక లాభాలను ఆర్జించగా, అధిక డివిడెండ్లు పంచే ఐటి, ఎఫ్ఎంసిజి తదితర రంగాలలో డిమాండ్ తగ్గింది.

## టెక్ కంపెనీల్లో కొనసాగుతున్న లేఆఫ్స్..




**న్యూఢిల్లీ, జూన్ 30:** దేశీయ ఐటి కంపెనీల్లో బయటకు తెలియకుండా చాలా తంతు కొనసాగుతోంది. దీంతో చాలా మంది టెక్కీలు ప్రభావితం అయ్యారని తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇది మిగిలిన టెక్ ఉద్యోగులను కూడా ఆందోళనల్లోకి నెట్టేస్తోంది. దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీలైన టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ సహా మొదలైన కంపెనీల వ్యాపారం ఆందోళనకర స్థాయిలకు దిగజారింది. కొత్త ప్రాజెక్టులు, పెద్ద ప్రాజెక్టులు లేకపోవడంతో ఉద్యోగుల తొలగింపులు గుట్టుచప్పుడు కాకుండా టెక్ కంపెనీలు 2023-24ఆర్థిక సంవత్సరంలో కొనసాగించాయి. గ్లోబల్ టెక్ కంపెనీల్లో తొలగింపుల మ్యాటర్ పెద్ద చర్చకు దారితీయగా, దేశీయ ఐటి కంపెనీల్లో ఇది సైలెంట్‌గా జరిగిపోయింది. గడచిన ఆర్థిక సంవత్సర కాలాన్ని పరిశీలిస్తే గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద కంపెనీలు కూడా సిలికాన్ వ్యాలీలో భారీ ఎత్తున తమ ఉద్యోగుల తొలగింపులు చేపట్టాయి. దీంతో వేలాది మంది తమ ఉద్యోగులను కోల్పోయిన విషయం విదితమే. ఆర్థిక మందగమనం, ఆటోమేషన్, కంపెనీల ఖర్చుల మదింపు తొలగింపులకు దారితీశాయని తెలుసోనతంది. ఇక్కడ గ్లోబల్ కంపెనీలు లేఆఫ్స్ బాహాటంగా చేపడుతుంటే, ప్రముఖ భారతీయ టెక్ కంపెనీలు వీటిని రహస్యంగా కొనసాగిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. తమకు అక్కర్లేదు అనుకున్న ఉద్యోగులను సదరు కంపెనీలు తొలగించడం లేదా వారిని రాజీనామా చేయాలని ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దాదాపు 20వేల మంది టెక్ నిపుణులు ఉద్యోగాలను కోల్పోయినట్లు ఆల్ ఇండియా ఐటి అండ్ టెక్ ఎంప్లాయీస్ యూనియన్ అంచనా వేసింది. తగ్గింపుకు ముందు తమ కంపెనీలో ఇతర చిన్న ఉద్యోగాలను ఎంచుకునే అవకాశం కల్పిస్తామని చెప్పారు. దీంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. అలాగే చాలా కంపెనీలు తమ తమ కార్యాలయసమయాన్ని 10-12గంటల నుంచి 14-16 గంటలకు పెంచాయి. దీంతో ఉద్యోగులపై ఒత్తిడి పెరిగిపోతోంది. అంతేకాకుండా ఉద్యోగులు భరించలేని పనిభారాన్ని కంపెనీలు మోపుతున్నాయనేఆరోపణలున్నాయి. ఇలాంటి చర్యల వల్ల ఉద్యోగులే విధులకు దూరమవుతున్నారని అంటున్నారు.

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, జూన్ 30:** ప్రస్తుతం భారతీయ ఆటోమొబైల్ మార్కెట్ అంతా ఎలక్ట్రిక్ వాహనాల వైపు చూస్తోంది. ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు కూడా పెద్ద ఎత్తున మన రోడ్లపై చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఎలక్ట్రిక్ వాహనాల భద్రత విషయంలో చాలా మందికి అనుమానాలున్నాయి. ముఖ్యంగా బ్యాటరీలు పేలుతున్న సంఘటనలు తరచూ జరుగు

## ఎలక్ట్రిక్ వాహనాలకు బిఐఎస్ కొత్త ప్రమాణాలు..


తున్న నేపథ్యంలో అందరికీ వీటి భద్రత పై సందేహాలు నెలకొన్నాయి. అంతేకాకుండా ఇప్పటి వరకూ వాటికి క్రాష్ టెస్టులు కూడా ఎప్పుడు నిర్వహించలేదు. ఈ క్రమంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) చర్యలకు ఉపక్రమించింది. ఎలక్ట్రిక్ వాహనాల భద్రత, నాణ్యతను పెంచే లక్ష్యంతో రెండు కొత్త ప్రమాణాలను తీసుకొచ్చింది. అవి 'ఐఎస్ 18590:2024' 'ఐఎస్ 18606:2024. ఇవి ఎలక్ట్రిక్ వాహనాల కీలకమైన భాగాల భద్రత, నాణ్యతతో పాటు పవర్ ట్రెయిన్‌పై దృష్టిసారిస్తాయి. ఈ రెండు కొత్త ప్రమాణాలు మూడు విభాగాల్లోని వాహనాలకు వర్తిస్తాయి. అవి ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు, గూడ్స్ ట్రక్కులు మూడు కేటగిరీల కింద ఉన్న అన్ని ఈవీలు కఠినమైన భద్రతా అవసరాలకు అనుగుణంగా ఉన్నాయని బిఐఎస్ నిర్ధారిస్తుంది. ఈ కొత్త ప్రమాణాలు బ్యాటరీల భద్రత, పనితీరును నొక్కి చెప్పారు. అవి శక్తివంతమైనవి, సురక్షితమైనవి అని నిర్ధారిస్తాయి. దేశవ్యాప్తంగా ఈ-కార్టలు, ఈ-రిక్షాలకు ఆదరణ పెరుగుతుండడంతో ఇవి ఈవీలకు వేగంగా మారుతున్నాయి. ఇవి క్రార్లు, ట్రక్కుల కన్నా ఎక్కువగా ఉంటాయని బిఐఎస్ అభిప్రాయపడింది. దీనిని పరిష్కరించడానికి, బిఐఎస్ ఐఎస్ 18294: 2023ని ప్రవేశపెట్టింది. ఇది ప్రత్యేకంగా ఈ-రిక్షాలు, ఈ-కార్టల భద్రతా ప్రమాణాల కోసం ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రమాణాలు నిర్మాణం నుంచి కార్యాచరణ వరకు వివిధ అంశాలు కవర్ చేస్తాయి. డ్రైవర్లు, ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయి. తాజా చేర్పులతో, బిఐఎస్ ఇప్పుడు ఛార్జింగ్ సిస్టమ్‌లతో సహా ఎలక్ట్రిక్



వాహనాలు, వాటి ఉపకరణాలకు సంబంధించి మొత్తం 30అంశాలలో కొత్త ప్రమాణాలను నిర్ధారించింది. బిఐఎస్ గతంలోనే ప్రమాణిక ఛార్జింగ్ ప్రొటోకాల్‌ని ప్రవేశపెట్టింది. అంతకుముందు సెప్టెంబర్ 1, 2022, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ద్విచక్ర, మూడు చక్రాల వాహనాలకు ఈవీ బ్యాటరీ పరీక్ష ప్రమాణాల ఏఐఎస్-156, నాలుగు చక్రాల కోసం ఏఐఎస్-038కి సవరణలను జారీచేసింది. కొత్త ఏఐఎస్-156, ఏఐఎస్-038 ప్రమాణాలను వాహన తయారీకి అవసరమైన సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్స్ కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రవేశ పెట్టింది.

## ఆన్‌లైన్ స్కామ్‌ల రక్షణకు 'ట్రూకాలర్ ఫ్రాడ్ ఇన్సూరెన్స్'

**ముంబై, జూన్ 30:** ప్రముఖ కాలర్ ఐడి సంస్థ ట్రూకాలర్ కొత్తగా ఒక ఫీచర్‌ను తీసుకొచ్చింది. వినియోగదారులను ఆన్‌లైన్ స్కామ్‌ల నుంచి రక్షించడానికి ఇన్సూరెన్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనిని 'ట్రూకాలర్ ఫ్రాడ్ ఇన్సూరెన్స్' పేరుతో పిలుస్తారు. ఈ కొత్త పాలసీని తీసుకున్న వారు, ఆన్‌లైన్‌లో మోసపోయినట్లయితే వారికి రూ.10వేల వరకు కవరేజ్ లభిస్తుంది. అయితే ఇది ప్రస్తుతం ట్రూకాలర్ వార్షిక ప్రీమియం సబ్‌స్క్రైబర్‌లకు మాత్రమే అందుబాటులో ఉందఇ. ఈ పాలసీని ఆండ్రాయిడ్, ఐఒఎస్ రెండింటిలోనూ ట్రూకాలర్ యాప్‌లో పొందవచ్చు. మొదట ఇది ఇండియాలో మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలో మిగతా దేశాల్లో వినియోగదారులకు లభిస్తుంది. భారతీయ యూజర్లకు ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణ కల్పించడానికి హెచ్‌డిఎఫ్‌సి ఎర్గోతో కలిసి ఈ పాలసీని తీసుకొచ్చినట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. దీనిని నేరుగా ట్రూకాలర్ యాప్‌లో పొందవచ్చు.



వినియోగదారులు పాలసీని యాక్టివేట్ చేసుకున్న తర్వాత ఆన్‌లైన్‌లో మోసపోయినట్లయితే వారికి కవరేజ్ కింద రూ.10వేలు లభిస్తాయని అధికారులు తెలిపారు. ప్రీమియం సబ్‌స్క్రైబర్‌లను డిజిటల్ మోసాల నుంచి రక్షించడానికి ఇది బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

## చిక్కుల్లో క్వాంట్ ఫండ్స్ హౌస్..

**ముంబై, జూన్ 30:** ఫైనాన్షియల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ ఎక్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) ఇటీవల జరిపిన సెర్చ్ ఆపరేషన్స్‌లో క్వాంట్ ఫండ్ హౌస్ చిక్కుల్లో పడింది. సదరు సంస్థపై పెట్టుబడిదారుల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఈ నేపథ్యంలో పలువురు ఆయా స్కీమ్స్‌లో పెట్టిన తమ పెట్టుబడిని తిరిగి తీసుకునేందుకు ఎగబడుతున్నారు. ఇది కాస్తా మార్కెట్లలో గందరగోళానికి దారితీస్తోంది. పలువురు క్వాంట్ మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్స్ ప్రస్తుతం ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఫ్రంట్ రన్నింగ్ కేసులో సెబి దర్యాప్తు తర్వాత 3 రోజుల్లోనే సుమారు 1,400 కోట్ల విలువైన పెట్టుబడులను రిడీమ్ చేసుకున్నారు. అంతేకాకుండా సంస్థకు చెందిన వివిధ స్కీమ్‌లలో తాజా పెటుట్బడులు, సిప్‌లను ప్రారంభించాలా లేదా అనే సందేహిస్తున్నారు. ఇప్పటికే కొనసాగుతున్న వాటిని కూడా నిలిపివేసేందుకు సిద్ధమవుతున్నారు. పెట్టుబడులను




రిడీమ్ చేయడం అనేది వ్యక్తిగత నిర్ణయం. అది ఇన్వెస్టర్ అవసరాలపై పూర్తిగా ఆధారపడి ఉంటుంది. అయితే ఇప్పటికే ఉన్న పెట్టుబడులను కొనసాగించడం మంచి విధానం. పరిస్థితిపై మరింత స్పష్టత వచ్చిన తర్వాత ఇన్వెస్టర్లు సరైన నిర్ణయాలు తీసుకోవచ్చు అని మార్నింగ్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ప్రతినిధి అన్నారు. మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో ఇదే మొదటి ఫ్రంట్ రన్నింగ్ కేసు కాదని కూడా గుర్తుచేశారు. రెండేళ్ల క్రితం మరో పెద్ద ఎఎంసి విషయంలోనూ ఇలాగే జరిగినట్లు చెప్పారు. అయితే ఇప్పుడు ఆ ఫండ్ హౌస్ బలంగా బౌన్స్ అవుతుందని స్పష్టం చేశారు. ఎక్కువ కాలం ఇన్వెస్ట్‌మెంట్‌లో కొనసాగే వారు మంచి రాబడిని సొంతం చేసుకోవచ్చన్నారు. ఈ తరహా వ్యవహారాలు సర్వసాధారణమైనప్పటికీ, మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ భారీగా నియంత్రించబడుతుందని వివరించారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.